# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 230 | శనివారం 16 -08 -2025 | పేజీలు : 12 | వెల-3


## రాజ్‌భవన్‌లో ఘనంగా ఎట్ హోమ్



**గవర్నర్ ఆహ్వానంతో సీఎం, డిప్యూటీ సీఎం దంపతులు హాజరు**

**హైకోర్టు చీఫ్ జస్టిస్, ఆయన భార్య కూడా.. తొలిసారి ఎట్ హోమ్‌కు పవన్ సతీమణి**

రాజ్‌భవన్‌లో ఎట్ హోమ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆహ్వానం మేరకు సీఎం చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి.. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఆయన భార్య అనా లెజి నోవా, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఆయన సతీమణి గుడియా ఠాకూర్ తదితరులు విచ్చేశారు. సాయంత్రం 6.15 గంటలకు రాజ్‌భవన్‌కు చేరుకున్న చంద్రబాబు దంపతులు, పవన్ కల్యాణ్ దంపతులు.. గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛాలు అందించి ప్రధాన వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం జాతీయ గీతాలాపనతో ఎట్ హోమ్ కార్యక్రమం ప్రారంభమైంది.

-మిగతా2లో









- మా సంక్షేమానికి సాటి లేదు.. అభివృద్ధికి అడ్డులేదు: సీఎం
- 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు
- రూ.10 వేల కోట్లతో తల్లికి వందనం
- అన్నదాతల ఖాతాల్లో 3,173 కోట్లు జమ
- 2,684 కోట్లతో 2 కోట్ల రాయితీ సిలిండర్లు
- ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
- ఈ నెలాఖరుకు 16,347 టీచర్ పోస్టుల భర్తీ
- ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేశాం
- ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలకు 10 వేలు
- అర్చకుల వేతనాలు రూ.15 వేలకు పెంచాం
- నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేలు చేశాం
- గీత కార్మికులకు 10% మద్యం షాపులు, బార్లు
- మత్స్యకారులకు రూ.259 కోట్ల సాయం
- చేనేతకు అండగా ఉచిత కరెంటు
- ఇమామ్‌లకు రూ.10 వేలు.. మౌజన్లకు 5 వేలు
- ఎస్సీ వర్గాలకు నష్టం లేకుండా వర్గీకరణ

# సూపర్‌సిక్స్ సూపర్ హిట్

-మిగతా2లో



## అట్టహాసంగా స్త్రీ శక్తి

రాష్ట్రవ్యాప్తంగా సందడిగా కార్యక్రమాలు

ప్రారంభించిన మంత్రులు, ఎమ్మెల్యేలు





**ఫ్రీ బస్సుల్లో ఎక్కడికైనా ప్రయాణించండి**

**మహిళల చేతికి త్వరలోనే స్టీరింగ్ ఇస్తా**

**లేడీ కండక్టర్లను నియమించింది నేనే**

**ఇకపై కొనేవన్నీ విద్యుత్ బస్సులే**

**మహిళలు సులభంగా నడపవచ్చు: బాబు**

## మహిళల ఉచిత ప్రయాణానికి రైట్ రైట్

-మిగతా2లో

రాష్ట్రంలోని ఆడబిడ్డలు ఇకనుంచి జీరో ఫేర్ టికెట్‌తో ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విజయవాడ బస్టాండ్‌లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం 'స్త్రీ శక్తి' ని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఉండవల్లి గుహల నుంచి విజయవాడ బస్టాండ్ వరకూ మహిళలతో కలిసి వారంతా ప్రయాణించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు రాష్ట్ర మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం లభించిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని 2.62కోట్ల మంది మహిళలు లబ్ధి పొందే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళా కండక్టర్లను గతంలో తానే నియమించానని, త్వరలో మహిళా డ్రైవర్లు కూడా రాబోతున్నారని వెల్లడించారు.



## అభివృద్ధే ధ్యేయం

అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగుతోందని డిప్యూటీ సీఎం పవన కల్యాణ్ అన్నారు. గడచిన ఏడాది పాలనలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చుతూ ముందుకు సాగుతున్నామని వివరించారు. కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం పవన కల్యాణ్ హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు.

-మిగతా2లో

**కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గౌరవవందనం స్వీకరిస్తున్న పవన్‌కల్యాణ్**

**కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమం**


**హామీలన్నీ నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నాం**

**కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో డిప్యూటీ సీఎం పవన కల్యాణ్**

## ప్రగతిపథంలో నడుద్దాం



## ప్రాధాన్య జాబితాలో.. స్థానిక పెట్టుబడులు



2లో

**అందరి భాగస్వామ్యంతో జిల్లా సర్వతోముఖాభివృద్ధి**

**శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి**

**ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం**

2లో

అంకితభావంతో పనిచేస్తూ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుదామని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం భువనగిరిలోని జూనియర్ కళాశాల ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించా రు.

# సూపర్‌సిక్స్ సూపర్ హిట్

సంక్షేమం అభివృద్ధి సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తినిచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ అమలుకాని స్థాయిలో రెట్టింపు సంక్షేమం ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. ప్రధాన ఎన్నికల హామీలుగా ఉన్న సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని ప్రకటించారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందరరేగా విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రజలకు, ప్రపంచంలోని తెలుగువారందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 'కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు. అభివ ృద్ధికి అడ్డులేదు.. సుపరిపాలనకు పోటీ లేదు. ఇది రికార్డు.. ఇదే ఆల్‌టైం రికార్డు'గా అభివరి?ంచారు. ఎన్టీఆర్ భరోసా కింద 64 లక్షల మందికి ఇంటి వద్దే పెన్షన్లు పంపిణీ చేస్తూ సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థాన్ని ఇచ్చామన్నారు. పేదింటి తల్లులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు రూ.10వేల కోట్లతో తల్లికి వందనం పథకాన్ని తీసుకొచ్చామన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో మొదట విడతగా రాష్ట్రప్రభుత్వం రూ.5వేలు, కేంద్రం ఇచ్చిన రూ.2వేలు కలిపి మొత్తం రూ.7వేల చొప్పున రూ.3,173 కోట్లను రైతుల ఖాతాల్లో వేశామని చెప్పారు. దీపం పథకం కింద ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, రూ.2,684 కోట్లు ఖర్చుతో 2కోట్ల రాయితీ సిలిండర్లు ఇచ్చామన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందరరేగా ఆర్టీసీ బస్సులో ఆడబిడ్డలకు 'స్త్రీశక్తి' పేరుతో ఉచిత ప్రయాణాన్ని కానుకగా ఇస్తున్నామని చెప్పారు. 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించామని.. ఈ నెలాఖరుకు నియామకాలు పూర్తి చేస్తామన్నారు. ప్రజలకు నాడు కునుకు లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేశామని గుర్తుచేశారు. 204 అన్న క్యాంటీన్లలో 5.16కోట్లమందికి రూ.5కే కడుపు నింపుతున్నామని చెప్పారు. 6 వేలకు పైగా ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలకు రూ.10వేల చొప్పున విడుదల చేస్తున్నామని తెలిపారు.

అర్చకుల వేతనాలను రూ.15 వేలకు పెంచామని, ఆలయాల్లో అన్యమతస్థులు లేకుండా చూస్తున్నామన్నారు. దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25వేలకు పెంచామని.. దేవాలయ ట్రస్టు బోర్డుల్లో వారికి చోటు కల్పించామన్నారు. 40వేల సెలూన్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. కల్లుగీత కార్మికులకు 10శాతం మద్యం షాపులు, బార్లు కేటాయించామని చెప్పారు. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20వేల ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. 'మత్స్యకారుల సేవలో' పథకం ద్వారా 1,29,178 మందికి రూ.259 కోట్లు అందించామని తెలిపారు. చేనేతకు నెలకు 200యూనిట్లు, పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చామన్నారు. 'అడవితల్లి బాటలో' కార్యక్రమం ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఇమామ్‌లకు రూ.10వేలు, మౌజన్లకు 5వేల చొప్పున గౌరవవేతనం ఇస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తున్నామని, మహిళల ఆత్మగౌరవం కాపాడుతున్నామని తెలిపారు. సీఎం ఇంకా ఏం చెప్పారంటే...

**గ్రోత్ ఇంజన్లుగా నగరాలు, పట్టణాలు..** నగరాలు, పట్టణ ప్రాంతాలను రాష్ట్రానికి గ్రోత్ ఇంజన్లుగా అభివ ృద్ధి చేస్తున్నాం. భవన నిర్మాణాలకు అనుమతులు సులభతరం చేశాం. 100 గజాల్లోపు స్థలాల్లో బిల్డింగ్ ప్లాన్ లేకుండానే ఇంటిని నిర్మించుకునే అవకాశం కల్పించాం. పారిశ్రామికవేత్తలకు నమ్మకం కలిగిస్తున్నాం. ఇప్పటివరకు 9ఇన్వెస్టమెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించి రూ.5.94 లక్షల కోట్ల విలువైన 113 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపాం. వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ ఐటీ కంపెనీలు నవ్యాంధ్రలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. ఉచిత ఇసుక విధానంతో భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం. ఇప్పటి వరకు 1.5 కోట్ల టన్నుల ఇసుక అందించాం. ప్రజారోగ్యాన్ని ద ృష్టిలో పెట్టుకునే మద్యం పాలసీని రూపొందించాం. నాణ్యమైన, బ్రాండెడ్ మద్యం విక్రయాలు జరిగేలా చూస్తున్నాం. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 700 పౌరసేవలు అందిస్తున్నాం. అత్యంత పేదరికంలో ఉన్న వారిని ఆదుకునేందుకు తీసుకొచ్చిన కార్యక్రమం జీరో పావర్టీ-పీ4. ఉన్నతస్థాయిలో ఉన్న 10 శాతం మంది అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతనిచ్చి పైకి తీసుకురావడమే దీని ముఖ్యోద్దేశం.

**3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా..** మోదీ నాయకత్వంలో త్వరలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనున్నాం. మనది డెడ్ ఎకానమీ కాదు, గుడ్ ఎకానమీ. సైనిక శక్తిలోనూ మనమేంటో ఆపరేషన్ సిందూర్‌తో నిరూపించాం. శత్రుదేశాలు తూటాలు పేల్చితే.. మిస్సైళ్లతో బదులిచ్చిన మన త్రివిధ దళాలకు జైకొడదాం. మోదీ వికసిత్ భారత్-2047 విజన్ రూపొందించారు. మనం స్వరా?ంధ్ర-2047 విజన్‌ను రూపొందించాం. 2047 నాటికి భారతదేశం ప్రపంచ ఆర్థిక శక్తిగా నిలుస్తుంది.

**గ్రామ స్వరాజ్యం దిశగా..** పల్లెలే దేశానికి పట్టుగొమ్మలన్న మహాత్మాగాంధీ మాటలు మాకెప్పుడూ ఆచరణీయం. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అత్యధికంగా రూ.5,211 కోట్లు ఖర్చు పెట్టాం. గ్రామీణ ప్రాంతాల్లో 4 వేల కి.మీ సీసీ రోడ్లు, 250 కి.మీ బీటీ రోడ్లు నిర్మించాం. 2028 నాటికి జల్‌జీవన్ మిషన్ కింద ప్రతి పల్లెకు, ప్రతి గడపకు సురక్షిత తాగునీరు అందిస్తాం. ఆరోగ్యాంధ్రప్రదేశ్ మా విధానం. ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్, రియల్‌టైమ్ మానిటరింగ్ విధానాలతో ప్రజారోగ్యానికి సంజీవనిగా వైద్యశాఖను తీర్చిదిద్దాం. సీఎం సహాయ నిధి నుంచి రూ.552 కోట్లు అందించాం. సూపర్ సిక్స్, మేనిఫెస్టో అమలుతో ప్రజల జీవనప్రమాణాలు మారుస్తున్నాం.

## రాజ్‌భవన్‌లో ఘనంగా ఎట్ హోమ్

అతిథుల వద్దకు గవర్నర్ స్వయంగా వెళ్లి పలుకరించారు. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం, సీజే.. కుటుంబ సమేతంగా ఆల్పాహారం స్వీకరించారు. అనా లెజినోవా తొలిసారి ఎట్‌హోమ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వీరిద్దరూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సాయంత్రం 6.45గంటలకు ఎట్ హోమ్ ముగిసింది. సీఎం, డిప్యూటీ సీఎం, సీజే మర్యాదపూర్వకంగా గవర్నర్‌ను రాజ్‌భవన్‌లోకి సాగనంపారు. టీడీపీ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ధరించిన చొక్కా, పై కండువా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టీడీపీకి ప్రతీక అయినా పసుపు చొక్కా, జనసేనకు ప్రతీకగా మారిన ఎర్రకండువాను ధరించి ఆయన ఎట్ హోమ్‌కు హాజరయ్యారు. మంత్రి కొల్లు రవీంద్ర, సీఎస్ కె.విజయానంద్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా, సీఎం ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, హైకోర్టు న్యాయమూర్తులు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జనసేన ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, మండలి మాజీ డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక ృష?, ప్రజాప్రతినిధులు, పద్మ అవార్డు గ్రహీతలు, స్వాతంత్ర్య సమరయోధులు పాల్గొన్నారు.

## అభివ ృద్ధే ధ్యేయం

అంతకుముందు జిల్లా పోలీసుశాఖ నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సం దరరేగా పవన ప్రసంగిస్తూ జిల్లా అభివ ృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను శాఖలవారీగా వివరి స్తూ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా జిల్లాలో 1,50,475 మంది రైతులకు రూ.102కోట్లు తొలివిడతగా జమ చేశామన్నారు. 'స్త్రీశక్తి పథకం ద్వా రా మహిళలకు 187 ప్రత్యేక బస్సుల్లో ఉచిత ఆ ర్టీసీ ప్రయాణం అందిస్తున్నాం. తల్లికి వందనం పథకం ద్వారా 2,79,312మంది విద్యార్థుల తల్లు లు ఖాతాల్లో ఒకొక్కరికి రూ.13వేలు జమ చేసి ఇచ్చిన హామీని నెరవేర్చాం. అంతర్జాతీయ యో గా దినోత్సవంలో పాల్గొన్న 5వేల మంది యోగా శిక్షకులు, 8లక్షల ప్రజలకు ఈ సందరరేగా అభినందనలు తెలియజేస్తున్నా. నెల నెలా 2,69,148మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద రూ.116కోట్లు పంపిణీ చేస్తున్న ప్రభుత్వం ఇది. ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో రూ.118.46 కోట్ల వేతనాల కోసం ఖర్చుచేసి తద్వారా రూ.93కోట్లు మెటీరియల్ కాంపొనెంట్ నిధుల ద్వారా గ్రామాల్లో అభివ ృద్ధి పనులు నిర్వహించాం. ఇప్పటివరకు జిల్లాలో 107 జాబ్ మేళాలు నిర్వహించి ఏడు వేలమంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాం. ప్రతి నియోజకవర్గంలో స్కిల్ హబ్, పార్లమెంట్ పరిధిలో జేఎన్‌టీయూ కాకినాడలో స్కిల్ కాలేజ్ ప్రారంభించాం.' అని వివరించారు.

**పీ4లో 90వేల బంగారు కుటుంబాలు** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 పథకం కింద ఇప్పటివరకు జిల్లాలో 90,044 బం గారు కుటుంబాలను గుర్తించాం. వీరిలో ఇప్ప టివరకు 74,658 కుటుంబాలను 12,501మంది మార్గదర్శకులు దత్తత తీసుకుని వారి సామాజి క, ఆర్థిక అభ్యున్నతికి క ృషి చేస్తున్నారు. జిల్లాలో ఈ నెలాఖరుకు 11,769 పేదల గ ృహాలు పూర్తి చేయబోతున్నాం. వీటిలోకి లబ్ధిదారులతో ఈనె లాఖరుకు గ ృహప్రవేశం చేయించబోతున్నాం. పేదలకు పెద్దదిక్కయిన జీజీహెచలో రూ.402కో ట్లతో కొత్తగా ఓపీడీ, ఐపీడీ బ్లాకుల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. డిసెం బరు నాటికి జిల్లాకు 50 కొత్త విద్యుత బస్సులు రాబోతున్నాయి. మరోపక్క జిల్లాలో 1,241 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ ప్రక్రియను ఈనెలాఖరుకు పూర్తి చేస్తున్నాం. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల్లోని 1876 పాఠశాలలు, 141 కళాశాలల్లో చదువుతున్న 3,24,276 మంది విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపా?ధ్యాయులను పరస్పరం సమన్వయపరుస్తూ మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌ను ఒక పండగలా నిర్వహించాం. జిల్లాలో 11 అన్న క్యాంటీన్ల ద్వారా పట్టణాల్లో పేదలకు రూ.5కే ఆకలి తీరుస్తున్న ప్రభుత్వం ఇది. జిల్లాలోని గ ృహ విద్యుత్ వినియోగదారులపై భారాన్ని తగ్గించేందుకు ప్రతి నియోజకవర్గంలో పదివేలగ ృహాలపై పీఎం సూర్యఘర్ కింద రూఫ్ టాప్ సోలార్ యూనిట్ల ఏర్పాటుకు కార్యాచరణ చేపట్టాం. ఇప్పటివరకు 10వేలమంది వీటి కోసం దరఖాస్తు చేసుకోగా 2,148మంది తమ ఇంటి పైకప్పులపై సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నారు.' అని వివరించారు.

**ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన** స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని పోలీస్ పరేడ్ మైదానంలో పోలీస్, ఎన్‌సీసీ, దళాలు నిర్వహించిన సంప్రదాయ కవాతు అల రించింది. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన శకటాలు ప్రభుత్వ చేపట్టిన అభివ ృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిని ప్రదర్శించాయి. తొ లుత దేవదాయశాఖ ఆధ్వర్యంలో అన్నవరం స త్యనారాయణస్వామి ఆలయ శకట ప్రదర్శన జ రిగింది. తదుపరి ప్రజారవాణాశాఖ స్త్రీశక్తి పథ కం, విద్యాశాఖ తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, పౌరసరఫరాలశాఖ దీపం- 2, వ్యవసాయశాఖ అన్నదాత సుఖీభవ, ముఖ్య ప్రణాళికాశాఖ జీరో పావర్టీ పీ4, జిల్లా నీటి యాజమాన్య సంస్థ(పల్లె పండుగ పంచాయతీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం), పిఠా పురంప్రాంత అభివ ృద్ధి ప్రాధికార సంస్థ(పాడా) శకటాలు ఆకట్టుకున్నాయి. ఈ సందరరేగా క వాతు, శకటాల ప్రదర్శనకు బహుమతులు అం దజేశారు. ఈ ప్రదర్శనలో ఉత్తమ కవాతుకుగా ను ప్రథమబహుమతి ఏఆర్ పోలీస్ కంటింజెం ట్, ద్వితీయ బహుమతిని ఎన్‌సీసీ నావెల్ యూనిట్, ప్రత్యేక బహుమతి బ్యాండ్ మేనేజర్ భాస్కరరావుకు అందించారు. ఉత్తమ శకటాల ప్రదర్శనగాను జిల్లావిద్యాశాఖకు ప్రథమ బహు మతి, పీ4 ద్వితీయ, పాడా త ృతీయ బహుమ తులను కైవసం చేసుకున్నాయి.

**205మందికి.. ఉత్తమ సేవా పురస్కారాలు**

**-అందజేసిన డిప్యూటీ సీఎం పవన్** కలెక్టరేట్(కాకినాడ)/కాకినాడ సిటీ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉత్తమ సేవలందిం చిన 205మంది ప్రభుత్వ ఉద్యోగులు, స్వఛరే ద సంస్థల ప్రతినిధులకు ఉత్తమ సేవా పుర స్కారాలను డిప్యూటీ సీఎం పవనకల్యాణ్ అం దజేశారు. కాకినాడ పోలీసు పరేడ్ మైదానం లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఈ పురస్కా రాలు ఇచ్చి ఘనంగా సత్కరించారు. జిల్లాస్థాయి అధికారులు వీరే: ఏ.శ్రీనివాస రావు(బీసీ కార్పొరేషన ఈడీ), కె.శ్రీరమణి (పె ద్దాపురం ఆర్డీవో), ఎస్.మల్లిబాబు(కాకినాడ ఆర్డీవో), ఎనవీవీ సత్యనారాయణ(హౌసింగ్ పీ డీ), ఎన.శ్రీధర్(జీజీహెచ అడ్మినిస్ట్రేటర్), డా క్టర్ అలీ(జిల్లా ఆయూష్ అధికారి), కె.పెద్దిరా జు(హేండ్‌లూమ్స్ టెక్స్‌టైల్స్ అధికారి), బి.శ్రీని వాసరావు(డీఎస్‌డీవో), జి.ప్రసాద్ (ఏపీఈపీ డీసీఎల్ ఎస్‌ఈ), గణపతి(జిల్లా పరిశ్రమలశా ఖాధికారి), సీహెచఎస్‌వీ ప్రసాద్(లీడ్ బ్యాం కు మేనేజర్), వి.రవికుమార్(డీపీవో), శ్రీని వాస్(పంచాయతీరాజ్ ఎస్‌ఈ), ఎంవీఎస్ శం కర్‌రావు(పొల్యూషన కంట్రోల్‌బోర్డు ఈఈ), ఎం.శ్రీనివాసరావు(జిల్లాప్రజారవాణాశాఖ అధి కారి), జేఎనయూ లక్ష్మి(జిల్లా రిజిస్ట్రార్), జి.కంఠు(ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ),పి.రమేష్(డీఈవో), శేషగిరి(ఇరిగేషన ఈఈ), కె.శ్రీనివాస్(డీసీఎం ఎస్ మేనేజర్) సేవా పురస్కారాలు తీసుకు న్నారు. వీరితోపాటు మరో 185మంది ప్రభు త్వ ఉద్యోగులు, సామాజిక కార్యకర్తలు, ప్రము ఖులకు సేవా పురస్కారాలను అందజేశారు.

## మహిళల ఉచిత ప్రయాణానికి రైట్ రైట్



రాబోయే రోజుల్లో కొనేవన్నీ విద్యుత్ బస్సులేనని, మహిళలు ఆ బస్సుల్ని సులభంగా నడపవచ్చన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. రం." అని లోకేశ్ సూచించారు. "టీడీపీ మహిళల పక్షపాతి. ఆడబిడ్డలకు ఆస్తిలో వాటా ఎన్టీఆర్ కల్పించారు. ఆర్థిక స్వావలంబన కోసం డ్వాక్రా సంఘాలను నేను తెచ్చాను. మహిళలకు ప్రధాని మోదీ చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్ తీసుకు రావడం దేశంలోనే గొప్ప మైలురాయి. రాష్ట్రంలో ఐదేళ్ల పాటు(2019-2024) మహిళలు ఆనందం, నవ్వు అన్నీ కోల్పోయారు. నాతోపాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబంలోని ఆడవాళ్లు సైతం గత ప్రభుత్వ బాధితులే. ఎన్నికల్లో మీరు నన్ను ఆశీర్వదించారు.. నేను మీకు స్త్రీ శక్తి పథకం అమలు చేసి మీలో సంతోషాన్ని చూస్తున్నా.."

**ఆటోడ్రైవర్లకు ఇబ్బంది రానీయం** "ఆడ బిడ్డలపై అఘాయిత్యాలకు కారణమైన గంజాయి, మత్తు పదార్థాల కట్టడికి 'ఈగల్'ను రంగంలోకి దించా. గంజాయి అమ్మితే అదే వారికి ఆఖరి రోజు. ఆడబిడ్డల జోలికి ఎవరొచ్చినా, సోషల్ మీడియాలో కించపరుస్తూ పోస్టు పెట్టినా వదిలిపెట్టను. ఈ విషయంలో మంత్రి లోకేశ్ చేసిన సూచన (వెబ్ సిరీస్‌లో మహిళల్ని అవమానించే వ్యాఖ్యల కట్టడి చట్టం)ను కూడా పరిశీలిస్తాం. అవసరమైతే చట్టం తీసుకొస్తాం. నేను ఏ మంచి పనిచేసినా అడ్డుకునేందుకు కొందరు(వైసీపీ నేతలను ఉద్దేశించి) కుయుక్తులు పన్నుతున్నారు. అటువంటి వారికి మీరే(ప్రజలు) బుద్ధి చెప్పాలి. ఉచిత ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లకు ఇబ్బంది రానివ్వబోం. వారికి ఎలా న్యాయం చెయ్యాలనే విషయమై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశాం. నివేదిక అందగానే సముచిత నిర?యం తీసుకుంటాం.' పులివెందుల ఓటర్లకు 30ఏళ్ల తర్వాత స్వేచ్ఛ "పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ముప్పై సంవత్సరాల తర్వాత ఓటేసినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ ఒక ఓటరు 'అందరికీ దండాలు' అంటూ బ్యాలెట్ పేపర్‌తో పాటు చీటీ బాక్సులో వేశారు. దేశ ప్రజలకు 79ఏళ్ల క్రితం స్వాతంత్ర్యం వస్తే పులివెందుల ఓటర్లకు 30సం.తర్వాత ఓటేసే స్వాతంత్ర్యం ఇప్పుడు లభించింది. 'మా వివేకా సార్‌కు న్యాయం చేయండి' అంటూ మరో వ్యక్తి చీటీ రాసి వేశారు... వివేకా కుటుంబానికి న్యాయం చేయాలా వద్దా? (సభికుల్ని చంద్రబాబు ప్రశ్నించగా, చేయాలి.. చేయాలి.. అంటూ గట్టిగా మహిళలు గళం కలిపారు.)"

**తల్లి, చెల్లికి న్యాయం చేశాకే మాట్లాడాలి: లోకేశ్** సొంత చెల్లితో రాఖీ కట్టించుకోలేని వ్యక్తులు టీడీపీని, ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నారంటూ వైసీపీ అధినేత జగన్‌ను ఉద్దేశించి మంత్రి లోకేశ్ అన్నారు. "సొంత చెల్లితో రాఖీ కట్టించుకోరు కానీ మాటకు ముందు అక్క చెల్లెమ్మలు అంటారు. మమ్మల్ని ప్రశ్నించే ముదు తల్లి, చెల్లికి ఆయన సమాధానం చెప్పాలి. మా ఇంట్లో మహిళల్ని ఎంతగానో గౌరవిస్తాం. మా అమ్మను హెరిటేజ్ చూసుకోమని మా నాన్న చెప్పినప్పుడు ఆమె మొదట ఆఫీసులోకి వెళ్లలేక పోయారు.. ఎంత భయపడి వెనక్కి వచ్చినా ఆయన పదే పదే ప్రోత్సహించడంతో ఈ రోజు రూ. ఐదు వేల కోట్ల టర్నోవర్ కంపెనీని మా అమ్మ సమర్థవంతంగా నడుపుతున్నారు. నా భార్య బ్రాహ్మణి స్టాన్ ఫోర్డ్‌లో చదువుకొని వచ్చి ఇప్పుడు వ్యాపారాలతో పాటు ఇంటిని చూసుకొంటున్నారు.. మహిళల్ని కించపరిచేలా వెబ్ సిరీస్‌లలో వ్యాఖ్యలు ఉంటున్నాయి. వాటిని అరికట్టేందుకు ప్రత్యేక చట్టం





అవసరం." అని లోకేశ్ సూచించారు.

**మీ బస్సు టికెట్‌కు నేను డబ్బులిచ్చా**
**నా నియోజకవర్గానికి మీ నిధులు తీసుకుంటా!**
**డిప్యూటీ సీఎం పవన్‌తో లోకేశ్ సరదా వ్యాఖ్యలు** 'స్త్రీ శక్తి' పథకం ప్రారంభం సందరరేగా ఉండవల్లి నుంచి విజయవాడ బస్టాండ్‌కు రావడానికి మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సు ఎక్కే క్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ మధ్య ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. ముందుగా బస్సు ఎక్కిన సీఎం చంద్రబాబు కండక్టర్ కె. దుర్గాభవాని దగ్గర టికెట్ తీసుకున్నారు. తర్వాత ఎక్కిన పవన్ ముందుకు వెళ్లబోతుండగా కండక్టర్ 'టికెట్ సార్' అని అడిగారు. పవన్ తన జేబులోంచి డబ్బులు తీస్తుండగా వెనక వచ్చిన లోకేశ్ ఆయన్ను వారించారు. నలుగురికీ తానే టికెట్ తీసుకుంటానంటూ కండక్టర్‌కు డబ్బులు ఇచ్చారు. సీఎం దగ్గర తీసుకున్న డబ్బులు కూడా తిరిగి ఇచ్చేయాలని కోరారు. లోకేశ్ ఒత్తిడి చేయడంతో పవన్ నవ్వుకుంటూ ముందుకు కదిలారు. ఆ తర్వాత పవన్‌తో లోకేశ్ మాట్లాడారు. 'మంగళగిరిలో మీ బస్సు టికెట్‌కు డబ్బులు నేనిచ్చాను. నా నియోజకవర్గ అభివ ృద్ధికి మీ నుంచి నిధులు తీసుకుంటా' అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. దీంతో ఇద్దరి మధ్యా నవ్వులు పూశాయి.

## ప్రగతిపథంలో నడుద్దాం

తొలుత మండలి చైర్మన్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించి సందేశాన్ని ఇచ్చారు. అందరి భాగస్వామ్యంతో జిల్లాను ప్రగతిపథంలో నిలిపేందుకు ఎన్నో ప్రణాళికలను రూ పొందిస్తున్నట్లు సుఖేందర్‌రెడ్డి తెలిపారు. రేషన్‌కార్డు ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక అని, జిల్లాలో నూతనంగా 23,367 కార్డులు అందజేశామన్నారు. దీంతో పదేళ్ల తర్వాత రేషన్‌షాపుల వద్ద ప్రజల సందడి కన్పిస్తోందన్నారు. ఆడబిడ్డల సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.46,689కోట్లు సమకూర్చిందన్నారు. ఉచితంగా సన్నబియ్యం, వంటగ్యాస్, విద్యుత్ రాయితీ, ఇందిరమ్మ ఇళ్లు, విద్యుత్‌ప్లాంట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణను మహిళలకు అప్పగించిందన్నారు. గ ృహజ్యోతికింద జిల్లాలో రూ.217కోట్ల లబ్ధి చేకూరిందని, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ.22,500కోట్లు కేటాయించిందని, 9,398మంది ప్రయోజనం పొందారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చి 17 మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించిందన్నారు. 1,775 భూ సమస్యలను గుర్తించి, 1,200 వరకు పరిష్కరించారన్నారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో మినీకిట్ పథకం ద్వారా 75శాతం సబ్సిడీతో రూ.4.98లక్షలతో 6.75టన్నుల విత్తనాలు రైతులకు సరఫరా చేశామన్నారు. యువతకు 20 నెలల కాలంలో 60వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, జాతీయ కుటుంబ సంక్షేమ నిధి కింద 1,084మందికి రూ.2.16కోట్లు అందించామన్నారు. జిల్లాలో ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, 5,800 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరానని తెలిపారు. జిల్లాలో 53 అట వీ బ్లాకులు ఉండగా, అందులో 10 బ్లాకుల్లో అర్బన్ లాంగ్‌స్పేసను అభివ ృద్ధి చేసి ప్రజల సందర్శనార్థం ప్రా రంభించామని తెలిపారు. 23,921 ఎకరా ల్లో ఉద్యాన, మల్బరీ పంటలు సాగులో ఉన్నాయని, మూడేళ్లలో 4,500 ఎకరాల్లో ఆయిల్‌పాం సాగు చేశామన్నారు.

**ఆర్థిక పరిస్థితి సరిగాలేని రైతన్నకు అండ** ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగరాసి రైతుల సంక్షేమానికి రూ.1.13లక్షల కోట్లు ఖర్చుచేశామన్నారు. యాసంగిలో 375 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి 3.74లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యాన్ని సేకరించామన్నారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా రైతు రుణమాఫీ రూ.20,616కోట్లు పూర్తిచేశామన్నారు. రైతు భరోసా కింద రూ.12వేలు ఆర్థిక సహాయంగా 2.33లక్షల మంది రైతులకు రూ.306కోట్లు ఇచ్చామన్నారు. రైతు బీమాలో 1.36లక్షల మంది నమోదు చేసుకోగా, 588మందికి రూ.29.40కోట్ల పరిహారం అందిందన్నారు. తాగునీటి ఎద్దడి నివారణకు జిల్లాలో రూ.2.45కోట్లు, డీఎంఎఫటీ కింద రూ.1.41కోట్లు నిధులు కేటాయించామన్నారు. గంధమల్ల రిజర్వాయర్, బునాదిగాని కాల్వల పనులు పురోగతిలో ఉన్నాయని, క ృష?, గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీపడేదిలేదని స్పష్టం చేశారు.

## ప్రాధాన్య జాబితాలో.. స్థానిక పెట్టుబడులు

పెట్టుబడుల రక్షణే కాదు..
లాభాలొచ్చేలా ప్రోత్సాహం
పాలకులు మారినా ప్రభుత్వ
పాలసీలు మారకూడదు
ఫ్యూచర్ సిటీ అంటే... రేవంత్ రెడ్డి
గుర్తొచ్చేలా నిర్మిస్తా
జైపాల్ రెడ్డి చొరవతోనే
హైదరాబాద్‌కు మెట్రో రైలు
పదేళ్లుగా మెట్రో విస్తరణ లేనందుకే
ట్రాఫిక్ సమస్యలు
మేము వచ్చాక ఎల్బీనగర్-
ఎయిర్‌పోర్టుకు ప్రతిపాదన
శామీర్‌పేట, మేడ్చల్ దాకా
నిర్మాణానికి నిర?యం

గత సర్కార్ కాళేశ్వరం కోసం
11.5% వడ్డీకి అప్పు
నేనొచ్చాక 26 వేల కోట్లను 7.5%
వడ్డీకి మార్పించా
2లక్షల కోట్ల రుణాన్ని రీస్ట్రక్చర్
చేయాలని కోరుతున్నా
ప్రాజెక్టుల అనుమతుల కోసమే పదే
పదే ఢిల్లీకి
క్రెడాయ్ ప్రాపర్టీ షో
ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

"ప్రభుత్వ విధానాలు, నిర్మాణ రంగం.. అనేవి రాష్ట్ర అభివృద్ధికి గ్రోత్ ఇంజన్స్ లాంటివి. యూఎస, సింగపూర్, జపాన్, సౌత్ కొరియా, దుబాయ్ వంటి దేశాలకు వెళ్లి.. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని విదేశీయులను కోరుతున్న మేము.. ఇక్కడే ఉన్న పెట్టుబడిదారులను ఎందుకు వదులుకుంటాం? పెట్టుబడుల విషయంలో మా మొదటి ప్రాధాన్యం మీకే ఉంటుంది" అని రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, క్రెడాయ్ నిర్వాహకులను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పాలకులు మారినా ప్రభుత్వ విధానాలు మారకూడదని, ఆ విధానాన్ని తాము పాటిస్తున్నందునే ప్రపంచంతో పోటీ పడగలుగుతున్నామని తెలిపారు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత కూడా తమ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. కొందరు రాజకీయ నాయకులు స ృష్టించే అపోహలకు ఊతమిస్తే నష్టపోయేది వ్యాపారులేనన్నారు. ప్రభుత్వం తరఫున అలాంటి వాటిని తొలగించడానికే తాను ఇక్కడికి వచ్చినట్లు స్పష్టం చేశారు. అభివ ృద్ధిని అడ్డుకోవాలనుకునే వారికి కనువిప్పు కలిగించేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారంటూ నిర్వాహకులను అభినందించారు. హైటెక్స్‌లో శుక్రవారం క్రెడాయ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాపర్టీ షోను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను సగటు మధ్యతరగతి ఆలోచనలు ఉన్న ముఖ్యమంత్రిని అని, ఇక్కడి సంపద కొల్లగొట్టి విదేశాలకు తరలించుకుపోవాలన్న ద ృక్పథం తనకు లేదని స్పష్టం చేశారు. సమాజ శ్రేయస్సు కోసమే తాను ఆలోచిస్తానని, కొన్ని సందరాల్లో వ్యాపారులు అడిగినవన్నీ అంగీకరించలేకపోవచ్చన్నారు. పారదర్శక విధానంలో ప్రజలకు ఉపయోగపడేలా అభివ ృద్ధికి సహకరించేందుకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. "చార్మినార్‌ను కులీ కుతుబ్ షా నిర్మించారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం జరిగింది. హైటెక్ సిటీని చంద్రబాబు అభివ ృద్ధి చేశారు.

# స్వతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి.

## ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్. శిక్షణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం.

**పల్లె వెలుగు నంద్యాల.** దేశ స్వతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, పేర్కొన్నారు. శుక్రవారం 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా నంద్యాల పట్టణంలోని ఉన్న శ్రీనివాస్ నగర్ నందు ఐడియల్ కంప్యూటర్ ఇన్స్టిట్యూషన్ లో జాతీయ పతాకాన్ని ఎగరవేసి విద్యార్థిని విద్యార్థులతో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్, రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, నంద్యాల మార్కెట్ డైరెక్టర్ స్వామి నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం బాలనాయక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను పణంగా పెట్టారని వారు త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రమన్నారు. మనమందరం వారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు ముందుకు వెళ్లాలన్నారు. స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిన ఇప్పటికీ సమాజంలో చాలామంది యువకులు ఉద్యోగాలు లేక అలమటిస్తున్నారని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి అభివ ృద్ధి పథంలో నడిపించాలని కోరారు. అదేవిధంగా ఐడియల్ కంప్యూటర్స్ ఇన్స్టిట్యూషన్ ద్వారా ఎంతోమంది గిరిజన యువతకు కంప్యూటర్ కోర్సు చక్కటి శిక్షణ అందిస్తున్నారని, పెరిగిన టెక్నాలజీ ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరికి కంప్యూటర్ చాలా అవసరం అన్నారు. ఏ ఉద్యోగం పొందాలన్నా ముందుగా కంప్యూటర్ కోర్సును ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకోవాలన్నారు. నంద్యాలలో అందరికీ




అందుబాటులో ఉండేలా పరిసర ప్రాంత ప్రజలకు అతి తక్కువ ఫీజుతో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారన్నారు. ఐడియల్ కంప్యూటర్ స్థాపించి విద్యార్థులకు మెరుగైన కంప్యూటర్ శిక్షణ అందించిన ఐడియల్ కంప్యూటర్ మేనేజింగ్ డైరెక్టర్ దేవేంద్ర నాయక్ ను అభినందించారు. అనంతరం కంప్యూటర్ కోర్సులో ప్రతిభ చూపిన విద్యార్థులకు గౌరవ అతిధుల చేత బహుమతులను ప్రదానం చేశారు. గుర్తుగా మెమొంటోలను అందజేశారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 15 :** బండి ఆత్మకూరు మండలంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం నాడు వివిధ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. బండి ఆత్మకూరు, సంత జూటూరు, ఈర్నపాడు, ఉన్నత పాఠశాలలతో పాటు, ప్రాథమిక ప్రాథమిక పాఠశాలలో ను స్వాతంత్ర వేడుకలు నిర్వహించారు. బండి ఆత్మకూరు మెయిన్ పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి జాతీయ పతాక ని ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు యశోద మోహన్ రెడ్డి తో పాటు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వేడుకలను నిర్వహించారు. బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలల్లోనూ జూనియర్ కళాశాలలోనూ 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించి స్వాతంత్రం ఏర్పడేందుకు పోరాటాలు సలిపిన నాయకులను స్మరించుకున్నారు

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన నంద్యాల ఎస్ డి పి ఐ పార్టీ .



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాలలో ఎస్ డి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ డి పి ఐ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ హఫీజ్ అతావుల్లా ఖాన్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమం దేశభక్తి గీతాల మధ్య ఉత్సాహభరితంగా సాగింది. జెండా ఆవిష్కరణ అనంతరం హఫీజ్ అతావుల్లా ఖాన్ మాట్లాడుతూ %--% "స్వాతంత్ర్యం మన పూర్వికుల త్యాగ ఫలితం. మతం, కులం, భాష, ప్రాంతం తేడాలు లేకుండా అందరం కలసి దేశాభివ ృద్ధికి క ృషి చేయాలి. యువత విద్య, సాంకేతికతలో ముందుండాలి" అన్నారు. ఎస్ డి పి ఐ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజాస్ హుస్సేన్ మాట్లాడుతూ %--% "స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం మనకు సూర్తి. రాజ్యాంగ విలువలను కాపాడడం ప్రతి పౌరుడి కర్తవ్యం" అన్నారు. నంద్యాల అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి షేక్ మక్బూల్ మాట్లాడుతూ %--% "దేశభక్తి అంటే కేవలం జెండా ఆవిష్కరణ కాదు, సమాజానికి ఉపయోగపడే పనులు చేయడమే నిజమైన దేశసేవ" అన్నారు. ఎస్ డి పి ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మైమున్నీసా మేడం మాట్లాడుతూ "స్వాతంత్ర్య సమరంలో మహిళల పాత్ర అపారమైనదని అన్నారు. నేటి మహిళలు విద్య, ఆర్థిక రంగాల్లో ముందుకు రావాలి" అన్నారు. కార్యక్రమంలో ఎస్ డి పి ఐ జిల్లా నాయకులు సుల్తాన్, అసెంబ్లీ నాయకులు మజీద్ ఖాన్ సులేమాన్, జిలాన్, నూరుల్లా, రిజ్వాన్, అక్తర్ హుస్సేన్, అలాగే ఉమెన్స్ ఇండియా మూవ్‌మెంట్ నాయకురాలు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలను మరవద్దు.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలోని స్థానిక రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎందరో వీరులు, యోధులు నేలతల్లి రుణం తీర్చుకోవడానికి తమ ప్రాణాలను అర్పించారనీ ఆ మహనీయుల ఆశయాలను సూర్తిగా తీసుకుని దేశ అభివ ృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల సమితి కార్యాలయంలో 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వతంత్ర వేడుకలను సమితి కార్యవర్గ సభ్యులు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వేడుకలలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూకులమతాలకు అతీతంగా బీద గొప్ప తేడా లేకుండా భిన్నత్వంలో ఏకత్వముగా మన భరత జాతి ఖ్యాతిని నిలబెట్టే పండుగ ఇదని తెలిపారు. స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్నా చాలా ప్రాంతాలలో త్రాగు, సాగు నీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేసినప్పుడే స్వతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలకు ఫలితం వుంటుందని స్పష్టం చేసారు. ఈ జెండా పండుగ వేడుకలలో సమితి కార్యవర్గ సభ్యులు ఏరువ రామచంద్రారెడ్డి, చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, మహమ్మద్ ఫర్వేజ్, మహేశ్వరరెడ్డి, సౌదాగర్ ఖాసీం మియా, నిట్టూరు సుధాకర్ రావు, కొమ్మా శ్రీహరి, భాస్కర్ రెడ్డి, పట్నం రాముడు, మహబూబ్ భాష, న్యాయవాది అసదుల్లా, క ృష?మోహన్ రెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతిపితకు నివాళులు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 15 :** దేశానికి స్వాతంత్రం సిద్ధించేందుకు అనేక పోరాటాలు సలిపిన జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామంలోని గ్రామపంచాయతీ మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు శు క్రవారం వేడుకలను నిర్వహించారు. గ్రామ సర్పంచి కంచర్ల శోభారాణి ఉపసర్పంచ్ కంచర్ల లింగారెడ్డి కార్యదర్శి జమాల్ తో పాటు ఉపాధ్యాయులు సోమ సుందర శాస్త్రి రవి నాయకులు పాల్గొన్నారు. సర్పంచి శోభారాణి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థుల చేతి మీదుగా సర్పంచ్ శోభారానికి సన్మానం చేశారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు సామేలు, విజయ్ మధు,లక్ష్మి రెడ్డి చంద్ర పాలు, షఫీ ఉల్లా షేక్ హుస్సేన్, మున్నీర్ తదితరులు పాల్గొన్నారు

## పెసరవాయి ఎంపీపీ స్కూల్ లో 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..





**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల** నంద్యాల జిల్లా గడివేముల పెసరవాయి ఎంపీపీ స్కూల్ నందు 79వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు జ్యోతి మేడం,విద్యా కమిటీ చైర్మన్ గరటయ్య,ఆధ్వర్యంలో జండా ఆవిష్కరించి స్వాతంత్ర సమరయోధుల గురించి ఉపాధ్యాయుల బ ృందం మాట్లాడుతూ మనము ఈ రోజు ఇంత స్వేఛగా ఉన్నామంటే ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ప్రతిఫలం. అందుకే వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ మనము స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవాలి. అలాగే వారి త్యాగాలను వ ృధా కానివ్వకుండా మన దేశ ఉన్నతికి మన వంతు క ృషి చేయాలి. వారు ఎలా అయితే మన దేశాన్ని గొప్పగా చూడాలని కలలు కన్నారో ఆ కలలను మనమందరం సాకారం చేయాలి. ప్రపంచవ్యాప్తంగా మన దేశ కీర్తిప్రతిష్టలు పెంపొందేలా చెయ్యడం మన బాధ్యత అని తెలిపారు ఈ కార్యక్రమంలో చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శేఖర్ ఉపాధ్యాయులు రాజేష్, పాపారావు, బాలాజీ,అంగన్వాడి టీచర్లు రాజేశ్వరమ్మ, పుల్లమ్మ, ఆయాలు రాములమ్మ, అరుణ కుమారి,నాగ స్వప్న,పాల్గొన్నారు.

## ముస్లిం హక్కుల పోరాట సమితి కార్యాలయంలో ఘనముగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక ముస్లిం హక్కుల పోరాట సమితి కార్యాల యంలో 79వ స్వాత్రంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రంలో ముస్లిం హక్కుల పోరాట సమితి కార్యవర్గ సభ్యులు పాలోనటం జరిగింది .ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ఎస్ ఎం డి యూనుస్ మాట్లాడుతూ స్వాత్రంత్ర దినోత్సవ కార్యక్రమం లో ముస్లిం ల త్యాగాలను స్మరించారు. అనంతరంముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర సెక్రటరీ సయ్యద్ గులాబ్ మాట్లాడు గాంధీ అడుగు జాడల్లో నడిచి స్వాతంత్రం సాధించిన పోరాట యోధులును స్మరించుకున్నారు .కర్నూలు జిల్లా గౌరవ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ దేశం లో ఎక్కడ లేని రాజ్యాంగం బాబా అంబేద్కర్ సూర్తితో ముందుకు వచ్చారు. కర్నూలుజిల్లా అధ్యక్షులు కరాటే మాబాషా మాట్లాడుతు అశ్వాతుళ్ళ ఖాన్ త్యాగాన్ని స్మరించుకున్నారు . నంద్యాలజిల్లాఅధ్యక్షులు హుస్సేన్ మాట్లాడుతూ నెహ్రూ త్యాగాన్ని స్మరించుకున్నారు . నంద్యాల యూత్ ప్రసిడెంట్ సాధిక్ మాట్లాడుతూ నంద్యాలయూత్ కూడా ఎం హెచ్ పి ఎస్ ముస్లిం హక్కుల పోరాట సమితిలో పాల్గొని ప్రజలకు సేవ చేసేభాగ్యన్ని అందరు పంచుకుందాం అని మా ఎం హెచ్ పి ఎస్ ముస్లిమ్స్ హక్కుల పోరాట సమితి కోరటం జరిగింది. ఈ కార్యక్రమం లో ముస్లిం హక్కుల పోరాట సమితి సభ్యులు రిహ్యాన్, రామిజ్ తది తరులు పాల్గొన్నారు.

## మేజర్ కానాల గ్రామంలో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఎస్ డి పి ఐ.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** మండల పరిధిలోని నంద్యాల జిల్లా కానాల గ్రామ పంచాయతీ లో, ఎస్ డి పి ఐ (సోషియల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ కలాం పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. గ్రామ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రపంచంలోనే కుల,మత తేడా లేకుండా కలుపుకొని దేశం ఏదైనా ఉందంటే అది కేవలం మన భారతదేశ మాత్రమే అని చెప్పడం జరిగింది. అదేవిధంగా నంద్యాల జిల్లా ఎస్ డి పి ఐ జనరల్ సెక్రెటరీ అమీర్ ముల్లా పాల్గొని మాట్లాడుతూ రాజకీయ స్వేఛ ఎలా ఉండాలో ఏ విధంగా ముందుకు సాగా లో,అని కుల మత రాజకీయ వర్గాలకు కలుపుకుని పోవాలనే సంకల్పం మా పార్టీ ముఖ్య ఉద్దేశం అన్నారు. అదేవిధంగా కానాల జామియా మసీద్ ఇమామ్ కరిముల్లా హజరత్ పాల్గొనీ మాట్లాడుతూ అన్ని కులాలు,అన్ని మతాలు,రక్తం చిందించి మన భారతదేశం స్వతంత్రం సంపాదించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూ ఐ ఎం ఉమెన్ ఇండియా మూమ్మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ముంతాజ్, జిల్లా కమిటీ మెంబర్ ఫరహాన, డబ్ల్యూ ఐ ఎం గ్రామ లీడర్స్,ఖైరుణ్, శంషాద్ ,పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు ట్రాక్టర్ డ్రైవర్ ఎమ్మెల్యే ఖాసిం,ప్రజలు, అభిమానులు, పాల్గొని శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## మాస్టర్ పబ్లిక్ స్కూల్లో ఘనముగా పంద్ర ఆగస్టు వేడుకలు.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక మాస్టర్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలుస్థానిక నడిగడ్డలోని మాస్టర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఘనంగా జరిగాయి .స్కూల్ కరస్పాండెంట్ హలిమ జండా ఆవిష్కరించి స్వతంత్ర దినోత్సవ సందేశాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ దస్తగిరి పర్ల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక సహకార సంఘం నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు..




**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా గడివేముల మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ మరియు సింగల్ విండో చైర్మన్ దేశం సత్యనారాయణ రెడ్డి ఘనంగా మూడు రంగుల జెండా పథకాన్ని ఆవిష్కరించారు, భారతదేశానికి స్వతంత్రం రావడం ఎంతో సంతోషకరమని గతంలో అమరవీరుల త్యాగాల ఫలమే మనకు స్వేఛ స్వతంత్ర సమరయోదూల క ృషి ఫలితంగా లభించిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ యుగంధర్ రెడ్డి గారు,శివారెడ్డి సర్పంచ్ రమణమ్మ సొసైటీ సీఈఓ ఆదినారాయణ , టీడీపీ నాయకులు షఫీ, బాలు మరియు కార్యాలయ సిబ్బంది హరి, సంగీతరావు, రాజశేఖర్,సహచర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కర్నూలు రేంజ్ డిఐజి క్యాంపు కార్యాలయంలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసిన ....

### కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ .





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు రేంజ్ డిఐజి క్యాంపు కార్యాలయంలో కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, జెండా వందనం గావించి తదనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మిఠాయిలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డీఐజీ మేనేజర్ రత్న ప్రకాష్, డీఐజీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మదరసాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని మదరసా ఏ హయాతుల్ ఇస్లాం ఆవరణలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మదర్సా నిర్వాహకులు అబ్దుల్ మన్నన్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జాతీయ జెండాను ఎగురవేసి, జెండా వందనం చేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు. ఆయన మాట్లాడుతూ.. ఎంతోమంది త్యాగాల ఫలితమే, మనకు స్వతంత్రం సిద్ధించిందన్నారు. వాళ్ళ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు క ృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంచనా నగర్ లో సిసి రోడ్ నిర్మించండి .



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** ఎన్జీవోస్ కాలనీలోని గురురాజా బ్యాంక్ కోచింగ్ గోశాల నుండి అంజనా నగర్ వెళ్లే దారిలో రోడ్డు నిర్మాణం కోసం మట్టి వేసి దాదాపు 20 రోజులు కావస్తున్నా చదును చేయడం మరిచారు అని అంజనా నగర్ ప్రజలు వాపోతున్నారు. అసలే వర్షాకాలం రోడ్ పై మట్టి ఉండడంతో కాలనీవాసులు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మట్టి చదును చేసి సిమెంట్ రోడ్ నిర్మించాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. అభివ ృద్ధికి ఆమడ దూరంలో ఉన్న అంజనా నగర్ లో పలు వీధులలో సిసి రోడ్ లేక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గౌరవ మంత్రి ఫరూక్ స్పందించి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టేలా మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## మహానందిలో తెలంగాణ సీఎం సోదరుడు పూజలు.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు జగదీశ్వర్ రెడ్డి శుక్రవారం పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఆలయ ఇన్స్పెక్టర్ శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో ఘనముగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనముగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఇసాక్ భాషా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా తో పాటు మున్సిపల్ కమిషనర్ శేషయ్య ,మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్ని స్వాతంత్ర సమరయోధుల గురించి వివరించారు.

## వరుసగా సెలవులు... తిరుమలకు పోటెత్తిన భక్తులు

వరుసగా వచ్చిన సెలవుల కారణంగా తిరుమల గిరులు భక్తులతో కిక్కిరిసిపోయాయి. శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కొండపై అనూహ్యమైన రద్దీ నెలకొంది. టోకెన్లు లేకుండా సర్వదర్శనం కోసం వెళ్లే భక్తులకు దాదాపు 24 గంటల సమయం పడుతుండటం ప్రస్తుత రద్దీ తీవ్రతకు అద్దం పడుతోంది. శుక్రవారం (ఆగస్టు 15), శనివారం క ృష?ష్టమి, ఆదివారం సెలవు దినం కావడంతో తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తిరుమలకు చేరుకున్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల లో 79వ స్వాతంత్ర్య ఘనంగా నిర్వహించారు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు.ఆసుపత్రి ఆభరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలతో నివాళు లర్పించినట్లు తెలిపారు.ఆసుపత్రిలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆసుపత్రి లో జాతీయ జెండాను ఎగురవేసి ఆసుపత్రి సిబ్బందితో జాతీయ వందనం స్వీకరించి అనంతరం వైద్య సిబ్బంది మరియు ఇతర సిబ్బంది ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆసుపత్రిలోని అత్యాధునిత వైద్య పరికరాలు మరియు ఆసుపత్రిలోని అన్ని విభాగాలకు సైన్ బోర్డులు ఇన్స్టాలేషన్ చేసినట్లు తెలిపారు. ఆసుపత్రినీ రాబోయే రోజుల్లో అందరి సహకారాలతో మరింత అభివృద్ధి చేయడానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఆసుపత్రి లోని వైద్య అధ్యాపకులు మరియు ఇతర సిబ్బందికి ప్రశంసా పత్రాలతో బహూకరించినట్లు తెలిపారు.డాక్టర్ అబ్దుల్ రహమాన్, జనరల్ మెడిసిన్ మరియు డాక్టర్ మోహన్ రెడ్డి, గ్యాస్ట్రో ఎంటరాలజీ, డా.రామ్ బాలాజీ నాయక్ న్యూరో సర్జరీ విభాగాధిపతి మరియు ఇతర వైద్య సిబ్బంది తదితరులను ప్రశంస పత్రాలతో సత్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్, డా. శ్రీరాములు, %×/ఎ జూ=మీా%, డా.వెంకటరమణ, డిప్యూటీ %జూ=మీా%, డా.పద్మజ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల,



అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్ మరియు ఆసుపత్రి ఏడి, మల్లేశ్వరమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్, శ్రీమతి సావిత్రిబాయి, మరియు నర్సింగ్ సిబ్బంది, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం అందుకున్న పవన్ కుమార్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 15 :** బండి ఆత్మకూరు మండలంలో విధినిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను జిల్లా కలెక్టర్ మంత్రి చేతుల మీదుగా వ్యవసాయ అధికారి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాజకుమారి గనియ, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు వ్యవసాయ శాఖ సిబ్బంది ఏవో పవన్ కుమార్ ను అభినందించారు.

**ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు** మండలంలో శుక్రవారం 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పద్మావతమ్మ పోలీస్ స్టేషన్లో ఎస్సై జగన్మోహన్ విద్యుత్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్ కంబ గిరి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారి పవన్ కుమార్, బండి ఆత్మకూరు, పార్నపల్లి పశువైద్య కేంద్రాలలో పశు వైద్యులు అనూష, జోష?, ఫారెస్ట్ కార్యాలయంలో రేంజి ఆఫీసర్ నాసిర్ జా, మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి, బండి ఆత్మకూరు సచివాలయంలో సర్పంచ్ సిరిమాను సంధ్య, తోపాటు మండలంలోని వివిధ సచివాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచులు కార్యదర్శులు పాల్గొని జాతీయ త్రివర? పతాకాన్ని ఎగురవేశారు.

# నగరపాలకలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరపాలక సంస్థ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగర మేయర్ బి.వై. రామయ్య, కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. పిల్లలు జాతీయ గీతాలు, ప్రసంగాలు చేసి వేడుకకు విశేష ఆకర్షణగా నిలిచారు. ఆయా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. మున్సిపల్ కార్యాలయం ప్రాంగణం జాతీయ జెండా రంగులతో అలంకరించారు. చివరిగా జాతీయ సమగ్రత, సామరస్యానికి ప్రతీకగా జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం మనకు సులభంగా రాలేదని, అనేకమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలమే మనం ఈ రోజు స్వేచ్ఛా జీవనం పొందుతున్నామన్నారు. మనందరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ.. పరిశుభ్ర కర్నూలు, పచ్చని కర్నూలు సాధనలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం కీలకమని, ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ భారత్, హరితహారం, ప్లాస్టిక్ నిషేధం వంటి కార్యక్రమాలను ప్రజలు సక్రమంగా అమలు చేస్తే మన నగరం రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేల్, అకౌంట్స్ ఆఫీసర్ చుండి, ఎంఈ మనోహర్ రెడ్డి, టిపిఆర్ఓ శ్రీనివాసులు, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, కార్పొరేటర్లు లక్ష్మీకాంత్ రెడ్డి, క్రిష?కాంత్, అర్షియా ఫర్హీన్, నిలోఫర్, షాజహాన్, సూపరింటెండెంట్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా 79 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించిన నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మెదటగా పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి అనంతరం జాతీయజెండాను జాతీయ జెండాను ఆవిష్కరించారు.సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ స్వాతంత్ర్యం సాధించడం కోసం వారు పడిన శ్రమలను మరియు అర్పించిన ప్రాణ త్యాగాలను గురించి వివరించారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని దేశభక్తిని భావితరాలకు అందించే దిశగా సమిష్టిగా కృషి చేయాలని తెలియజేశారు.పోలీసు శాఖలో ఉత్తమ సేవలు అందించిన పోలీసు సిబ్బందికి సేవ పతకాలు అందజేసి వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఎం ఎస్ పి ఎం.జావళి ఐపీఎస్ ,అడిషనల్ ఎస్పీ ఎన్.యుగంధర్ బాబు స్పెషల్ బ్రాంచ్ డి ఎస్ పి శ్రీనివాసరెడ్డి పోలీసు కార్యాలయ సిబ్బంది టౌన్ అదికారులు పాల్గొన్నారు.



# ఎన్నాళ్లీ కంచి గరుడ సేవలు

## 8 నెలలుగా జీతాలు లేవు



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 15 :** దేశానికి స్వాతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు అయిందని ఆమాత్యులు, అధికారులు సంబరాలు చేసుకుంటున్నారు. ఎంతో సాధించామని వేదికలెక్కి నాయకులు ప్రజా ప్రతినిధులు అధికారులు ఉపన్యాసాలు దంచేస్తున్నారు. మరి హరితరాయబారుల విషయంలో మాత్రం అటు ప్రభుత్వం ఇటు అధికారులు అలసత్వం వహిస్తున్నారు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో పనిచేస్తున్న హరిత రాయబారులకు గత ఎనిమిది నెలల కాలం నుండి జీతాలు రావడం లేదు. అదేమంటే నిధులు లేవంటూ పంచాయతీ కార్యదర్శులు తెలివిగా దాటేస్తున్నారు. ఒకటి రెండు నెలలు జీతాలు రాకపోతే నిరసనలు సమ్మెలు చేసే అధికారులకు పారిశుద్ధ కార్మికుల విషయం గుర్తుకు రావడం లేదు. పంచాయతీలకు నిధులు లేవన్న సంగతి ఏడాదిన్నర కాలం నుండి అధికారులందరికీ తెలుసు. ఈ విషయంలో అమాత్యులను కానీ ప్రభుత్వాన్ని కానీ ప్రశ్నించే సాహసం ఎవరు చేయడం లేదు. ఇదిగో వస్తాయి ఇదిగో వస్తాయి అంటూ కార్యదర్శులు కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఎన్నాళ్ళీ కంచి గరుడ సేవ అంటూ పారిశుద్ధ కార్మికులు అధికారులపై విమర్శలు గుప్పిస్తున్నారు. పారిశుద్ధ కార్మికుల జీతాల విషయంలో అధికార పార్టీకి చెందిన నాయకులు ఎందుకు నోరు మెదపడం లేదని కార్మికులు ప్రశ్నిస్తున్నారు

# ప్రొద్దుటూరు తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ప్రొద్దుటూరు ఆగస్టు 15 పల్లె వెలుగు** స్థానిక నెహ్రూ రోడ్డులోని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కార్యాలయం నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవం సంధర్భంగా జాతీయ జెండా త్రివర? పతాకాన్ని ఎగురవేసి దేశప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి అనంతరం స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన పోరాటయోధులను స్మరించుకొని,దేశప్రజల కోసం ప్రభుత్వాలు సంక్షేమం అభివృద్ధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సారథ్యంలో ముందుకు సాగుతున్నాయని ప్రశాంగించారుసూపర్ సిక్స్ పథకాలలో భాగంగా నేడు మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణన్ని ప్రారంభిస్తున్నామని ప్రశాంగించారుగాంధీరోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాలలను వేసి స్మరించుకున్నారు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య , మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి ,వియస్ ముక్తియార్ , టిడిపి పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి , నాయకులు నంద్యాల ఆనంద భార్గవరెడ్డి, బద్వేలి శ్రీనివాసులరెడ్డి, బచ్చల వీరప్రతాప్ బొగ్గుల సుబ్బారెడ్డి, నల్లబోతుల నాగరాజు, బేపారి జాకీర్ అహ్మమ్మద్, జబిబుల్లా, ఘంటశాల వెంకటేశ్వర్లు, కామిశెట్టి బాబు,కూతుబుద్దీన్ మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు ఇతర మండల గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు,మాజీ సైనికులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు కార్పొరేషన్ చైర్మన్ కె.పార్వతమ్మ ఆఫీస్ నందు79 వ స్వాతంత్ర్య వేడుకలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు కార్పొరేషన్ చైర్మన్ కె.పార్వతమ్మ ఆఫీస్ నందు79 వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ పార్వతమ్మ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా.. ఎందరెందరో త్యాగమూర్తుల త్యాగాల ఫలం ఈరోజు వందల సంవత్సరాల పోరాటాల ఫలితం ఈరోజు ఈ స్వరాజ్యం కలకాలం నిలవాలి.. ఈ త్యాగఫలం భావితరాలకు అందాలి అలా ఈ స్వాతంత్ర్యాన్ని వారసత్వంగా అందించడం మన బాధ్యత.. నేటి తరం బాధ్యత బాధ్యతాయుత పౌరులుగా, రాజకీయాలకి అతీతమైన నిజమైన దేశభక్తితో అందరూ వ్యవహరించాలని, దేశాన్ని అత్యున్నత స్థానంలో నిలపాలని... మనసారా కోరుకుంటూ.. భరతమాతకు వందనం. భారతీయులందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి కె. జనార్ధన్ ఆచారి గారు 37 వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర గారు మరియు 41 వ వార్డు ఇన్చార్జి నాగేశ్వరరావు మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొనడం జరిగింది...



# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణములు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నంద్యాల కల్పనా సెంటర్ వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ పాల్గొనడం జరిగినది. జెండా ఆవిష్కరించి జాతీయగీతం పాడిన అనంతరము పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే ఈ స్వతంత్ర దినోత్సవానికి ఎంతో ప్రాధాన్యత వహించిన పార్టీ, ఎందరో మహానుభావులు చేసిన త్యాగాల ఫలితం అన్నారు. ఆ త్యాగాల విలువలను ప్రతి ఒక్కరు తెలుసుకోని, గౌరవించాలని ఆయన అన్నారు. ఈ యొక్క దేశం కోసం పోరాడిన అమర వీరులలో అందరూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులే ఉండటము, దేశానికి స్వతంత్రం తెచ్చిన అంత గొప్ప పార్టీలో మేము ఉండటము చాలా గర్వంగా ఉంది అని కొనియాడారు.స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ దేశానికి ఎన్నో రకాల వ్యవసాయ ప్రాజెక్టులు అంతరిక్షానికి వెళ్ళగలిగే యుద్ధనౌకలను ప్రపంచ దేశాలతో పోటీపడేటట్టుగా తయారు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ వ్యక్తులుగా మాకు ఎంతో గర్వకారణం గా చెప్పుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సికిందర్ భట్ , జిల్లా ఉపాధ్యక్షులు అబ్రహం, మైనార్టీ సీనియర్ నాయకులు హమీద్ , జిల్లా సెక్రెటరీ రహ్మాన్ , యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ , సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ వెంకటేశ్ ,మురళి తదితర నాయకులు మరియు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# ఉత్తమ పురస్కారం అందుకున్న పాణ్యం సీఐ



**పాణ్యం,ఆగస్టు15, పల్లె వెలుగు:** నంద్యాల జిల్లా పాణ్యం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సీఐ కిరణ్ కుమార్ రెడ్డి ఉత్తమ పోలీస్ సేవ ప్రశంస పత్రం అందుకున్నారు.శుక్రవారం నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖలోని వివిధ భాగాల్లో, పోలీస్ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సీఐ కిరణ్ కుమార్ రెడ్డి రోడ్లు,భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, అదనపు కలెక్టర్ విష? చరణ్,ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంస పత్రం అందుకున్న సీఐ కిరణ్ కుమార్ రెడ్డి,ఏడాదికాలంలో పాణ్యం పోలీస్ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షించే విధంగా సమర్థవంతమైన సేవలను అందించిన సీఐ మెరుగైన సేవలను ప్రభుత్వం గుర్తించి ప్రశంస పత్రం అందించినందుకు సీఐ కిరణ్ కుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఉత్తమ సేవ ప్రశంస పత్రం అందుకున్న సీఐ కి పాణ్యం ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి, గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి,పోలీసు సిబ్బంది,స్థానికులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు అభినందనలు తెలిపారు.

# గడివేముల మండల మహిళా సమైక్య లో 79వ స్వాతంత్ర్యదినోత్సవం..



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా గడివేముల మండలం మహిళా సమైక్య గౌరవ సలహాదారురాలు సుభద్రమ్మ సమైక్య అధ్యక్షురాలు ఎల్లమ్మ,ఏపిఎం జ్యోతి మేడం,విరి సమక్షంలో త్రివర? పథకాన్ని ఎగరవేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఆగస్టు 15 వ తేదీన మనమందరము స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటాము. ఈ ఏడాది మనం79వస్వాతంత్ర్యదినోత్సవవేడుకలు జరుపుకుంటున్నాము. ఆగస్టు 15వ తేదీ ప్రతి భారతీయ పౌరుడికి చాలా ముఖ్యమైన రోజు. ప్రపంచంలో ఎక్కడున్నా. భారతీయులందరూ ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా పండుగలాగా జరుపుకుంటారు. ప్రతి దేశానికి పరుల పాలన లేదా ఆక్రమణ నుండి విముక్తి లభించిన రోజును స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితి. దాదాపు రెండు వందల ఏళ్ల బ్రిటిష్ పాలనలో బానిసత్వాన్ని భారత దేశం చవిచూసింది. 1947వ సంవత్సరం ఆగస్టు 15 వ తేదీన మన దేశం ఈ బానిసత్వం నుండి విముక్తిని పొందింది. అప్పటి నుంచి ఆగస్టు 15వ తేదీన మనము స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నాము అని వరదలపారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య సీసీలు, చెన్నయ్య మహబూబి, ఎన్.చెన్నయ్య, సిఎల్సి.సుబ్బయ్య, వివో ఏలు మహిళలు పాల్గొన్నారు..

# 79వ స్వతంత్ర దినోత్సవం

## జనసేన ఇన్చార్జి అధ్యక్షురాలు రేఖ గౌడ్,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 15** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎమ్మిగనూరు పట్టణ లో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు జనసేన పార్టీ ఆఫీస్ లో నియోజకవర్గం ఇంచార్జ్ అధ్యక్షురాలు రేఖ గౌడ్ ఆధ్వర్యంలో , జాతీయ పతాకం ఎగరవేశారు , ఈ కార్యక్రమంలో ,, నందవరం మండల అధ్యక్షులు ,, ఎల్లప్ప ,,జనసేన నాయకులు ,, చంద్ర ,, అంజి ,, బంగారి ,, ఇరాన్,, అలాగే ఎమ్మిగనూరు జనసేన నాయకులు ,, పవర్ స్టార్ , రాజు, కాసా రవి ప్రకాష్ ,, బజారి తదితరులు పాల్గొన్నారు

# 79వస్వాతంత్రదినోత్సవంరోజున ఎగిరిన త్రివర్ణ పతాకం

**దొర్నిపాడు ఆగస్టు 15 పల్లె వెలుగు పల్లె వెలుగు న్యూస్** ఆగస్టు 15 న 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను యావత్ భారతజాతి జరుపుకుంటున్న సందరాన్నీ పురస్కరించుకొని భారత స్వతంత్ర పోరాటంలో అసువులు బాపిన త్యాగదనులను స్మరించుకుంటూ త్రివర? పతాకాన్ని మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటుగుండుపాపల గ్రామ సచివాలయం నందు సర్పంచి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు గోపవరం కాశీ విశ్వనాధ్ రెడ్డి తదితరులు శుక్రవారం త్రివర? పతాకాన్నిఎగురవేశారు,భారత స్వాతంత్ర పోరాటంలో 1957 నుండి 1947 వరకు ముఖ్యమైన ఘటనలు ఉద్యమాలను కొనియాడుతూ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు, 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారుమాట్లాడుతూ రాష్ట్ర అభివ ృద్ధికొరకుసీఎం చంద్రబాబునాయుడు నిరంతరం క ృషి చేస్తున్నారనిఅన్నారు.సూపర్ సిక్స్ పథకాలు లను 80శాతం అమలు పరిచిన ఘనత ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కె దక్కింది అన్నారు.ఈ రాష్ట్ర మహిళలకు.రాష్ట్రం లో నలు మూలల ప్రయాణించడానికిఉచిత బస్సు ప్ర యాణం. ఈ రోజు నుండి అమలు అవుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు సహకారం తో మన శాసన సభ్యురాలుభూమా అఖిల ప్రియ ఆళ్లగడ్డ అభివ ృద్ధికి నిరంతరం క ృషి చేస్తున్నారని అన్నారు. గుండుపాపల గ్రామాన్ని అభివ ృద్ధిపతంలో నిలపిన ఘనత భూమా అఖిలప్రియకే చెందుతుంది అన్నారు,వైసీపీ నాయకులు పిట్టల దొర మాదిరి మాటలు చెపుతున్నారని వాటిని ప్రజలు విశ్వశించడం లేదనడానికిలేదని నిదర్శనం పులివెందుల, ఒంటిమిట్ట స్థానిక ఎన్నికల విజయాలే సాక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ జె వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ వై రమణటీడీపీ నాయకులు మల్లేశ్వర్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, బుజ్జి, వాసు, రాజశేఖర్ రెడ్డి,రాధాక ృష?, నటరాజ్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# సిపిఐ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు .



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు జాతీయ జెండాను ఎగరవేయడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలిపారు .అనంతరం సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ మొదటి కౌన్సిల్ సమావేశం భూమని శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది . జాతీయ జెండా పతావిష్కరణ కార్యక్రమానికి. పట్టణ కౌన్సిల్ సమావేశమునకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె భాస్కర్, సిపిఐ నాయకులు మురళీధర్ , రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న, సిపిఐ గోస్పాడు మండల కార్యదర్శి హరినాథ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, సిపిఐ ఆత్మకూరు మండల కార్యదర్శి ప్రతాప్ , ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, మహిళా సమాఖ్య పట్టణ కన్వీన ర్ సుశీలమ్మ హాజరైనారు . అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ స్వాతంత్రం రాక మునుపు బ్రిటిష్ వారిపై కార్మిక సమస్యలపై కాకుండా సంపూర? స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించి అజ్ఞాత జీవితాలు గడిపిన నాయకులు కమ్యూనిస్టు పార్టీ నాయకులని గుర్తు చేశారు. స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయినా కూడా పేదలు ఇంకా పేద వాడిగా, ధనికులు ఇంకా ధని కులుగా మారుతున్నారు, తప్ప ఏమీ మార్పు జరగడంలేదని అన్నారు .అదేవిధంగా నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలు అనేకమంది ఉన్నారని అన్నారు . పేదల ఇంటి స్థలం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాటాలు నిర్వహించి నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించేంతవరకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు హుస్సేన్నా, సాల మద్దిలేటి, సరస్వతి, పద్మావతి, చాంద్ భాషా, షఫీ, జాన్, నాగార్జున, సుబ్బరాయుడు, రమేష్, సుభాష్, శశి, రమీజాబీ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





## -జాతీయ జెండాలను ఆవిష్కరించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు..

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎంపీడీవో కార్యాలయంలో మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని,ఎంపీడీవో మహబూబ్ దౌలా,తహసీల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ రమాదేవి,మహానంది దేవస్థానంలో ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి,మహానంది పోలీస్ స్టేషన్లో ఎస్సై రామ్మోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో త్రివర? పతాకాన్ని ఎగుర వేసి జాతీయ వందనం చేశారు.ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి సూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాత ృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు. అదేవిధంగా గాజులపల్లె, మసీదుపురం గ్రామాల్లో జెడ్పీ, ఎంపీపీ పాఠశాలు,సచివాలయాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సర్పంచ్ చంటి, పాఠశాల చైర్మన్ హుస్సేన్ భాష, టిడిపి నేతలు గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, రవి స్వామి, శశికళ కొండారెడ్డి, నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఓ ప్రతాపరెడ్డిలు తదితరులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు.అలాగే గాజులపల్లె గ్రామంలోని క్రీస్తు జ్యోతి, శివరామక ృష? పాఠశాలల్లో పాఠశాల కరస్పాండెంట్లు సిధిన్ సాముయెల్, మల్లేల శ్రీను త్రివర? పతాకాన్ని ఎగుర వేసి జాతీయ వందనం చేశారు.మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు త్రివర? పతాకాన్ని ఎగుర వేశారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు



**పాణ్యం, ఆగస్టు 15, పల్లె వెలుగు:** స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను పాణ్యం పట్టణంతో పాటు మండల పరిధిలో ఉండే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేటు సంస్థలు శు క్రవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నరేంద్రనాథ్ రెడ్డి,ఎంఈఓ ఆఫీస్ నందు ఎంఈఓ లు కోటయ్య,సుబ్రహ్మణ్యం, గ్రామపంచాయతీ నందు ఈవో ఆనందరావు, పోలీస్ స్టేషన్ నందు సీఐ కిరణ్ కుమార్ రెడ్డి,ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపాల్ పి.వి.రామన్, ప్రైవేట్ స్కూల్స్ నందు ప్రైవేట్ యాజమాన్యం, మార్కెట్ యార్డు నందు చైర్మన్ గీత,డైరెక్టర్లు మువ్వెన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు,ప్రజలకు స్వీట్లు పంచారు.స్వాతంత్ర్య రావడానికి అమరులైన పలువురు స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందరరేగా గుర్తు చేసుకుని వారికి ఘన నివాళు లర్పించారు.









# కర్నూలు ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసిన .... కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి దీపికా పాటిల్ ఐపియస్ వారితో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, జెండా వందనం గావించి తదనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజ మూర్తి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు హనుమంతయ్య , ఖాజావళి, వేణుగోపాల రాజు, రంగయ్య, ఎస్పీ వారి సిసి సాకేత్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు రెండు కంప్యూటర్లు ఉచితంగా అందజేసిన చాగలమర్రి వాసి ముల్లా షాకీర్





**చాగలమర్రి న్యూస్. పల్లె వెలుగు** అడ్వాంట సీడ్ కంపెనీ ద్వారా చాగలమర్రి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు రెండు కంప్యూటర్లను చాగలమర్రి సీడ్ ఆర్గనైజర్ ముల్లా షాకీర్ ఆధ్వర్యంలో పాఠశాలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీడ్ కంపెనీ ఆఫీసర్స్ , హెడ్మాస్టర్ జీవయ్య , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్ ముల్లా గౌస్ మొహిద్దిన్ , విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

## అర్జున్ రాయ్ టీజర్ కు చాగలమర్రిలో విశేష స్పందన

**చాగలమర్రి న్యూస్. పల్లె వెలుగు:**చాగలమర్రి పట్టణములో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆగస్టు 15వ తేదీ ఇండిపెండెన్స్ డే సందరరేగా పాఠశాల పూర్వ విద్యార్థులు కలిసి తీసిన షార్ట్ ఫిలిం ను పెద్దల సమక్షంలో ప్రారంభించడం జరిగింది.త్వరలో ఈ షార్ట్ ఫిలిం %ఖవీణ ాూా ాూ=ూ% యూట్యూబ్ ఛానల్ లో రిలీజ్ చేయడం జరుగుతుందన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవయ్య మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరెన్నో మంచి మెసేజ్ రూపంలో చిత్రాలు చిత్రీకరించి ప్రేక్షకుల ముందుకు తీసుకొని వస్తారని ఆశిస్తున్నాను అని తెలియజేశారు.అదే విధంగా టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా మాట్లాడుతూ చాగలమర్రి మండలం కుర్రాళ్లకు ఇటువంటి ట్యాలెంట్ ఉందని గుర్తించలేకున్నాము కానీ ఈ ఒక్క టీజర్ చూసాక కళ్ళు చెదిరాయి అని ఎడిటింగ్ చాలా బాగుందని అన్నారు.టీడీపీ సీనియర్ నాయకుడు పార్లమెంట్ బిసి సంక్షేమ సంఘం స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు మాట్లాడుతూ అర్జున్ రాయ్ టీజర్ చాలా బాగుందని ఇది మంచి కాన్సెప్ట్ తో షార్ట్ ఫిలిం తీస్తున్నారు ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే నష్టాల గురించి చిత్రీకరణ చేస్తున్నారని ఇలానే సమాజంలో మరెన్నో చిత్రాలు మీరు తీసేవి ప్రతి ఒక్కరికి ఉపయోగపడాలని ఆయన తెలిపారు.నాసిర్ పఠాన్ మాట్లాడుతూ అర్జున్ రాయ్ కథ గురించి చెప్పడంతో కట్టుబడి మధార్ వల్లి తక్షణమే స్పందించి తనదైన శైలిలో దర్శకత్వం వహించి ప్రతి ఒక్కరికి ఛాన్స్ ఇస్తూ ఎంతో కష్టపడి తీస్తున్న షార్ట్ ఫిలిం చిత్రమిది అని తెలిపారు.మదార్ వలి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇలానే సపోర్ట్ చేస్తే చాగలమర్రి మండలం లో మరెన్నో చిత్రాలు తీస్తామని హామీ ఇచ్చారు.అదే విధంగా నటుడు జిలానీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అర్జున్ రాయ్ షార్ట్ ఫిలిం టీజర్ ను చూడండి అని చెప్పి అలాగే చేతనైతే ఎంకరేజ్మెంట్ చేయండి డిస్కరేజ్ మాత్రం దయచేసి చేయకండి అని తెలిపారు.శెట్టివీడు షరీఫ్ మాట్లాడుతూ మేము ఎంతో శ్రమించి మంచి మెసేజ్ వచ్చేలా షార్ట్ ఫిలిం తీస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నటీనటులు నాసిర్ పఠాన్ , జిలానీ , కె.యం.డి వలి , షరీఫ్ , ఖలంధర్ , ఖలీల్ , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవయ్య , ఉపాధ్యాయ , ఉపాధయునీలు , విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్.





**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 15** మండల పరిధిలోని పెద్ద హరివాణం గ్రామంలో జాతీయ పతాకావిష్కరణ చేసి జాతీయ గీతాలాపన చేసిన రాష్ట్ర కురుబ కార్పోరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప పెద్ద హరివాణం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉదయం 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహణ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ పతాకావిష్కరణ చేసి జాతీయ గీతాలాపన చేసిన రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ ఉన్నత పాఠశాలలో వివిధ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## బొప్ప సుజాతకు స్మారక ప్రశంసా పత్రం



**నంద్యాల . ఆగస్ట్ 15 . (పల్లె వెలుగు ):**79వ స్వతంత్ర దినోత్సవం సందరరేగా దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులను స్మరిస్తూ విశిష్ట సేవలు అందజేసిన వారికి ప్రశంస పత్రాలు అందజేయడంలో భాగంగా నంద్యాల ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లాలోనే అవయవదానం చేసిన మొట్టమొదటి మహిళ బొప్ప సుజాత సేవలను స్మరిస్తూ జిల్లా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా సుజాత తల్లిదండ్రులకు కమెండేషన్ సర్టిఫికెట్ను అందజేశారు . ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు దస్తగిరి పర్ల నాగేశ్వరరావు ఉస్మాన్ భాష మద్దిలేటి డిఎఫ్ఓ అబ్దుల్ సమీ సుజాత తల్లిదండ్రులు పుల్లమ్మ నాగేంద్ర గౌడ్ సోదరుడు సునీల్ సోదరి విజయ తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా ఏడు మంది జీవితాలలో వెలుగు నింపిన సుజాత అవయవదానానికి సహకరించిన వారి కుటుంబ సభ్యులకు రెడ్ క్రాస్ వారు ధన్యవాదాలు తెలియజేశారు.



# బాల అకాడమీ రవీంద్ర పాఠశాలలో 79వ గణతంత్ర వేడుకలు.



**పల్లె వెలుగు నంద్యాల.** బాల అకాడమి రవీంద్ర హై స్కూల్ నందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బాల అకాడమీ రవీంద్ర హై స్కూల్ కస్పాండెంట్ రవీంద్రనాథ్ సార్ మరియు ప్రిన్సిపల్ మాధవీ లత మరియు ఉపాధ్యాయ బ ృందం విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.ఈ సందరరేగా ప్రిన్సిపల్ మాధవీ లత మరియు కరెస్పాండెంట్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఏడున్నర శతాబ్దాల నుండి ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూ ఎన్నో పరిమితి గల విద్యావేత్తలు స్వావలంనకు బాటలు వేసిన శాస్త్రవేత్తలు అందరూ కలిసి ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరించారు. బాల అకాడమీ రవీంద్ర హైస్కూల్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ాజరైనందుకుగాను చాలా సంతోషంగా ఉందని తెలిపారు. వారు విద్యార్థులతో మమేకమై వారితో ముచ్చటిస్తూ విద్యార్థులలో జాతీయోజ్వలనను నింపి రేకెత్తించారు. స్వతంత్ర దినోత్సవం కులాలు మరియు వర్గాలకు అతీతంగా భారతీయులందరిలో దేశభక్తిని మరియు ఐక్యతను తెస్తుందని ఎంతోమంది ప్రజల త్యాగానికి ప్రత్యేక అని కొనియాడుతూ భారతదేశం తన శక్తి సామర్థ్యాల మేరకు అభివ ృద్ధిని సాధించగలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లాలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అవయవదానం చేసి ఏడు మంది జీవితాలలో వెలుగులు నింపిన మొట్టమొదటి మహిళా బొప్ప సుజాతకు స్మారక ప్రశంసా పత్రం అందజేసిన గౌరవ మంత్రివర్యులు, కలెక్టర్.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్** 79వ స్వతంత్ర దినోత్సవం సందరరేగా దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులను స్మరిస్తూ విశిష్ట సేవలు అందజేసిన వారికి ప్రశంస పత్రాలు అందజేయడంలో భాగంగా నంద్యాల ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లాలోనే అవయవదానం చేసిన మొట్టమొదటి మహిళ బొప్ప సుజాత సేవలను స్మరిస్తూ గౌరవ జిల్లా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గౌరవ జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా , సుజాత తల్లిదండ్రులకు కమెండేషన్ సర్టిఫికెట్ను అందజేశారు . ఈ సందరరేగా ఏడు మంది జీవితాలలో వెలుగు నింపిన సుజాత అవయవదానానికి సహకరించిన వారి కుటుంబ సభ్యులకు రెడ్ క్రాస్ వారు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎందరో వీరుల త్యాగఫలమే మనకు స్వతంత్రం వచ్చింది

## ముువెన్నెల జెండాను ఎగురవేసిన చాగి మల్లికార్జున రెడ్డి. టిడిపి రాష్ట బీసీ నాయకులు, బిఎస్ఎన్ఎల్ టెలికాం అడ్వైజరి కమిటీ నెంబర్.




**ఆదోని అర్బన్ పల్లె వెలుగు ఆగస్టు 15** ఆదోని పట్టణంలో ఎన్ రామయ్య మున్సిపల్ స్కూల్ కు చాగి మల్లికార్జున రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అనంతరం 79 వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ముువ్వెన్నల జెండాను ఆవిష్కరించారు.అనంతరం విద్యార్థులకు ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థి విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు.అనంతరం చాగి మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల ప్రాణ త్యాగాలు ప్రతిఫలమే మనకు స్వతంత్రం వచ్చిందన్నారు. నేటి బాలురలే రేపటి పౌరులని అన్నారు. దాదాపు 200 సంవత్సరాల బ్రిటిష్ వలస పాలనకు చరమగీతం పాడాము. గురువులను తల్లిదండ్రులను ప్రతి ఒక్క విద్యార్థి గౌరవించాలి అన్నారు ప్రజాస్వామ్య సార్వభౌమాధికార దేశంగా సగర్వంగా కొనసాగుతుందన్నారు. ప్రతి ఒక్కరు కూడా దేశ సమగ్రతను కాపాడి దేశ గౌరవాన్ని పెంచాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విన్నపం మేరకు పాఠశాల అభివ ృద్ధికి 20 ట్రిప్పులు ఎర్రమట్టి తోలిస్తానని, తన వంతుగా పాఠశాల అభివ ృద్ధికి క ృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే పాఠశాల అభివ ృద్ధి కొరకు తన వంతుగా అధికారుల సమన్వయం చేసుకొని అవసరమైతే కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుతో మాట్లాడి పాఠశాల కోసం మరిన్ని నిధులు తీసుకొని వస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం సి రంగస్వామి, ఉపాధ్యాయులు విష?,అయ్య రాజు, ఎస్ఎంసిబి చైర్మన్ శ్వేత,కౌన్సిలర్, సోదరుడు గోవిందరాజులు,అక్బర్,స్కూల్ యాజమాన్యం విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 15 :** బండి ఆత్మకూరు మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ గా పనిచేస్తున్న వసుధారెడ్డికి ఉత్తమ ప్రశంసా పత్రంతో ప్రోత్సాహకం లభించింది. 79వ స్వాతంత్ర దినోత్సవ%శీ% సందర్భంగా నంద్యాల జిల్లా కేంద్రంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటసుబ్బయ్య వసుధా రెడ్డికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. మండల కేంద్రంలో ఫీల్డ్ ఆఫీసర్ గా ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నాగరాజుకు కూడా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటసుబ్బయ్య ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## పంచలింగాల గ్రామంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు

### గ్రామ సచివాలయంతో పాటు, పలు ప్రభుత్వ పాఠశాలల్లో జెండాలను ఆవిష్కరించిన ఎం.పి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఎందరో ప్రాణ త్యాగాల ఫలితమే దేశానికి స్వాతంత్రం వచ్చిందని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామంలో సచివాలయం తో పాటు పలు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన జాతీయ జెండాలను ఆవిష్కరించారు...ఈ సందర్భంగా అందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ .. స్వాతంత్రం కోసం పోరాడి ప్రాణాలర్పించిన స్వాతంత్ర సమరయోధులకు నివాళులర్పించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచలింగాల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివ ృద్ధి చేయడంతో పాటు పాఠశాలలను అభివ ృద్ధి చేస్తానన్నారు.. ఈ కార్యక్రమాల్లో గ్రామ టిడిపి నాయకుడు క ృష? యాదవ్, సర్పంచ్ మాధవి, ఉప సర్పంచ్ విష?వర్ధన్ రెడ్డిలతో పాటు సచివాలయం సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## కనువిందు చేసిన ఇంద్రధనుస్సు



**పాణ్యం,ఆగస్టు 15, పల్లె వెలుగు:** సాధారణంగా వర్షం కురిసిన తర్వాత ఇంద్ర ధనుస్సులు ఏర్పడడం సహజమే.కానీ చాలా సార్లు అవి మనకు స్పష్టంగా కనిపించవు. వాతావరణంలోని నీటి బిందువులపై పడిన కాంతి కిరణాలు వక్రీభవనం చెందడం వల్ల ఇంద్ర ధనుస్సులు ఏర్పడతాయి.తాజాగా ఇలాంటి అరుదైన ద ృశ్యం పాణ్యం పట్టణంలో స్థానికులను కట్టిపడేసింది.పాణ్యం పట్టణంలో శుక్రవారం సాయంత్రం 5.45 సమయంలో ఇంద్రధనుస్సు కనువిందు చేసింది.ఆకాశంలో ఇంద్రధనుస్సు సుమారు 20 నిమిషాల పాటు ఉన్న ఇంద్ర ధనుస్సు పట్టణ వాసులకు కనువిందు చేసింది.దింతో యువకులు సెల్ ఫోన్లో ఆ చిత్రాన్ని బందించి సోషల్ మీడియా లో వైరల్ చేశారు.

## మిల్టన్ గ్రామర్ హై స్కూల్ నందు ఘనంగా 79 వ స్వతంత్ర వేడుకలు



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు ఆగస్టు 15...** ఆదోని పట్టణంలోని మిల్టన్ గ్రామర్ హై స్కూల్ నందు 79 వ స్వతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాన్ ఖాన్ అబ్దుల్ గఫార్ గారు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్కూల్ కరస్పండు రమేష్ బాబు గారు మాట్లాడుతూ ఎందరో వీర త్యాగ ఫలితమే మనకు స్వతంత్రం వచ్చిందన్నారు నేటి బాలురలే రేపటి పౌరులు అన్నారు దాదాపు రెండవ సంవత్సరాల బ్రిటిష్ వలస పాలనకు చమర గీతం పాడమన్నారు గురువులను తల్లిదండ్రులను ప్రతి ఒక్క విద్యార్థి గౌరవించాలన్నారు ప్రతి విద్యార్థి కూడా దేశ గౌరవాన్ని పెంచాలన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ నాగరాజు, సీఈవో వెంకటేష్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక వైభవంగా వరలక్ష్మీ వ్రతం

## పేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు అన్నెం నాగ మల్లేశ్వర రెడ్డి





**శిరివెళ్ల (పల్లెవెలుగు ):-** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో నాలుగవ శ్రావణమాస శుక్రవారం శుభ సందర్భంగా వరలక్ష్మి వ్రతం అత్యంత ఆధ్యాత్మిక వైభవంగా జరిగినది. గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల కోదండ రామాలయం స్వామి దేవాలయం లో సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు సామూహిక అక్షరాభ్యాసాలు పేదలకు వస్త్ర దానాలు, విగ్రహాల వితరణ తదితర ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేస్తున్నదని నాగమల్లేశ్వర రెడ్డి పేర్కొన్నారు.లక్ష్మి ఇంట్లోనూ, ఒంట్లోనూ కూడా ప్రవేశించాలిని ఉత్సాహమూ, ఉల్లాసమూ, చైతన్యమూ, ఔదార్యమూ ఇవన్నీ మానసిక లక్ష్మీ గుణాలు అన్నారు.

**ఇంట్లో కలహాలు లేకపోవుట.** పరివారంలో ప్రేమపూర్వక అనుబంధం, సంపదకు కొదవలేకపోవడం, విజయం, సంత ృప్తి ఇవి లక్ష్మీ అనుగ్రహ స్వరూపాలు గా నాగమల్లేశ్వర రెడ్డి వివరించారు. సంస్కారం ద్వారా, వివేకంద్వారా, సత్ప్రవర్తన ద్వారా సవరించుకుంటామో అప్పుడు లభించేదే లక్ష్మి దేవి వరాలను ఇస్తుందన్నారు. ఆ లక్ష్మీదేవి ఆశీస్సులు క ృపా కటాక్షం ఎల్లవేళలా ప్రతి కుటుంబానికి ఉండాలన్న లభించాలన్న సదుద్దేశంతో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ సామూహికవరలక్ష్మి వ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది పేద మహిళలకు దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాగమల్లేశ్వర రెడ్డి చీరలు పంపిణీ చేశారు. అనంతరం వరలక్ష్మీ వ్రతం కల్పించిన శుభసందర్భంగా తీర్థ ప్రసాదములు అందజేశారు.. ఈ కార్యక్రమంలో నాగమల్లేశ్వర్ రెడ్డి దంపతులు మరియు గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు.సూపర్ హిట్ అయ్యాయి.


## ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి జెండా ఊపి బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 15** ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మహిళా అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి పాలన కొనసాగుతుందని, ఇందులో భాగంగానే ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మిగనూరు ఆర్టీసీ బస్టాండ్ లో ఉచిత బస్ పథకాన్ని ఆయన అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం ద్వారా 2.64 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. 5 రకాల (పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, మెట్రో ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్) బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేసేందుకు వెసులుబాటు కల్పించారని పేర్కొన్నారు. ప్రభుత్వం గుర్తింపు కార్డు చూపించి మహిళలు ప్రయాణం చేయవచ్చు అన్నారు. ఆడబిడ్డ గౌరవం పెంచేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు నేడు సూపర్ హిట్ అయ్యాయని, ప్రతి ఆడబిడ్డకు మంచి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు వేస్తుందని తెలిపారు. ప్రజల ఆశీర్వాదం ఉన్నంతవరకు ఈ ప్రభుత్వం ఇలానే కొనసాగుతుందని, ఎవరు ఎన్ని అడ్డంకులు స ృష్టించిన, ఎన్ని దుష్ప్రచారం చేసిన రాష్ట్ర ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు. కూటమి పాలనలో మహిళలకు భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. ఇలాంటి ఉచిత బస్సు పథకాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరోపక్క మహిళలు ఆర్థికంగా ఉండాలని లక్ష్యంతో మహిళా సాధికారత కోసమే డ్వాక్రా, మెప్మా సంఘాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఆర్టీసీ కండక్టర్లుగా మొదటగా తీసుకున్నది మన ప్రభుత్వమేనని గుర్తు చేశారు. పులివెందుల ప్రజలు 30 ఏళ్ల తర్వాత ఓటు హక్కును వినియోగించుకున్నారని, పులివెందులకు నిజమైన స్వతంత్రం వచ్చిందని తెలిపారు. కుటుంబ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ, మరోపక్క రాష్ట్ర అభివ ృద్ధి చేసుకుంటూ పాలన కొనసాగుతుందని ఇలాంటి ప్రభుత్వానికి మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి అధికారులు, పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. టెక్స్ టైల్ పార్క్ సందర్శన ఎమ్మిగనూరు మండల పరిధిలోని నిర్మితమవుతున్న టెక్స్ టైల్ పార్క్ స్థలాన్ని ఉచిత బస్సులో మహిళలకు తీసుకెళ్లి ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నాగాలాండ్ గవర్నర్ కన్నుమూత




నాగాలాండ్ గవర్నర్, బీజేపీ మాజీ ఎంపీ ఎల్. గణేశన్ (80) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన నిన్న సాయంత్రం చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ నెల 8న చెన్నైలోని తన నివాసంలో కుప్పకూలడంతో గణేశన్ తలకు గాయమై ఆసుపత్రిలో చేరినట్లు సమాచారం. వైద్యులు అప్పటి నుంచి ఆయనకు ఐసీయూలో చికిత్స అందించారు. ఆయన అంత్యక్రియలు టీ నగర్‌లోని ఆయన నివాసంలో నేడు (శనివారం) నిర్వహించనున్నారు. గణేశన్ భౌతికకాయాన్ని రాజకీయ నాయకులు, బంధువుల సందర్శనార్థం ఈ రోజు ఉదయం ఆయన నివాసంలో ఉంచనున్నారు. తంజావూరులో 1945 ఫిబ్రవరి 16న జన్మించిన గణేశన్ చిన్న వయసులోనే ఆర్ఎస్ఎస్ భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఆయన తండ్రి, సోదరులకు కూడా ఆర్ఎస్ఎస్‌తో సంబంధాలు ఉండటంతో 1970లో గణేశన్ పూర్తి స్థాయి ప్రచారక్‌గా మారారు. దాదాపు రెండు దశాబ్దాల పాటు మధురై తదితర ప్రాంతాల్లో సంఘ్‌లో సేవలందించి, 1991లో బీజేపీలో చేరి తమిళనాడు పార్టీ శాఖ సంస్థాగత కార్యదర్శిగా సేవలందించారు.

# శ్రీ రాజరాజేశ్వరి స్కూల్ నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..




**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల** గడివేముల మండలం లోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ చేతుల మీదుగా జెండా ఎగురవేయడం జరిగినది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామేశ్వర రావు మాట్లాడుతూ మన దేశ చరిత్రలో ఒక మహత్తరమైన రోజు 1947 ఆగస్టు 15న మన దేశం బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్రం పొందింది. మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సర్దార్ వల్లభాయ్ పటేల్ ,అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం వంటి మహనీయుల త్యాగం వల్లే మనం ఈరోజు స్వేఛ్ఛగాలి పిలుస్తున్నాం. వారు తమ ప్రాణాలను త్యాగం చేసి మన కోసం స్వాతంత్ర్యమును సాధించారు అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల అధినేత రాఘవేంద్రరావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

# స్వాతంత్ర వేడుకల్లో వింత వేడుక

## స్వతంత్ర వేడుకల్లో ప్రోటోకాల్ పాటించని హెడ్మాస్టర్. ప్రధానోపాధ్యాయురాలిని సస్పెండ్ చేయాలి. చిలకలదోన సర్పంచ్ ,ఎంపీటీసీ డిమాండ్.



**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 15** 79 వ స్వాతంత్ర వేడుకల్లో వింత పోకడ, ప్రథమ పౌరురాలు, గ్రామ సర్పంచ్ గుజ్జల నాగమ్మ ను,ఎంపీటీసీ ఆకుల లక్ష్మీ ని కనీస ఆహ్వానం లేకుండా స్వాతంత్ర వేడుకలు జరిపిన చిలకలదోన ఎస్సీ కాలనీ మండల ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.క ృష? వేణి స్వాతంత్ర వేడుకలు జరిపింది. ఇందుకు నిరసనగా గ్రామ సర్పంచ్ మరియు ఎంపీటీసీలు మండిపడ్డారు. వెంటనే ప్రధానోపాధ్యాయురాలని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ ప్రతమ పౌరుడైన సర్పంచ్ ప్రోటోకాల్ ప్రకారం, ఆ గ్రామంలో జరిగే ఏ కార్యక్రమానికైనా కచ్చితంగా ఆహ్వానం ఉంటుంది, కానీ చిలకలదోన ఎస్సి కాలనీ ఎంపీపీ స్కూల్ లో మాత్రం ఈ ప్రోటోకాల్ వర్తించలేదు ఎందుకో మరి సర్పంచ్ అంటే చులకన ఎంపీటీసీ అంటే చులకన లేక భారత రాజ్యాంగంలో పొందుపరిచిన గ్రామ పరిపాలన ఆర్టికల్ అంటే చులకన మరి ఇవి ఏవి పాటించకుండా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్న ప్రధానోపాధ్యా యురాలిని ఏమనాలి. తక్షణమే ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 15** ఆదోని పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, పార్టీ ఇన్‌చార్జ్ వర్యులు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహానుభావుల త్యాగాలు సూర్తిదాయకమని, ప్రతి పౌరుడు దేశ అభివ ృద్ధికి క ృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు,కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని దేశభక్తి నినాదాలు చేశారు.

## మహానంది మండలానికి ఆరు ఉత్తమ సేవ అవార్డులు.





**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలానికి 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆరు ఉత్తమ సేవ అవార్డులు వరించాయి. శుక్రవారం నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డులను అందుకున్నారు. అందులో మహానంది ఎస్సై ఎన్. రామమోహన్ రెడ్డి, మహానంది దేవస్థానం ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకరరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ విద్యాసాగర్, తహశీల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ మణికంఠ, మహానంది అంగన్వాడి కార్యకర్త పి . పుష్పకళ విధుల్లో ఉత్తమ సేవ కనపరిచినందుకు నంద్యాలలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ విష?చరణ్ ల చేతుల మీదుగా అందుకున్నారు. వీరిని పలువురు అభినందనలు తెలిపారు.





# సంత జూటూరులో

## పాఠశాలల ఆవరణ అధ్వాన్నం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 15:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామంలోని పాఠశాల పరిసరాలు అద్వానంగా తయారయ్యాయి. పరిసరాల గురించి గ్రామంలో పట్టించుకునే నాయకులే కరువయ్యారని సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతుంది. గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోపాటు ఆరోగ్య ఉపకేంద్రం, అంగన్వాడి కేంద్రం కూడా అన్ని ఒకే ప్రాంతంలో ఉన్నాయి. చిన్న వర్షం వస్తే చాలు ఈ ప్రాంతమంతా బురదమయంగా మారిపోతోంది. దాదాపు 250 కి పైగా విద్యార్థిని విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలల్లో వర్షం వస్తే చాలు పిల్లల కింద మీద పడి పాఠశాలలకు వెళుతూ ఉన్నారు. మధ్యాహ్నం పూట పిల్లలు అన్నం తినేందుకు కూడా చాలా అవస్థలు పడుతున్నారు. చాలా కాలం నుండి సంత జూటూరు పాఠశాలల పరిసరాల్లో పరిస్థితులు ఇదేవిధంగా ఉన్నప్పటికీ ఎవరూ కూడా పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఆవరణంలో యుద్ధ ప్రాతి పది కన మరమ్మతులు చేయించి విద్యార్థులు అవస్థలు పడకుండా చూడాలని గ్రామస్తులు సైతం విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి..





## రాష్ట్ర మంత్రి టి.జి భరత్ కర్నూలు ఆర్టీసీ బస్టాండులో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన మంత్రి టి.జి భరత్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. కర్నూలు ఆర్టీసీ బస్టాండులో స్త్రీ శక్తి పథకాన్ని మంత్రి టి.జి భరత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆర్.యం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ 9వ నంబర్ ప్లాట్ ఫాం వద్ద బస్సుకు పూజ చేసి టెంకాయకొట్టి స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం జీరో ఫేర్ టికెట్‌ను మహిళలకు అందజేశారు. బస్టాండు నుండి కలెక్టరేట్ వరకు, అక్కడి నుండి తిరిగి మళ్లీ బస్టాండు వరకు బస్సులోనే ప్రయాణించారు. అంతకుముందు ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలుచేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడినప్పటికీ సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు అందిస్తున్నట్లు చెప్పారు. ముందునుండీ చెప్పిన విధంగా ఆగస్టు 15వ తేదీనాడే ఈ ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయొచ్చన్నారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను ఉచితంగా సందర్శించవచ్చన్నారు. దీంతో పాటు ఉద్యోగాలు, ఇతర వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా ఇతర ప్రాంతాలకు ఉచితంగా వెళ్లి అధ్యయనం చేయొచ్చన్నారు. వీటన్నింటినీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా డెవలప్ చేసేందుకు కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో సింగపూర్ దేశంలోని పారిశ్రామికవేత్తలు ఏపీ అంటేనే భయపడిపోయే పరిస్థితి తెచ్చారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమ సింగపూర్ పర్యటన ద్వారా మళ్లీ ఏపీకి సహకరించేలా కృషి చేశామన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకుడు ఇష్టానుసారంగా మాట్లాడటం ఇకనైనా మానుకోవాలని టి.జి భరత్ హితవు పలికారు. లేదంటే భవిష్యత్తులో ఇంతకంటే దారుణంగా పడిపోయే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి సీఎం చంద్రబాబు వయస్సును ఉద్దేశించి మాట్లాడటం బాధాకరమన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు భారీగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. తమ ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించిందన్నారు. జిల్లాలో పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇందుకోసం మొత్తం 270 బస్సులు కేటాయించినట్లు చెప్పారు.

# సూపర్ సిక్స్ పథకం మహిళలకు మహా అద్భుతం





## -ప్రజల కోసం హామీలన్నీ నెరవేరుస్తాం
## -అరాచక పాలన వద్దు
## -చంద్రబాబు పాలన ముద్దు
## శ్రీ శక్తి ఉచిత బస్సు ను పథకాన్ని ప్రారంభించిన ఆదోని నియోజకవర్గం ఇన్చార్జి మీనాక్షి నాయుడు

**ఆదోని రూరల్ పల్లె వెలుగు ఆగస్టు 15** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సూపర్ సిక్స్ పథకాలలో ప్రధానమైన శ్రీ శక్తి పథకం శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి అంగరంగ వైభవంగా ప్రారంభించారు. దీనిలో భాగంగానే ఆదోని నియోజకవర్గం లోని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మీనాక్షి నాయుడు మాట్లాడుతూ పట్టణంలో ఆదోని బస్టాండ్ లో శ్రీ శక్తి ఉచిత ఆర్టీసీ బస్సు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మీనాక్షి నాయుడు, కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో భాగంగా ప్రతిష్టాత్మకంగా మహిళలుగా ఇచ్చిన ఆర్టిసి ఉచిత ప్రయాణాన్ని తూచా తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలు కూటమి ప్రభుత్వం పరిపూర?ం చేస్తుందని ఎలాంటి సందేహం లేదన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే బాధ్యతను ఈ రాష్ట్ర ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు బాధ్యతగా తీసుకున్నారు. రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్రంలోనే 2.62 కోట్లమంది మహిళలు వినియోగించుకుంటున్నారని అన్నారు. ప్రజల కోసం హామీలన్నీ నెరవేరస్తామే తప్పా గత ప్రభుత్వం లాగా ప్రజలును మభ్య పెట్టే విధంగా మోసాలు చేయదన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయన్నారు.

**మహిళల సంక్షేమానికే మా ప్రాధాన్యం** మహిళల కోసం సూపర్ సిక్స్ లో భాగంగా మాట ఇచ్చిన ముఖ్యమంత్రి మడమ తిప్పకుండా మహిళలకు ఈరోజు ఉచిత ప్రయాణ బస్సు ని అంగరంగ వైభవంగా ప్రారంభించడం చాలా సంతోషమని జనసేన పార్టీ నియోజవర్గ ఇన్చార్జి మల్లప్ప పేర్కొన్నారు. ఆడ బిడ్డలకు రాష్ట్ర ప్రజలకు పోటీము ప్రభుత్వం ఒక దిక్సూచిగా రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉంటుందని ఆయన అన్నారు. ఎన్టీఆర్ హయం నుంచి నేటి వరకు అనేక కార్యక్రమాలు మహిళా వర్గం కోసమే కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు పాటు పడుతున్నారని ఆయన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ సమన్యాయంతో జనసేన పార్టీ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రం అభివృద్ధి బాట పట్టిందని ఆయన తెలిపారు. దీనిలో భాగంగానే శ్రీ శక్తి మహిళల ఉచిత బస్సు ప్రయాణాన్ని ఈ సందర్భంగా ప్రారంభించామని ఆయన తెలిపారు.

**మహిళల ఉచిత ప్రయాణంలో లోటు పాట్లు రానివ్వం** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న శ్రీ శక్తి పథకం అమలులో అవాంతరాలు లేకుండా చర్య తీసుకోవాల్సిన బాధ్యత కోటిన ప్రభుత్వంపై ఉందని రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప తెలిపారు. ఉచిత ప్రయాణం మహిళల కోసమే మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. మహిళల ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా సిబ్బంది వ్యవహరించే చూడాలని ఆర్టీసీ అధికారులకు తెలిపారు. శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయని. ఇక ఉద్యోగాలు చేసే మహిళలైతే ఆర్టీసీ బస్సులో రోజువారి ప్రయాణిస్తారు. ఉచిత ప్రయాణం పేద మధ్యతరగతి సామాన్య మహిళలకు ఒక వరం లాంటిదని ఆయన తెలిపారు. ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని రాష్ట్ర ప్రజలు క్రమశిక్షణతో ప్రతి ఒక్కరూ కూడా ఉపయోగించుకోవాలని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒక్కటి నేరవేర్చ బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మీద మా మీద తూచా తప్పకుండా ఉంటుందని ఎవరు కూడా అధైర్య పడద్దని నాయకులుకు ప్రజలకు ఆయన తెలిపారు.

**శ్రీ శక్తి అమలు.. కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం** రాష్ట్రంలో శ్రీ శక్తి అమలు చేసే బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యత తీసుకున్నాడని నియోజవర్గ టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష?మ్మ పేర్కొన్నారు. దీనిలో భాగంగానే శుక్రవారం ఆదోని పట్టణంలో ఆర్టీసీ ప్రాంగణంలో ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేశామన్నారు. బస్సులో ప్రయాణించే ప్రతి పేద మధ్యతరగతి సామాన్య మహిళకు ప్రయాణం ఖర్చు తగ్గించాలని దీని ప్రధాన లక్ష్యం అని పేదల సేవలో కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ముందుంటుందని ఆమె ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాల కోసమే టిడిపి పార్టీ పనిచేస్తుందని తెలిపారు.

ప్రతిష్టాత్మకంగా ప్రతి పథకాన్ని పారదర్శంగా అమలు చేసే బాధ్యత ప్రతి నాయకుడు పై ఉంటుందని కృష?మ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ టిడిపి సీనియర్ నాయకులు రంగస్వామి నాయుడు, టిడిపి రాష్ట్ర బీసీ నాయకులు, బిఎస్ఎన్ఎల్ టెల్ కం అడ్వైజర్ కమిటీ మెంబర్ చాగి మల్లికార్జున రెడ్డీ,కపటి మాజీ సర్పంచ్ మాధవ్, మండగిరి టిడిపి ఇన్చార్జి శ్రీనివాస్ ఆచారి. మైనార్టీ జిల్లా అధ్యక్షులు అప్సర్ భాష. రాష్ట్ర తెలుగు యువత నాయకులు బసాపురం వెంకటేష్. ఇంద్రానగర్ ఐ సి. రామకృష?. నియోజవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముస్తాబైన ఇస్కాన్ అహోబిలం.

**రుద్రవరం.పల్లె వెలుగు:** భగవద్గీతను ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేస్తున్న ఇస్కాన్ (అంతర్జాతీయ కృష? చైతన్య సంఘం) అహోబిలం శ్రీకృష? జన్మాష్టమి వేడుకలకు అట్టహాసంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇస్కాన్ అహోబిలం ప్రాజెక్టు ఇంచార్జ్ చంద్రకేశవ దాస్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆగస్టు 16, శనివారం రోజున ఈ వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ పవిత్ర దినోత్సవం సందర్భంగా ఆలయాన్ని రంగు రంగుల విద్యుద్దీపాలు, పువ్వులతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేశారు. వేడుకలు ఆగస్టు 16న సాయంత్రం 4:00 గంటలకు ప్రత్యేక పూజలతో ప్రారంభమవుతాయి. రాత్రి 6:00 గంటలకు ఇస్కాన్ ఆలయంలోని శ్రీకృష? భగవానుడికి ప్రత్యేక భోజనం నివేదనతో పాటు మహాప్రసాద వితరణ ఉంటుంది. ఈ మహాప్రసాదాన్ని సుమారు 10,000 మందికి పైగా భక్తులకు అందజేయడానికి ఏర్పాట్లు చేశారు. రాత్రి 6:30 గంటలకు ముఖ్య అతిథి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మరియు ఇతర ముఖ్య అతిథుల సమక్షంలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. రాత్రి 6:45 గంటలకు మందిర అధ్యక్షులతో శ్రీకృష? జన్మాష్టమి సందేశం ఉంటుంది.= రాత్రి 7:15 గంటలకు శ్రీకృష? లీలలు, కృష? భక్తి గురించి వివరించే కార్యక్రమాలు జరుగుతాయి. రాత్రి 9:00 గంటలకు ప్రముఖ వైష?వ ఆధ్యాత్మిక వేత్తలచే ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ఉంటాయి. ప్రముఖ హరికథా గాయకుడు కుమార్ సంతోష్ చే ప్రత్యేక భజన కార్యక్రమం ఉంటుంది. రాత్రి 11:00 గంటలకు శ్రీ రాధాదేవికి మహా సంప్రోక్షణ అభిషేకం నిర్వహిస్తారు. 11:30 గంటలకు మహా పవిత్రమైన 108 రకాల నివేదనలు ఉంటాయి. చివరిగా రాత్రి 12:00 గంటలకు శ్రీకృష? జన్మాష్టమి మహోత్సవంతో వేడుకలు పరాకాష్టకు చేరుకుంటాయి.ఈ సందర్భంగా, ఆగస్టు 17న ఆదివారం కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉదయం 10:00 గంటలకు వైష?వ భజన కీర్తనలు, ఉదయం 11:00 గంటలకు శ్రీ ప్రభుపాద అభిషేకం, మరియు ఆధ్యాత్మిక ప్రవచనాలు ఉంటాయి. మధ్యాహ్నం 12:00 గంటలకు మధ్యహ్న మహా హారతి మరియు 56 రకాల భోజన నివేదనలు ఉంటాయి. మధ్యాహ్నం 12:30 గంటలకు శ్రీ ప్రభుపాద పుష్పాంజలి, మధ్యాహ్నం 1:00 గంటలకు సంతోషంగా భోజనాలు ఉంటాయి.ఆగస్టు 16న సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు మరియు ఆగస్టు 17న ఉదయం 6 గంటల నుంచి 12 గంటల వరకు భోజన ప్రసాదాలు అందజేయబడతాయి. సకల భక్తులను ఈ వేడుకలకు ఆహ్వానిస్తూ, భక్తులకు సహకారాన్ని కోరారు.



## 79 వ గణతంత్ర దినోత్సవం బిజెపి మండల నాయకులు దేశాయ్ రాజ్



**నందవరం పల్లె వెలుగు ఆగస్టు 15** నందవరం లో దేశాయ్ నెట్వర్క్ కార్యలయం అవరణలో 79 వ స్వతంత్ర దినోత్సవ సంధర్బంగా జతీయ జండావందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా బిజెపి జిల్లా కార్యదర్శి ఉసేనప్ప హజరయ్యారు. ఈ సందర్బంగా ఉసేనప్ప గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి ఎంతోమంది మహనీయులు ప్రాణత్యాగం చేశారని వారు చేసిన పోరాటాలవలన మనం స్వేఛగా మన దేశంలొ జీవిస్తున్నామని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచు మరియు %బూజ% కాలువ చైర్మన్ రామన్న గౌడు , సినియర్ బిజెపి నాయకులు బి ఎల్ నారాయణ , హలహర్వి భీమన్న , మాచాపురం శ్రీనివాస రెడ్డి నందవరం మండలం బిజెపి అద్యక్షులు రాజశేఖర్ స్వామి మరియు మండలంలోని బిజెపి ముఖ్యనాయకులు, కార్యకర్తలు, దేశాయ్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నాటి అమరుల త్యాగ ఫలితమే నేడు స్వాతంత్ర ఫలాలు.



**జమ్మలమడుగు ఆగస్టు 15 పల్లె వెలుగు** దేశ స్వాతంత్రం కోసం నాడు ఎందరో త్యాగదనుల పోరాట ఫలితమే నేడు స్వాతంత్ర ఫలాలు ప్రతి ఒక్కరు అనుభవించడం జరుగుతుందని నాయకులు కొనియాడారు. 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గండికోట చారిటబుల్ ట్రస్ట్ మరియు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు పూనమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మలమడుగు ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రవీణ్ గారు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వాతంత్రం కోసం తమ జీవితాలను త్యాగం చేసినటువంటి నాయకులను త్యాగమూర్తులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారు చూపిన మార్గంలో వారి త్యాగాల సూర్తితో ప్రతి ఒక్కరం దేశం కోసం దేశ సేవలో భాగస్వాములు అవ్వాలన్నారు. గండికోట చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వై చంద్రశేఖర్ రెడ్డి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల పోరాట ఫలితంగా తమ జీవితాలను దేశం కోసం అంకితం చేసి బ్రిటిష్ సామ్రాజ్యం తో పోరాడి అమరులైన వారి త్యాగ ఫలితమే ప్రతి ఒక్కరం ఈరోజు స్వేఛ వాయువులు పీల్చడం జరుగుతుందన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు దేశ సేవలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని పట్టణంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఆదోనిఅర్బన్ పల్లె వెలుగు ఆగస్టు 15** దేశవ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరుగుతున్న వేళ, ఆదోని పట్టణం దేశభక్తి జెండాలతో కళకళలాడింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీ కార్యాలయాలు దేశభక్తి వాతావరణంలో మునిగిపోయాయి. పట్టణ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉదయం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ జాతీయ జెండా ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయ శేఖరరావు జెండా ఎగురవేయగా విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి జెండా ఆవిష్కరించి ప్రజలకు మిఠాయిలు పంచారు. పట్టణవ్యాప్తంగా విద్యాసంస్థలు, స్వఛ్ఛంద సంస్థలు కూడా వేడుకలు ఘనంగా జరిపాయి. పాఠశాలల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.

## పులివెందుల ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నికలలో ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా నాశనం చేసిన టిడిపి ప్రభుత్వం

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 15** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా ఖుని చేసిన విధానంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుట్టా రేణుక మాట్లాడుతూ, ఎన్నికలను సజావుగా నిర్వహించాల్సిన ఎలక్షన్ కమిషన్, శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు, నిష్పాక్షికంగా వ్యవహరించాల్సిన పోలింగ్ సిబ్బంది అంతా కలిసి అధికార పక్షానికి మద్దతుగా వ్యవహరించారని ఆరోపించారు. పోలింగ్ బూత్‌లలో జరిగిన వెబ్‌కాస్టింగ్, సీసీ ఫుటేజ్ ఇవ్వాలని పదే పదే కోరినా, పట్టించుకోవడం లేదని, ఇది ఎన్నికల్లో జరిగిన అక్రమాల స్థాయిని స్పష్టంగా చూపిస్తుందని పేర్కొన్నారు. న్యూట్రల్ మీడియా ప్రతినిధులను పోలింగ్ గ్రామాల్లోకి అనుమతించకపోవడమే కాకుండా, అధికార పక్షం చేసిన రిగ్గింగ్‌ను ప్రభుత్వ విడుదల చేసిన వీడియోలు, ఫొటోలు స్పష్టంగా రుజువు చేస్తున్నాయని చెప్పారు. పులివెందులలో వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల హేమంతరెడ్డి కి ఓటు వేయనివ్వకపోవడం, అభ్యర్థిని తెల్లవారుజామునే గృహనిర్బంధం చేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్యంపై దాడికి నిదర్శనమని విమర్శించారు. కడప ఎంపీ వై.ఎస్. అవినాష్ రెడ్డి ని కూడా అనారోగ్యం ఉన్నా, చెప్పులు వేసుకునే సమయం కూడా ఇవ్వకుండా, బలవంతంగా ఇంటి నుండి లాక్కెళ్లారని, దీనిపై డీఐజీ కోయ ప్రవీణ్ ఇచ్చిన సమాధానం అత్యంత బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. పులివెందులలో వైయస్సార్ కాంగ్రెస్ నాయకులపై దాడులు, హత్యాయత్నాలు జరిగి కూడా పోలీసులు కేవలం చూశారే తప్ప చర్యలు తీసుకోలేదని, గాయపడిన వారిపైనే కేసులు పెట్టారని విమర్శించారు.ఒంటిమిట్టలో కూడా విపక్ష ప్రచారాన్ని అడ్డుకోవడం, ఏజెంట్లను పోలింగ్ కేంద్రాల్లోకి రానివ్వకపోవడం, అభ్యర్థులకే ఓటు వేయనివ్వకపోవడం వంటి ఘటనలు జరిగినట్లు ఆమె తెలిపారు. మంత్రి రాంప్రసాదరెడ్డి పోలింగ్ నియమావళి ఉల్లంఘిస్తూ అన్ని కేంద్రాలు తిరగడం, ఆయన సమక్షంలోనే వైయస్సార్ కాంగ్రెస్ ఏజెంట్లపై దాడులు జరగడం, పోలీసులు మౌనం వహించడం ప్రజాస్వామ్యానికి నల్ల మచ్చ అని అన్నారు.ఫలితాలను ప్రకటించడంలో హడావిడి చేయడం, హైకోర్టు విచారణకు ముందే వేగంగా కౌంటింగ్ ముగించడం కూడా అనుమానాస్పదమని పేర్కొన్నారు. సీసీ ఫుటేజ్, వెబ్‌కాస్టింగ్ బయట పెట్టడానికి ఎందుకంత భయమని ప్రశ్నించారు.ఈ ఎన్నికల్లో జరిగిన అక్రమాలు, పోలీసు అధికారుల సహకారం, అధికార పక్షం అరాచకాలు అన్నీ రుజువయ్యాయని, అందువల్ల పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికలను వెంటనే రద్దు చేసి, కేంద్ర బలగాల సమక్షంలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు కి ప్రజాబలం ఉంటే, ఈ సవాల్ స్వీకరించి తాజా ఎన్నికలకు రావాలని ఆమె సవాలు విసిరారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం ఎన్నికల సంఘం బాధ్యత అని, ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే ఇది ప్రజాస్వామ్యానికే పెనుముప్పుగా మారుతుందని హెచ్చరించారు.



## ఉత్తమ అవార్డు అందుకున్న రత్నా జ్యోతి



**ఆత్మకూరు ఆగస్టు 15 పల్లె వెలుగు** శ్రీశైలం ప్రాజెక్టు సున్నిపెంట ప్రభుత్వాసుపత్రిలో స్టాఫ్ నర్స్ గా పనిచేస్తున్న రత్నా జ్యోతి ఉత్తమ అవార్డు అందుకోవడం జరిగింది. 79వ స్వాతంత్ర దినోత్సవ సందరరేగా శుక్రవారం నాడు నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉత్తమ అవార్డులు కలెక్టర్ అందజేయడం జరిగింది. ఉత్తమ అవార్డు అందుకున్న వారిలో రత్న జ్యోతి ఉన్నారు. ఉత్తమ అవార్డును అందుకున్న రత్నజ్యోతి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా అవార్డును అందజేసిన జిల్లా కలెక్టర్కు క ృతజ్ఞతలు తెలియజేశారు. ప్రాజెక్టు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఈమె పనితీరును బట్టి ఉత్తమ అవార్డు ఈమెకు ఎంపిక చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఉత్తమ అవార్డు రత్నజ్యోతికి అందజేయడం జరిగింది.

## కొలిమిగుండ్లలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట స్వాతంత్ర దినోత్సవ జండా ఆవిష్కరణ



**కొలిమిగుండ్ల (పల్లె వెలుగు) న్యూస్:-** రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి స్వాతంత్ర దినోత్సవ సందరరేగా జెండాను ఘనంగా ఆవిష్కరించడం జరిగినది. అదేవిధంగా కొలిమిగుండ్లలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట 79వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలను తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు జెండాను ఆవిష్కరించడం జరిగినది. వివరాల్లోకి వెళితే కొలిమిగుండ్ల మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ సందరరేగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట స్వాతంత్ర జెండాను ఎగురవేయడం జరిగినది. ఈ సందరరేగా మూలేరామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మనం ఈ స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామంటే మనకు స్వాతంత్రం తేవడం కోసం ఎందరో మహానుభావులు వారి ప్రాణాలను త్యాగం చేసి స్వాతంత్రం కోసం పోరాడారు. మనం కూడా వారి అడుగుజాడలలోనే దేశం కోసం మనం కూడా సేవలు చేయడం మర్చిపోవద్దు అని మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి స్వాతంత్రం కోసం పోరాడి అమరులైన అమరవీరులను గుర్తుకు తెచ్చుకొని ఒక నిమిషం పాటు మౌనం పట్టించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, గోపాల్, చెన్నారెడ్డి, రాముడు, శీను, వెంకటయ్య తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మొదలగువారు పాల్గొనడం జరిగినది.

## స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్న పోలీసు సిబ్బంది

### ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



**కొలిమిగుండ్ల పల్లెవెలుగు ఆగస్టు 15:-** కొలిమిగుండ్ల మండలంలోని పోలీస్ స్టేషన్లో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందరరేగా ప్రభుత్వ కార్యాలయాలు పోలీస్ స్టేషన్లు అన్ని పాఠశాలల్లో స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి మువ్వన్నెల జెండా ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ సందరరేగా పలువురు అధికారులు మాట్లాడుతూ 200 సంవత్సరాల బ్రిటిష్ వారి బానిసత్వం నుండి విముక్తికై ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితం మన భారతదేశ స్వాతంత్రం నాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగమూర్తులను స్మరిస్తూ ప్రతి ఒక్కరు క ృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో స్టేషన్ సీఐ మద్దినేని రమేష్ బాబు తో సహా పోలీస్ సిబ్బంది మొత్తం పాల్గొనడం కావడం జరిగింది.

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు



**సి.బెళగల్ పల్లె వెలుగు ఆగస్టు 15** 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ప్రభుత్వ కార్యాలయాలు పోలీస్ స్టేషన్ ప్రైవేట్ పాఠశాలలో శుక్రవారం సి.బెళగల్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బొంతల మునెప్ప డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి మండల పరిపాలన అధికారి శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు అలాగే పోలీస్ స్టేషన్ లో ఎస్సై పరమేష్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు

**50 మీటర్ల జెండాతో ఆకట్టుకున్న విద్యార్థుల ర్యాలీ** 50 మీటర్ల జాతీయ జెండాతో సి బెలగల్ మండలంలోని అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు స్థానిక అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుండి బస్టాండ్ కూడలి వరకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నన్నుభాష మండల కన్వీనర్ చంద్రశేఖర్ ఎస్సై పరమేష్ నాయక్ చిన్న తిమ్మప్ప ఎంపీటీసీ ఈరన్న గౌడ్ పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



**సి బెలగల్ పల్లె వెలుగు ఆగస్టు 15** స్వాతంత్ర సమరంలో ఎందరో వీరులు యోధులు నేలతల్లి రుణంతీర్చుకోవడానికి తమప్రాణాలనుఅర్పించారు. ఆమహనీయుల ఆశయాలను త్యాగాలను సూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సిబెలగల్ తాసిల్దార్ వెంకటలక్ష్మి పేర్కొన్నారు శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ సందరరేగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు తర్వాత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను తమ సిబ్బందితో కలిసి ఘనంగా జరుపుకున్నారు ఈ సందరరేగా తాసిల్దార్ వెంకటలక్ష్మి మాట్లాడుతూమన ముఖ్యంగా మన రాయలసీమలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి మరియు వల్లభాయ్ పటేల్ సుభాష్ చంద్రబోస్ ఇలా ఎందరో ప్రాణ త్యాగాలను అర్పించి బ్రిటిష్ వాళ్లతో పోరాడి మనకు స్వాతంత్రం తెచ్చిపెట్టారుకాబట్టి కనీసం ఇటువంటివాళ్ల సూార్తితో వాళ్లని ఆదర్శంగా తీసుకోవాలన్నారు కొన్ని వచ్చినాగానిస్వతంత్రంలేకఇబ్బందిపడుతున్నారు.మరి మనిషికి తిండికంటే కూడా స్వేఛే అవసరమని అటువంటి స్వేఛేమనకు సంపాదించి పెట్టినారు కాబట్టి వాళ్లను గుర్తు చేసుకుంటూ ఒక సమగ్రతతో యూనిట్ గా ఉండాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటలక్ష్మి డిప్యూటీ తాసిల్దార్ పురుషోత్తముడు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## ఉత్తమ సేవా వార్డ్ అందుకున్న విఆర్ఓ బి. నరసింహ



**రుద్రవరం పల్లె వెలుగు :** మండల కేంద్రం సచివాలయం 2లో విఆర్ఓ గా విధులు నిర్వహిస్తున్న బి. నరసింహ ప్రతిభ కు ఉత్తమ సేవ అవార్డు లభించింది. ఈ అవార్డును ఆగస్ట్ 15 స్వాతంత్ర దినోత్సవం సందరరేగా జిల్లా కలెక్టర్ మరియు మంత్రి బి సి జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది .రుద్రవరం సచివాలయం 2 విఆర్ఓ నరసింహ మాట్లాడుతూ నేను చేసిన విధులను గుర్తించి నాకు ఈ అవార్డు రావడం చాలా సంతోషమని వ్యక్తం చేశారు నాకు సహకరించిన తోటి ఉద్యోగస్తులకు ధన్యవాదములు తెలుపుతున్నాను అన్నారు.

## గుండంపాడు గ్రామ పాఠశాలలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు:

### టిడిపి జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు మెట్ల భాస్కర్:



**శిరివెళ్ళ : పల్లె వెలుగు** -మండలం పరిధిలోని గుండంపాడు గ్రామంలో పాఠశాల ఆవరణంలో79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు స్కూలు యాజమాన్యం టిడిపి జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షు లు మెట్ల భాస్కర్ ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు.ఈ సందరరేగా జెండా ఆవిష్కర ణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎందరో మహాను భావు లు చేసిన త్యాగ ఫలితమే ఈనాడు జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవ కార్యక్ర మాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో పాల్గొనడం చాలా సంతోషంగాఉందని ,మిత్రులకు శ్రేయోభిలాషులకు 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్, గ్రామ నాయకులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తెల్లదొరల ఉక్కు సంకెళ్లు బద్దలైన శుభదినం: ఈఓ అశ్వని కుమార్:



**శిరివెళ్ళ : పల్లె వెలుగు-** ఆగస్టు 15 : మండల కేంద్రంలోని సిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీలో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తిని ప్రభోదించే ఉపన్యాసాలతో ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఈవో అశ్విని కుమార్ అధ్యక్షతన జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర మరియు ఇతర ప్రముఖులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా ఈవో అశ్విని కుమార్ మాట్లాడుతూ 1947 ఆగస్టు పదిహేనున భారతదేశం వందల ఏళ్ళ బానిసత్వాన్నుంచి విడుదలయిందన్నారు. దానికి గుర్తుగా, స్వాతంత్ర్యానంతర ప్రభుత్వం ఆగస్టు 15 భారత స్వాతంత్ర్య దినోత్సవంగా, జాతీయ శెలవు దినంగా ప్రకటించి అమలు చేస్తోన్న శుభదినం అని ఈఓ అశ్వని కుమార్ పేర్కొన్నారు. భారతదేశాన్ని బ్రిటీష్ వారు క్రమక్రమంగా ఆక్రమించుకుంటూ 18వ శతాబ్ది చివరకు దేశంలోని చాలా భాగాన్ని తమ పరిపాలన క్రిందకు, కొన్ని రాజ్యాలను తమ ప్రభావం క్రిందకు తీసుకువచ్చారనీ తెలిపారు.19వ శతాబ్ది తొలినాటికి వారి ఆధిపత్యం పూర్తిగా స్థిరపడిపోయిందనీ 1858 వరకూ భారత దేశ సార్వభౌమునిగా మొఘల్ పరిపాలకులే ఉన్నా 19వ శతాబ్ది తొలినాళ్ళ నుంచే ఆయన గౌరవాన్ని తగ్గిస్తూ వచ్చారనీ ఈఓ సూచించారు.1857లో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం జరిగి భారత సిపాయిలు, రాజులు అందులో ఓడిపోయాకా 1858లో బ్రిటీష్ రాణి భారత సామ్రాజ్యధినేత్రి అయ్యాకా దేశం బ్రిటీష్ పాలన కిందకి వచ్చిందనీ అన్నారు. బ్రిటీష్ పరిపాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు జరిగిన అనేకమైన పోరాటాల్లో ఎందరో దేశభక్తులు పాల్గొనీ సమిధలుగా మారి అమరులయ్యారని వారి త్యాగాలను కొనియాడారు..భరతమాత ముద్దుబిడ్డలు చేసిన అలుపెరగని స్వాతంత్ర్య పోరాటాల ప్రతిఫలంగాబ్రిటీష్ ఇండియా ఆఖరు గవర్నర్ జనరల్ మౌంట్ బాటన్ 1947 ఆగస్టు 15న జరగాలని నిర?యించారనీ ఈఓ అశ్వని కుమార్ వివరించారు.మొదటి స్వాతంత్ర్య దినోత్సవం నాడు రాత్రి సమయంలో నెహ్రూ మాట్లాడిన మాటలను ఈఓ వివరించారు.అనేక సంవత్సరాల క్రితమే మన భవితవ్యం గురించిన గమ్యస్థానాన్ని చేరుకొని తీరాలని మనం నిర?యించాం. మన ఈ నిర?యాన్ని పూర్తిగా, కూలంకషంగా సాధించే సమయం యిప్పుడు ఆసన్నమయింది.అర్థరాత్రి పన్నెండు గంటలు కొట్టగానే, ప్రపంచమంతా నిద్రాదేవి ఒడిలో పారవశ్యం చెందివున్న సమయాన, భారతదేశం, పునరుజ్జీవనంతో, స్వేఛగా స్వతంత్రదేశంగా ఆవిరవిస్తుంది జోహార్ లాల్ నెహ్రూ మాట్లాడిన మాటలను నీవు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మండల వ్యవసాయ శాఖ - కార్యాలయంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవం: ఏవో.సుధాకర్:



**శిరివెళ్ళ : పల్లె వెలుగు-**మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ కార్యాల యం నందు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వ్యవసాయ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందరరేగా ఆగస్టు 15వ తేదీన జెండాను ఆవిష్కరిం చారు. సందరరేగా ఆయన మాట్లాడుతూ మన దేశం కోసం ఎంతోమంది పోరాటం చేశారు. ప్రాణాలను కోల్పోయా రన్నారు . ఆ పోరాటాల వల్ల ఆ త్యాగాల ఫలితమే ఈరోజు స్వాతంత్ర దినోత్సవ వేడు కలను జరుపుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మరియు ఇతర వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా 79వ స్వాతంత్ర వేడుకలు:

### టిడిపి సీనియర్ మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప: (రాయల్)




**శిరివెళ్ళ: పల్లె వెలుగు-** స్థానిక మండల పరిధిలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శు క్రవారం 15వ తేదీన ఆదర్శ పాఠశాల లో టిడిపి లీడర్ మాజీ జెడ్పిటిసి యామగురప్ప ముఖ్యఅతి థిగా పాల్గొన్నారు. ఈ సంద రరేగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఇష్రాత్ బేగం ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాంధీజీ చిత్రపటా నికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందరరేగా మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప మాట్లాడుతూ స్కూలు అభివ ృద్ధికి క ృషి చేస్తానని, స్కూల్ కి అప్రోచ్ రోడ్డు వేయడానికి ప్రయత్నిస్తానని, ఈ సంవత్సరం లో పదో తరగతి లో ఫస్ట్, సెకండ్ ర్యాంక్ సాధించిన ఇద్దరు విద్యార్థులకు వెండి పతకం బహుకరిస్తారని, ఇంటర్ విద్యార్థులకు కూడా వెండి పథకం బహుకరిస్తారని పిల్లలతో వాగ్దానం చేశారు. అందరూ విద్యార్థులు స్వాతంత్ర దేశం యొక్క స్వాతంత్రాన్ని కాపాడుకోవాలి అని ఉపన్యాసించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు మాజీ ఎంపీటీసీ బాలచంద్రుడు,సల్ల గోపాల్ ఉపాధ్యాయులు,ఉపాధ్యయు నులు విద్యార్థి, విద్యార్థినులు తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరం మండలంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



**రుద్రవరం.పల్లె వెలుగు :** రుద్రవరం మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శు క్రవారం ఘనంగా జరిగాయి. దేశ స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రతి ప్రభుత్వ కార్యాలయం, పాఠశాల, మరియు గ్రామ పంచాయతీలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ ఉత్సవాల్లో ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ భూపాల్ రెడ్డి జెండా ఎగరవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మల్లికార్జునరావు పతాకావిష్కరణ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మబ్బు బాలస్వామి జెండా ఎగురవేశారు.అటవీ శాఖ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ముత్తుజ వలి జెండాను ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బైరి విజయలక్ష్మి జెండా ఎగరవేశారు. విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి వీర రాఘవయ్య పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ రాజశేఖర్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందరరేగా, స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టిన మహనీయుల త్యాగాలను పలువురు వక్తలు స్మరించుకున్నారు. మహాత్మా గాంధీ శాంతియుత అహింసా మార్గం, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి వీరుల సాహసోపేత పోరాటాలు మన దేశానికి స్వేఛను తెచ్చిపెట్టాయని గుర్తు చేశారు. క్విట్ ఇండియా ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం వంటి చారిత్రక ఘట్టాలు, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన లక్షలాది మంది సామాన్యుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఈ స్వాతంత్ర్య సూార్తిని అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని, దేశ పురోగతి కోసం క ృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, మన దేశ గొప్ప చరిత్రను, మహోజ్వల భవిష్యత్తును గుర్తు చేసే పవిత్రమైన సందరమేని వారు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమాలలో ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు, సర్పంచులు, రాజకీయ నాయకులు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంట పొలాల్లో 79 వ స్వతంత్ర వేడుకలు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 15** పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ “వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి” మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, %జ%. బెళగల్ మండలంలోని బురందొడ్డి, మారందొడ్డి గ్రామాలలో ఆయన “ రైతు అవగాహన సదస్సు” ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . “వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి” వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా “యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%- 22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. “వినూత్న ఆగ్రో టెకఎల్.ఎల్.పి.” సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై “రైతు అవగాహన సదస్సు “ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన జిఎం శశిధర్ జిఎం శ్రీనివాస రెడ్డి,మరియు %ూావీ% లింగన్న, %వీణా% రామనాయుడు,సోమన్న, %ఖీూ% శేఖర్ %ఖ% కిరణ్ కుమార్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొంది ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్ మూర్తుజావలి.



**రుద్రవరం.పల్లె వెలుగు :** రుద్రవరం లోని అటవీ క్షేత్రాధికారి కార్యాలయంలో పదోన్నతి పొంది నేడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టినట్లు ఎస్ మూర్తుజావలి తెలిపారు. ఈ సందరరేగా శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ 2023 వ సంవత్సరం రుద్రవరం రేంజ్ అహోబిలం సెక్షన్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా జాయిన్ అవ్వడం జరిగిందన్నారు. అనంతరం జులై నెలలో రుద్రవరం రేంజ్ లో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీపతి నాయుడు అనంతపురం బదిలీపై వెళ్లగా ఉన్నతాధికారులు ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ గా బాధ్యతలు ఇవ్వడం జరిగినదన్నారు. తదుపరి ఆగస్టు నెల 4 వ తేదీన సంబంధిత ఉన్నతాధికారులు పదోన్నతి పొందినట్లు ఉత్తర్వులు జారీ చేయడం వలన ఆగస్టు 15 వ తేదీ రుద్రవరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టామని ఆయన అన్నారు. ఇందులో భాగంగా అటవీ సంరక్షణ కు సంబంధించి సిబ్బందికి అన్నివేళలా తోడు ఉండి అటవీ సంపదను కాపాడుతానని ఈ సందరరేగా రేంజర్ ముర్తుజావలి తెలిపారు.

## స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్న పోలీసు సిబ్బంది ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



**రాయదుర్గం పల్లెవెలుగు ఆగస్టు 15:-** రాయదుర్గం తాలూకాలోని అన్ని మండలాల్లో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందరరేగా ప్రభుత్వ కార్యాలయాలు పోలీస్ స్టేషన్లు అన్ని పాఠశాలల్లో స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి మువ్వన్నెల జెండా ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ సందరరేగా పలువురు అధికారులు మాట్లాడుతూ 200 సంవత్సరాల బ్రిటిష్ వారి బానిసత్వం నుండి విముక్తికై ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితం మన భారతదేశ స్వాతంత్రం నాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగమూర్తులను స్మరిస్తూ ప్రతి ఒక్కరు క ృషి చేయాలని వారు అన్నారు

## ఉత్తమ సేవా వార్డ్ అందుకున్న ఆదోని జైలు వార్డెన్ నరసప్ప



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు ఆగస్టు 15** ఆదోని సబ్ జైల్లో విధులు వార్డెన్ నిర్వహిస్తున్న నరసప్పకు ప్రతిభ కు ఉత్తమ సేవ అవార్డు లభించింది ఈ అవార్డును జిల్లా కలెక్టర్, మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది .ఆదోని జైలు వార్డెన్ నరసప్ప మాట్లాడుతూ నాకు నేను చేసిన విధులను గుర్తించి నాకు ఈ అవార్డు రావడం చాలా సంతోషమని వ్యక్తం చేశారు నాకు సహకరించిన తోటి ఉద్యోగస్తులకు ధన్యవాదములు తెలుపుతున్నాను అన్నారు

# టీడీపీ ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి పై వైసీపీ నేతలు ఫైర్..!





**- అసత్య ఆరోపణలు, రెచ్చగొట్టే మాటలు మానుకోండి ...**

**- టీటీడీ టికెట్లు అమ్ముకున్నట్లు రుజువు చేయగలరా - సవాల్...**

**- డబ్బుల కోసం పదవులు అమ్ముకున్నది నువ్వు కాదా - ఫైర్...**

**- టీడీపీ ఇంచార్జ్ గా ఉరుకుంద ఈరన్న దేవాలయం 20ఎకరాల ట్రస్ట్ భూమిని కబ్జాకు ప్రయత్నిచడం నిజం కాదా అని ప్రశ్న..**

( పల్లె వెలుగు న్యూస్ ) ప్రతినిధి / పెద్దకడుబూరు మండలం ఆగస్టు 15 :- టిడిపి నేతలు నిర్వహించిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడిన మాటలకు, వైసిపి మండల నేతలు ఫైర్ గా రికౌంటర్ ఇచ్చారు. శుక్రవారం పత్రిక ప్రకటనలో సర్పంచ్ రామాంజినేయులు, వైసీపీ నేతలు పూజారి ఈరన్న, ముక్కరన్న లు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వంలో రైతులకు అండగా "రైతు భరోసా" పథకం ప్రారంభించారని, ఈ పథకాన్నే పేరు మార్చి "అన్నదాత సుఖీభవ" గా కూటమి ప్రభుత్వం ఇస్తుందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఈ పథకంను గత ఎడాది ఎగ్గొట్టి, ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ మొదట్లో ఇవ్వాల్సిన ఈ పథకం డబ్బులను, ఇప్పుడు కేవలం 7వేలు మాత్రమే ఇచ్చి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉందని విజయోత్సవ సభలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు మండలంలో చాలామందికి రాలేదని, రాకపోవడానికి గల కారణాలు తెలుసుకొని సంబంధిత అధికారులతో టిడిపి నేతలు మాట్లాడి వారికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇవన్నీ పట్టనట్టుగా టిడిపి నేతలు ఇంచార్జ్ నిర్వహించిన కార్యక్రమాలలో వైసిపి నేతలపై అసత్య ఆరోపణలు, రెచ్చగొట్టే మాటలు, వైసిపి నాయకులను మండలంలో తిరగకుండా చేస్తాం అంటూ మాట్లాడడం సిగ్గుచేటుగా ఉందన్నారు. టీటీడీ దేవస్థానం టికెట్లు వైసీపీ నేతలు అమ్ముకున్నారని రాఘవేందర్ రెడ్డి చెప్పిన మాటలకు, టీటీడీ టికెట్లు అమ్ముకున్నట్లు మీ దగ్గర ఏవైనా ఆధారాలు ఉంటే ప్రజలకు చూపించాలని టీడీపీ ఇంచార్జిపై ఫైర్ అయ్యారు. వైసీపీ ప్రభుత్వంలో టీటీడీ మెంబర్ గా ఉన్న సీతారామిరెడ్డి పదవి కాలంలో, ఉచితంగా చాలామంది భక్తులకు టీటీడీ దేవస్థానంలో దర్శనం కల్పించారన్నారు. అంతేకాదు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి భర్త గౌరు వెంకటరెడ్డి అడిగితే ఆయనకు కూడా టీటీడీలో దర్శనం భాగ్యం కల్పించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో రాంపురం రెడ్డి సోదరులపై ప్రజలకు ఉన్న అభిమానం చూసి ఓర్వలేక, రాఘవేంద్ర రెడ్డి ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. 2014 ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి తిక్కారెడ్డి కి ద్రోహం చేసి ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి దగ్గరకు చేరి డబ్బులు ఆశించిన చరిత్ర నీది కాదా, 2019లో మీ నాన్న రామ్ రెడ్డి కి కేడీసీసీ కర్నూల్ బ్యాంకు చైర్మన్ పదవి వచ్చినప్పుడు లక్షల్లో పర్సంటేజిలు తీసుకొని ఇల్లు కట్టుకున్న మాట ఇది నిజం కాదా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం వచ్చినప్పటి నుండి గ్రామాల్లో ఉన్న రేషన్ డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లకు, నామినేటెడ్ పోస్టులకు మీకే ఇప్పిస్తానని వారితో ఎన్ని లక్షలు లంచాలు తీసుకున్నావో మి పార్టీ కార్యకర్తలే బయటకు చెబుతున్నారని హితవు చేశారు. మరోమాట ఉరుకుంద ఈరన్న దేవాలయానికి సంబంధించిన 20 ఎకరాల ట్రస్టు భూమిని ఆక్రమించుకోవడానికి అక్కడి ఈవో విజయరాజు ను బెదిరించి రాఘవేంద్ర రెడ్డి కబ్జాకు ప్రయత్నిచడం నిజం కాదా అని ప్రశ్నించారు. మాట వినలేదని ఈవోను బదిలీ చేయడం జరగలేదా అని ప్రశ్నించారు. ఈ నియోజకవర్గంలో శాంతిభద్రతలు కాపాడాలంటే రాంపురం రెడ్డి సోదరులతోనే సాధ్యమవుతుందని, అందుకే ప్రజలు కూడా వారిని ఆశీర్వదించి అండగా ఉన్నారని పేర్కొన్నారు. అసత్య ఆరోపణలు మానుకొని మండలం చుట్టు పక్కల గుంతల మయంగా మారిన ప్రధాన రహదారులకు మోక్షం కల్పించాలని, గ్రామాల అభివ ృద్ధికి, ప్రజల సంక్షేమనికి క ృషి చేయాలనీ టిడిపి నేతలకు వైసీపీ నేతలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు దొడ్డిమేకల సర్పంచ్ చంద్రశేఖర్, ఆర్లప్ప, జాము ముకయ్య, జాము వీరేష్, కామయ్య, అంజినయ్య, అల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో భక్తుల రద్దీ




మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో నాలుగవ శ్రావణ శుక్రవారం సందరరేగా భక్తుల రద్దీతో సందడి నెలకొంది.రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులే కాక, పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో మహానందికి తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో కోనేరులో పుణ్య స్థానాలు ఆచరించి, శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలునిర్వహించుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తుల రద్దీతో సందడి నెలకొంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి, అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.స్వామి అమ్మవార్ల దర్శనార్థం భక్తులు బారులు తీరారు.అనంతరం వినాయక, గరుడనంది,కోదండ రామాలయం ఆలయాలను సందర్శించి, పూజలు నిర్వహించుకున్నారు.తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు స్వామి అమ్మవార్ల దర్శనం, నిర్విరామంగా కొనసాగింది.

# బస్సు కండెక్టర్ అవతారమెత్తిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**మెడలో టికెట్ మిషన్ ను వేసుకొని జీరో టికెట్లు కొట్టి మహిళలకు అందజేసిన ఎంపీ**

**ఆలూరు లో మహిళలకు బస్సు ఉచిత ప్రయాణం స్త్రీ శక్తిని ప్రారంభించిన ఎంపీ**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు బస్సు కండెక్టర్ అవతారమెత్తారు... ఆలూరు లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం స్త్రీ శక్తిని ప్రారంభించిన ఆయన, మేడలో టికెట్ మిషన్ ను వేసుకొని స్వయంగా జీరో టికెట్లను కొట్టి మహిళలకు అందించారు... అనంతరం మహిళల తో కలిసి బస్సులో ప్రయాణించారు.. ఈ సందర్బంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ గత వైసీపీ ఐదేళ్ళ పాలన అందాకారంలో నడిచిందని, గత ముఖ్యమంత్రి కేంద్ర నుంచే అందే అనేక పథకాలకు తూట్లు పొడిచారన్నారు.. కూటమి ప్రభుత్వం కేంద్ర పథకాలతో పాటు రాష్ట్రంలో అనేక పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివ ృద్ధి పరుస్తుందన్నారు.. మహిళల సంక్షేమనికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందనన్నారు... మహిళలను ఆర్థికంగా అభివ ృద్ధి చేసేందుకు దీపం పథకంతో పాటు, స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తుందని ఎంపీ తెలిపారు.. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, టిడిపి నాయకులు వీరభద్ర గౌడ్, వైకుంఠం జ్యోతి తో పాటు బిజెపి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# పెద్దకడుబూరు మండలంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవం..






**- సగర్వంగా ఎగిరిని మువ్వన్నెల జాతీయ జండా...**

**- అమరవీరు త్యాగఫలమే స్వాతంత్ర్యం, అమరవీరులకు జోహార్లు...**

**- అమరవీరుల అడుగుజాడల్లో మనమందరం నడవాలి...**

( పల్లె వెలుగు న్యూస్) ప్రతినిధి / పెద్దకడుబూరు మండలం ఆగస్టు 15 :- ఎందరో మహానుభావుల త్యాగఫలమే మన ఈ స్వాతంత్ర్యమని ఎంపీపీ శ్రీవిద్య అన్నారు. శుక్రవారం పెద్దకడుబూరు మండలంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం,పోలీస్ స్టేషన్, మెయిన్ స్కూల్, జడ్పీ స్కూల్, మోడల్ స్కూల్, కస్తూరిభా గాంధీ పాఠశాల మరియు వివిధ కార్యాలయలలో జాతీయ జండా ఎగురావేశారు... ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రాజకీయ నేతలు మాట్లాడుతూ ఈరోజు ఆగస్టు 15న దేశవ్యాప్తంగా త్రివర? పతాకాన్ని ఎగురవేసి సంబురాలు చేసుకోవడం గర్వంగా ఉందన్నారు. త్రివర? పతకాన్ని ఆవిష్కరించి, స్వతంత్ర సమర యోధుల త్యాగాలను గుర్తు చేశారు. అమరవీరు త్యాగఫలమే స్వాతంత్ర్యం, అమరవీరులకు జోహార్లు తెలిపారు. అమరవీరుల అడుగుజాడల్లో మనమందరం నడవాలని సూచించారు. అమరవీరుల చిత్రపటాలకు పూలు వేసి నమస్కరించుకున్నారు... సర్పంచ్ రామాంజనేయులు, జడ్పీ హైస్కూలు నందు పెద్దకడుబూరు మండల ప్రజా ప్రతినిధులు వైస్సార్సీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, ఎంపీపీ శ్రీ విద్యా, టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతనిది నరవ రామాకాంత్ రెడ్డి, నరవ శశిరేఖ, బాపురం చంద్రశేఖర్ రెడ్డి, విజేందర్ రెడ్డి మరియు తదితరులు జండా ఎగుర వేశారు. అమరవీరుల త్యాగాలను విద్యార్థులకు వివరించారు, విద్యార్థులందరూ కూడా స్వతంత్ర సమర యోధులను స్ఫూర్తిగా తీసుకొని సన్మార్గం నడవాలని మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డిగారు హితోపదేశం చేశారు. అనంతరం విద్యార్థుల న ృత్యాలను ఆలకించి , వ్యాస రచన, డ్రాయింగ్ లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సర్పంచ్ రామాంజనేయులు, విజేందర్ రెడ్డి , జడ్పీటీసీ జాము రాజేశ్వరి, జాము ముకయ్య, ముక్కరన్న, అర్లప్ప , శాంతి మూర్తి, మారెన్న , ప్రసాద, దయ్యాల మహబూబ్, గూడు భాష, రమేష్, టీడీపీ నాయకులు ఆశీర్వాదానం, స్వామి రాజు,నరసన్న, సుధాకర్,రామన్న మరియు తదితరులు పాల్గొన్నారు...



# యర్రగుంట్ల గ్రామపంచాయతీలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



శిరివెళ్ల : పల్లె వెలుగు– మండల పరిధిలో ని యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఈవో అశ్విని కుమార్ సర్పంచ్ అయ్యలూరి శు భాన్ వలి మూడు రంగుల జెండాను ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల ప్రసంగాన్ని వివరించారు. అనంతరం గ్రామపంచాయతీలో పనిచేస్తున్నటువంటి పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత శుభ్రత పరికరాలు మరియు దుస్తులు ఇతర సామాగ్రిని ఈవో అశ్విని కుమార్ సర్పంచ్ సుభాన్ వలి జూనియర్ అసిస్టెంట్ చెన్నయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ హాసనుద్దీన్ గ్రామ వార్డు మెంబర్లు,ప్రముఖులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు. పెసరాయి చాంద్ బాషా.



శిరివెళ్ళ: పల్లె వెలుగు– స్థానిక మండల పరిధిలో శుక్రవారం నాడు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందరరేగా శిరివెళ్ళ జెడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల కు హాజరై జెండా వందనం చేసి జాతీయ జెండాను జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ తాహేరున్నిసా, ప్రధానోపాధ్యా యులు గోవిందరాజు , జెడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ ఎక్స్ అఫిషియో మెంబర్ పెసరాయి చాంద్ బాషా ఆవిష్కరించారు. అనంతరం పెసరాయి చాంద్ బాషా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మన దేశం కోసం ఎంతో మంది పోరాటం చేశారు. ఆ పోరాటాలు ,ఆ త్యాగాల ఫలితమే ఈరోజు స్వాతంత్ర్యం దినోత్సవం జరుపుకుంటున్నామని అలాగే దేశం కోసం అమరులైన వారం దరినీ మరోసారి స్మరించు కుంటూ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అని తెలియజేసి తన ప్రసంగాన్ని ముగించారు. ఈ జెండా ఆవిష్కరణ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




ప్యాపిలి, ఆగష్టు 15.( పల్లె వెలుగు ): మండల పరిధిలోని చిన్నపోదిళ్ల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా గ్రామ సర్పంచ్ వెంగళం వరలక్ష్మి, పాఠశాల చైర్మన్ రామాంజనేయులు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఉపాధ్యాయులు ప్రసంగించారు.సమరయోధుల అడుగుజాడల్లో నడవాలని, వారి జీవితాలనుంచి స్ఫూర్తి పొందాలని, విద్యార్థులు క్రమశిక్షణ పెంపొందించుకోవాలని, పెద్దలు, గురువులు, తల్లిదండ్రులు, సమాజం పట్ల గౌరవంగా మెలగాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి, న ృత్య ప్రదర్శన చేశారు. పాఠశాల ఆవరణ దేశభక్తి నినాదాలతో మార్మోగింది. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ వెంగళం రామచంద్రా రెడ్డి, ఉపాధ్యాయులువిజయ సలోమి, వెంకట సుబ్బయ్య,శేఖర్, శ్రీనివాసులు, నవీన్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు.

**జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు సతీష్**

భూపాలపల్లి ఆగస్టు 15 పల్లె వెలుగు ప్రతినిధి: టేకుమట్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందరరేగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ జాతీయ జెండాను ఎగరవేసి,కాంగ్రెస్ నాయకులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం సతీష్ గౌడ్ మాట్లాడుతూ..ఆంగ్లేయుల పాలనలో ఎన్నో అరాచకాలు అనుభవిస్తున్న భారతదేశానికి విముక్తి విముక్తి కల్పించడంలో నాకు కాంగ్రెస్ పార్టీ కీలక భూమిక పోషించిందని,ఆ త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వతంత్రం వచ్చిందని అన్నారు.అలాగే ఆంధ్ర పాలనలో అన్యాయానికి గురైన తెలంగాణకు సైతం కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి స్వతంత్రం ఇచ్చిందని గుర్తు చేశారు.భారతదేశానికి,తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ చేసిన త్యాగం మరువలేనిదని ఈ సందేశాన్ని ప్రతి భారతీయుడికి తెలంగాణ ప్రజలకు తెలిసేలా కాంగ్రెస్ నాయకులు క ృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం,మండల ఉపాధ్యక్షుడు మాధ%శీ% కొమురయ్య,మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్,జిల్లా నాయకులు మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పొలాల సరోత్తం రెడ్డి,బిక్కునేని సంపత్ రావు,మండల నాయకులు వంగ నరేష్,ఎలబోయిన రాజేందర్,కోయల చిరంజీవి,కోరే చందు,దాసరి కుమారస్వామి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొలుగోరి అనిల్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూనేటి రమేష్,గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం ఓదెలు,బొమ్మ ప్రకాష్,గొల్లపెల్లి వెంకటేశ్వర్లు మండల యువజన కాంగ్రెస్ నాయకులు మచ్చ ప్రభాకర్,అజయ్,అనిల్ విగ్నేష్ పాల్గొన్నారు.



# న్యూయార్క్ నగరంలో భారీ పేలుడు?

న్యూయార్క్ నగరంలో భారీ పేలుడు సంభవించింది. మన్‌హట్టన్ పరిసర ప్రాంతాన్ని దట్టమైన పొగ కమ్మేసింది. స్థానిక కాలమానం ప్రకారం నిన్న ఉదయం సుమారు 10 గంటల ప్రాంతంలో ఈస్ట్ 95వ స్ట్రీట్, 2వ అవెన్యూ సమీపంలో భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. అనంతరం అక్కడ భారీ అగ్నిప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసు బ ృందాలు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

# గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలి బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్



భూపాలపల్లి ఆగస్టు 15 పల్లె వెలుగు ప్రతినిధి: చిట్యాల మండల కేంద్రంలో ఉన్నటువంటి బాలికల గురుకుల పాఠశాల (వెలుగు) ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని బిజెపి చిట్యాల మండల ఆధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా వెలుగు ప్రిన్సిపల్ నిర్లక్ష్యం వల్లనే విద్యారినికి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కొట్టగా ఆ బాలికను మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రికి తరలించగా బిజెపి అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ విద్యారినిని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోగా ముఖ్యంగా ప్రిన్సిపాల్ యొక్క నిర్లక్ష్యం వల్లనే ఈ యొక్క ప్రమాదం జరిగిందని విద్యార్థులు తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూనాటువంటి ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు.లేదంటే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య,శ్రీకాంత్, రాజేందర్ రమేష్ ,వివేక్ ,కదం రాజు ,కేంసారపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అసమానతలు తొలగినప్పుడే దేశ ప్రగతి..

**సామాజిక న్యాయం కాంగ్రెస్ తో నే సాధ్యం..**
**ఆనాడు స్వాతంత్ర్యం తెచ్చి స్వేచ్చను ప్రసాదిస్తే...**
**నేడు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ లతో**
**బడుగులకు అండగా నిలుస్తున్నారు..**
**ప్రజా పాలనతో అందరికి సంక్షేమ పథకాలు..**
**మహనీయుల ఆశయాలకు అనుగుణంగా**
**ముఖ్యమంత్రి రేవంత్ పాలన..**
**నీలం మధు ముదిరాజ్..**
**చిట్కుల్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..**

**పటాన్ చెరువు ఆగస్టు15 పల్లె వెలుగు ప్రతినిధి:** దేశంలో సామాజిక అసమానతలు తొలగి అన్ని వర్గాల ప్రజలకి ఆర్థిక, సామాజిక,న్యాయ, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు దక్కినప్పుడే దేశం ప్రగతి బాటలో పయనిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న దేశంలో ఇంకా ఆర్థిక సామాజిక అసమానతలు కొనసాగడం దురదృష్టకరమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాధికారం దక్కినప్పుడే సామాజిక అసమానతలు తొలగి దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని తేల్చి చెప్పారు. ఆనాడు స్వాతంత్ర ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి స్వాతంత్ర్యం సాధించి దేశ ప్రజలకు స్వేఛను ప్రసాదించిన కాంగ్రెస్ పార్టీ నేడు అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం అందిస్తూ ప్రజారంజక పాలన కొనసాగిస్తుందని కొనియాడారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ సాక్షిగా 42% రిజర్వేషన్ల తో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడాన్ని ఆయన ఉదహరించారు. 42 శాతం రిజర్వేషన్ అమల్లోకి వస్తే స్థానిక



సంస్థల ఎన్నికల్లో బీసీ బిడ్డలు పెద్ద ఎత్తున లబ్ధి పొందుతారని స్పష్టం చేశారు. మహనీయుల ఆశయాలను అనుసరిస్తూ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు.

## మృతురాలి దహన సంస్కరణ కోసం విరాళం అందజేత



**భూపాలపల్లి ఆగస్టు 15 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలం కేంద్రానికి చెందిన ఎలుక పెల్లి సాంబ లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలికి సంబంధించిన కుటుంబ సభ్యులు ఎవరు లేరని తెలుసుకొని దహన సంస్కరణలు చేయడానికి డబ్బులు లేకపోవడంతో మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి వారి కుటుంబ సభ్యులు బొట్ల సప్న,సతీష్ లకు ఆర్థిక సహాయం కింద ?3,000 అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు దూడపాక దుర్గయ్య ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్ మాజీ వార్డ్ మెంబర్ కోడెపాక అనిల్, ఎమ్మార్పీఎస్ బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కొలెపాక శంకర్, మల్యాల రమేష్,ఎండి సైదులు,ఎండి మౌలా,మల్యాల సౌదలి తదితరులు పాల్గొన్నారు.

## గణపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**భూపాలపల్లి ఆగస్టు 15 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసిన భూపాలపల్లి మార్కెట్ చైర్మన్ కిష్టయ్య జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. భూపాలపల్లి వైస్ చైర్మన్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్ జెండా ఆవిష్కరించారు. గణపురం సొసైటీ చైర్మన్ కన్నేబోయిన కుమార్ యాదవ్ మువ్వన్నెల జెండాను ఎగరవేయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలోసీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళా లీడర్లు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గాంధీభవన్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుక హాజరైన :టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్ ఆగస్టు 15 పల్లె వెలుగు ప్రతినిధి:** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, మాజీ హనుమంతరావు, పీసీసీ సలహా కమిటీ సభ్యులు కుసుమ కుమార్, సేవదళ్ చైర్మన్ జితేందర్ కార్పొరేషన్ చైర్మన్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో దారుణం.. ఐదేళ్ల బాలుడిపై అత్యాచారం..

హైదరాబాద్‌లో దారుణం జరిగింది. ఐదేళ్ల బాలుడిపై ఓ మృగాడు అత్యాచారానికి పాల్పడి, అనంతరం అతడిని హత్య చేశాడు. తాజాగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన సంచలనంగా మారింది. ఈ ఘటన ఉప్పల్ ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. రామాంతపూర్‌లో నివసిస్తున్న ఛత్తీస్‌గఢ్‌కు చెందిన దంపతులు తమ కొడుకు కనిపించడం లేదని ఈ నెల 12న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు సమీపంలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. బాధితకుటుంబానికి సమీపంలో ఉంటున్న బీహార్‌కు చెందిన కమర్ అనుమానాస్పదంగా కనిపించాడు. దీంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో అసలు విషయం బయటపడింది. బాలుడిని ముళ్లపొదల్లోకి లాక్కెళ్లి లైంగిక దాడి చేసి అక్కడే హత్య చేసినట్టు నిందితుడు పోలీసులకు తెలిపాడు. దీంతో పోలీసులు శుక్రవారం రాత్రి కమర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం బాలుడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించినట్టు పోలీసులు వెల్లడించారు.

## జర్నలిస్టుల సంక్షేమమే టీడబ్ల్యూజే ఎఫ్ లక్ష్యం

**జర్నలిస్టు మరణిస్తే 5 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి**
**జర్నలిస్టుల హక్కుల సాధన కోసం పోరాటాలు నిర్వహిస్తాం**
**రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్**
**జిల్లా కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం**



**భూపాలపల్లి ఆగస్టు 15 పల్లె వెలుగు ప్రతినిధి:** జర్నలిస్టుల సంక్షేమమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లక్ష్యమని, జర్నలిస్టు మరణిస్తే 5 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, హక్కులను సాధన కోసం పోరాటాలను ఉధృతం చేస్తామని టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. శుక్ర వారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టుకు జీతభత్యాలు లేకుండా 24 గంటలు నిద్రాహారాలు మాని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ పనిచేస్తున్నారన్నారు. జర్నలిస్టులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం లేదని , జర్నలిస్టు ఆరోగ్య భద్రత లేక ఇబ్బందులకు గురవుతున్నారని

ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు మరణిస్తే వారి కుటుంబానికి మీడియా అకాడమీ నుండి కేవలం లక్ష రూపాయలు మాత్రమే అందించి చేతులు దులుపుకుంటున్నారని ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . మృతిచెందిన జర్నలిస్టు భార్యకు కేవలం 3వేల పెన్షన్ అందిస్తున్నారని ఇకనుండి 5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు జారీ చేసిన హెల్త్ కార్డులు పనిచేయకుండా పోయాయని పని ఒత్తిడి వలన అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యం పాలవుతురని తెలిపారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబాల ఆరోగ్య పరిస్థితులు గాలిలో దీపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టుల కు అక్రిడిటేషన్ కార్డ్స్ అందించటం లో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు నివేశ స్థలాలను సంబంధించి పాలసీ ప్రకటించి ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో వివిధ రకాల మీడియా సంస్థలు పుట్టగొడుగుల పుట్టు కోస్తున్నాయని పోటీ ప్రపంచాన్ని తట్టుకునేందుకు జర్నలిస్టులకు గడ్డుకాలం రాబోతుందని హెచ్చరించారు. మీడియా గడ్డు పరిస్థితులను అవగాహన చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిన బాధ్యత జర్నలిస్టు యూనియన్ల భుజస్కందాలపై ఉందన్నారు. జర్నలిస్టు సమస్యల సాధన కోసం యూనియన్లకు అతీతంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని,రానున్న రోజులలో మీడియాస్థితిగతులు మరింత జటిలంగా మారనున్నాయని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు సాధించేవరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. యూనియన్ సభ్యత్వనమోదును పూర్తి చేసుకొని త్వరలోనే జిల్లా మహా సభలు నిర్వహించి నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. మంచి ఆలోచన విధానంతో పని చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం టియుడబ్ల్యూ జే హెచ్(143) టియుడబ్ల్యూజే (ఐజేయు) చెందిన కొందరు నాయకులు టిడబ్ల్యూజేఎఫ్ లో చేరడంతో వారికి దయాసాగర్ సభ్యత్వం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా నాయకులు ఎర్రం సతీష్ కుమార్, గుజ్జ సారేశ్వర్ రావు, చెరుకు సుధాకర్, ములకల లక్ష్మారెడ్డి, దూలం కుమారస్వామి,జగన్, వెల్దండి సత్యనారాయణ, రహీం పాషా,సృజన్,ఆకుతోటప్రవీణ్,భూమిరెడ్డి,భాస్కర్,సమీర్,మార్క మురళీ కృష?, జోడు ప్రదీప్,రాజేందర్,సాగర్,తిరుపతి, మాదాసి ఉమేష్, ప్రభాకర్, లతోపాటు జిల్లా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నవగ్రహ శివలింగ ప్రతిష్టాపనకు ముందుకొచ్చిన దాతలు నగదు అందజేత



**భూపాలపల్లి ఆగస్టు 15 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో త్వరలో రానున్న కార్తీకమాసంలో ఆలయంలో నవగ్రహ శివలింగ విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాన్ని జరపనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలిపారు ప్రతిష్టాపన కార్యక్రమానికి శ్రావణ శుక్రవారం సందర్భంగా గణపురం మండల కేంద్రానికి చెందిన సంద నివేదిత. కుమారస్వామి. దంపతులు రూ .20 000 అదేవిధంగా మండ స్వప్న చంద్రమౌళి గౌడ్ దంపతులు రూ.20 000 ను ఆలయ కమిటీ అధ్యక్షులు కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ పాత్రికేయుడు రమణారెడ్డి జన్మదిన వేడుకలు



**ఆమనగల్ పల్లెవెలుగు దినపత్రిక** సీనియర్ పాత్రికేయుడు, ఆమనగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఇటిక్యాల రమణారెడ్డి జన్మదిన వేడుకలను అమనగల్ లో సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మరియు అమనగల్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పత్యానాయక్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారెడ్డిని పలువురు నేతలతో కలిసి పూలమాలలు,శాలువాతో సత్కరించి, కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సుదీర్ఘ కాలంగా పత్రికా రంగంలో విశేషమైన సేవలు అందిస్తూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వాలకు తెలియపరుస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,సైదులు గౌడ్ ,రూపం వెంకట్ రెడ్డి,జహంగీర్, మంగళపల్లి నరసింహ, మూడ అశోక్,నాగార్జున,సురేష్ పాత్రికేయ మిత్రులు ఆనంద్ కుమార్,మాసుమ్, యూనుస్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుక ముఖ్యఅతిథిగా హాజరైన : ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి ఆగస్టు 15 పల్లె వెలుగు ప్రతినిధి:** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, ఆటో స్టాండ్ యూనియన్ దగ్గర, హమాలీ సంఘం, ప్రెస్ క్లబ్,జిల్లా గ్రంథాలయం కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనేది మన పూర్వీకుల త్యాగాల ఫలితం. ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వేఛ, అభివృద్ధి, ప్రజాస్వామ్యం అన్నీ వారి పోరాటాల వల్లే సాధ్యమయ్యాయి. ఈ తరం యువత దేశ అభివృద్ధిలో చురుకుగా పాల్గొని, స్వాతంత్ర్య సూర్తిని నిలబెట్టాలి,ప్రతి పౌరుడు బాధ్యతతో,ఐక్యతతో ముందుకు సాగితేనే దేశం మరింత ప్రగతి సాధిస్తుంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి,సంక్షేమమే,పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. అలాగే,ఎమ్మెల్యే స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని,అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...

**జాతీయ జెండా ఆవిష్కరించిన మండల పార్టీ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి...**



**భూపాలపల్లి ఆగస్టు 15 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరా?కర్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15 వరకు పూర్తి రుణమాఫీ చేస్తానన్న ముఖ్యమంత్రి మాటలు ఏమయ్యాయని ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి రెండవ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుగుతున్నప్పటికీ ఇంకా రుణమాఫీ కాకపోవడం రైతులను విస్మరించడమే అని అన్నారు. ఇప్పటికైనా రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర? చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి, పెంచల రవీందర్, మాజీ సర్పంచ్ లు కట్ల శంకర్, పల్లెబోయిన సదయ్య, నాయకులు జానయ్య, మామిండ్ల సాంబయ్య యాదవ్, రజాక్, శామ్యూల్ శ్రావణ్, లాలూ, మార్క సాయి, వాజిద్, చక్రి, హాఫీజ్, శివ, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యాలయంలో జాతీయ పతాక ఎగరవేసిన జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి

**భూపాలపల్లి ఆగస్టు15 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది. పతాక ఆవిష్కరణ అనంతరం నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ..మన దేశ స్వేఛ అనేది వేలాది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితం. ఈ త్రివర? పతాకం కేవలం ఒక వస్త్రపు ముక్క కాదుబీ ఇది మన గౌరవం,మన ఆత్మ గౌరవం, మన జాతీయ ఏకత్వానికి ప్రతీక. ప్రతి ఒక్కరు దేశం కోసం తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా,మండల స్థాయి బీజేపీ నాయకులు, కార్యకర్తలు,యువజన విభాగం సభ్యులు,మహిళా మోర్చా కార్యకర్తలు,స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పతాకం కింద "వందేమాతరం %--% భారత్ మాతా కీ జై" నినాదాలు మార్మోగగా,కార్యాలయ ఆవరణ దేశభక్తి జోష్‌తో నిండిపోయింది. కార్యక్రమం ముగింపులో అందరికి మిఠాయిలు పంచి,సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న, కన్నం యుగదీశ్వర్, మాజీ కార్యవర్గ సభ్యులు జన్నె మొగిలి, రాష్ట్ర నాయకులు బట్టు రవి,దుప్పటి భద్రయ్య,జిల్లా పాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, వెలిశాల సత్యవతి,సామల మధుసూదన్ రెడ్డి,గొర్రె శశి కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు దొంగల రాజేందర్, పెండ్యాల రాజు,తాడికొండ రవి కిరణ్,జిల్లా కార్యదర్శులు భూక్య భాగ్య, సూరి రాజేందర్ రెడ్డి,ఉనుగొండ రామకృష?, జిట్టబోయిన సాంబయ్య, ఆఫీస్ కార్యదర్శి వట్టెం తిరుపతి, మీడియా కన్వీనర్ మునీందర్, ఐటీ ఇంచార్జ్ సుతాటి వేణు రావు మరియు రాష్ట్ర జిల్లా మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎందరో మహాత్ముల ప్రాణాలత్యాగ ఫలితమేభారతదేశ స్వాతంత్ర ఫలం

### -మొగుళ్లపల్లి తహసిల్దార్ జాలీ సునీతా రెడ్డి

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 15** మొగుళ్లపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో, పాఠశాలలో,తహసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్లో వివిధ ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..రెపరెపలాడిన జాతీయ జెండాలి శతాబ్దాల పాటు పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామని, ఎందరో త్యాగాల ఫలితంగా స్వాతంత్రం వరించిందని, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, గాంధీజీ వంటి స్వాతంత్ర్య సమరయోధుల పాత్ర వెలకట్టలేనిదని మొగుళ్ళపల్లి తహసిల్దార్ జాలీ సునీతా రెడ్డి అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి..గౌరవ వందనం సమర్పించిన అనంతరం ఆమె మాట్లాడారు. బ్రిటిష్ పాలనలో ఆనాడు యేండ్ల తరబడి దేశ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రాణాలకు తెగించి ఆంగ్లేయులపై పోరాటం చేసి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామనే విషయాన్ని గుర్తు చేశారు. పోరాట, త్యాగాల మీద ఏర్పడిన భారతదేశం నేడు ప్రపంచంలోని అన్ని దేశాలతో పోటీ పడుతున్నదని అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో మన దేశం అత్యంత శక్తివంతమైన దేశంగా ఎదుగుతుందని చెప్పారు. మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, సంపూర? స్వేఛతో ఇక్కడి ప్రజల జీవన విధానం ఉండడం మన దేశ గొప్పతనమని ఆమె అభిప్రాయపడ్డారు.

**మాత ృభూమి విముక్తి కోసం చేసిన త్యాగాలు ఎన్నో**

**ఎంపీడీవో సురేందర్ గౌడ్**

దేశం కోసం ప్రాణాలర్పించిన స్వతంత్ర సమరయోధులు భగత్ సింగ్ సుభాష్ చంద్రబోస్ సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి అనేకమంది ప్రాణ త్యాగాల ఫలితమే ఈ స్వతంత్ర దినోత్సవం అని అన్నారు. శుక్రవారం 79 వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన ఎంపీడీవో కార్యాలయంలో అలాగే మండలంలోని వివిధ గ్రామాలలో జాతీయ జెండాను ఎగరేసి ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం అంటే కేవలం బ్రిటిష్ విద్యార్థుల పాత్రెంత గొప్పదని నేటి బాలలే రేపటి పౌరులని ఈ సందరరేగా తెలిపారు



**భారత ప్రజల స్వేఛకు.. ప్రజాస్వామ్యానికి ప్రతీక.. స్వాతంత్ర దినోత్సవం** మొగుళ్లపల్లి ఎస్సై బి అశోక్ 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో జెండాను ఆవిష్కరించిన ఎస్సై బి అశోక్ అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ భారత ప్రజల స్వేఛకు ప్రజాస్వామ్యానికి ప్రతీక స్వాతంత్ర దినోత్సవాన్ని అన్నారు బాలగంగాధర్ తిలక్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి లాంటి ఎందరో మహనీయులు తెల్లదొరల పాలనకు చరమగీతం పాడుతూ 1947లో ఆగస్టు 15వ తేదీన ఆంగ్లేయులు మన దేశాన్ని వదిలి వెళ్లిపోయారని తెలిపారు. మండలంలోని ఈ జాతీయ జెండా కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది, వివిధ పార్టీల రాజకీయ నాయకులు ప్రజలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

### స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన టిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి .



**ములుగు జిల్లా ప్రతినిధి (పల్లె వెలుగు న్యూస్) ఆగస్టు 15** ఈ కార్యక్రమంలో పోరిక గోవింద నాయక్, ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్మ రమేష్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, వేములపల్లి బిక్షపతి, మసరగాని వినయ్ కుమార్, పోరిక పోమ నాయక్, రాసమల్ల సురేందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, కవ్వంపల్లి బాబు, పోరిక విజయ్ రామ్ నాయక్ గొర్రె సమ్మయ్య, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, గరిగే రఘు, సానికొమ్ము ఆదిరెడ్డి రామ సహాయం శ్రీనివాసరెడ్డి, గండి కుమార్, అనుమల సురేష్, కోళ్ల వెంకన్న,వేల్పుల సత్యం, సూరం రమేష్, గడ్డమీద భాస్కర్, బైకాని సాగర్, వాంకుడోత్ రాందాస్, ఎండి అంకుస్, గజ్జి నగేష్, దూడబోయిన శ్రీనివాస్, లియాకత్ ఆలీ, ఎండి ఖాసిం, మెరుగు సంతోష్, నాజర్ ఖాన్, సునావత్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు

## దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలు మరువలేనివి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్





**భూపాలపల్లి ఆగస్టు 15 పల్లె వెలుగు ప్రతినిధి:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే సాయుధ పోలీసులు గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందరాన్నీ పురస్కరించుకుని ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను ఈ సందరరేగా స్మరించుకున్నారు. "బ్రిటీష్ పాలన నుండి మనకు స్వాతంత్ర్యం లభించి నేటితో 78 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సుదీర ప్రయాణంలో దేశం ఎన్నో రంగాలలో అభివ ృద్ధి సాధించింది.ఈ శుభ సందరరేలో మన స్వాతంత్ర్య సమరయోధుల గొప్ప త్యాగాలను మనం తప్పకుండా గుర్తు చేసుకోవాలని ఎస్పీ అన్నారు. దేశ, రాష్ట్ర అభివ ృద్ధిలో శాంతి భద్రతల ప్రాముఖ్యత ముఖ్యమని "పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యత, నిబద్ధతతో పనిచేయాలనీ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలనీ, ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మన స్వాతంత్ర్యానికి నిజమైన సార్థకత లభిస్తుందనీ, అలాగే "భారతీయులుగా జన్మించినందుకు మనమందరం గర్వపడాలనీ ప్రతి ఒక్కరూ తమ విధులను అంకితభావంతో నిర్వహించి, ప్రజల మన్ననలు పొందాలి" అని ఎస్పీ కిరణ్ ఖరే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో భూపాలపల్లి అదనపు ఎస్పీ ఏ నరేష్ కుమార్, భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు,డీఎస్పీ నారాయణ నాయక్,డిపిఓ ఏవో వసిమ్ ఫర్హాన,జిల్లా పరిధిలోని ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన ములుగు మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి ...



**ములుగు జిల్లా ప్రతినిధి (పల్లె వెలుగు న్యూస్ )ఆగస్టు 15** దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అది కాంగ్రెస్ పార్టీ వలనే... బ్రిటిష్ పాలన నుండి విముక్తిని ప్రసాదించి, భారతమాత సంకెళ్ళను తెంచి, భారత మాత నుదుటిన స్వాతంత్రం అనే తిలకాన్ని దిద్దిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.. నిజాం నిరంకుశ పాలనకు చరమ గీతం పాడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ..

**కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల నేస్తం...** రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల మాఫీ చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.. భారత దేశానికి అతి పెద్ద రాజ్యాంగాన్ని సమకూర్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. ప్రజలకు ఓటు హక్కును ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పిన పార్టీ కాంగ్రెస్ పార్టీ... భారత దేశానికి స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను ఫణంగా పెట్టిన ఎందరో అమరవీరులను తయారు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ...

**కాంగ్రెస్ పార్టీ అంటేనే స్వేఛ, స్వాతంత్ర్యం..** శుక్రవారం అనగా ఈరోజున ములుగు జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో మార్కెట్ కమిటి కార్యదర్శి సోనియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేసి, ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరమేుగా రేగ కళ్యాణి మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రెండు వందల ఏండ్లకు పైగా భారత దేశాన్ని పాలించిన బ్రిటిష్ దొరలను తరిమి కొట్టి, భారత మాత నుదుటిన స్వాతంత్రం అనే తిలకాన్ని దిద్దిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. భారత దేశానికి అతి పెద్ద రాజ్యాంగం రచించి, ప్రజలందరికీ సమానత్వాన్ని ప్రసాదించి, ఓటు హక్కును కల్పించి ప్రజాస్వామ్యంగా మార్చిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పుట్టిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఇవ్వాళ కొన్ని పార్టీలు దేశ స్వాతంత్ర్యంలో ఎటువంటి పాత్ర పోషించకపోయినా కూడా దేశాన్ని గత పదకొండు ఏండ్లుగా పాలిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఓట్లను చోరీ చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని హేళన చేస్తూ, రాజ్యాంగాన్ని



ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. అక్రమంగా గద్దెనెక్కుతున్న పార్టీలను అంతం చేయాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఎందరో అమరవీరులు దేశ స్వాతంత్ర్యంలో వారి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టీ పోరాడితే వచ్చిన స్వాతంత్ర్యం బీజేపీ పార్టీ చేతిలో చిత్తవుతుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పోరాటాల పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సేద సారంగం, మార్కెట్ కమిటి పాలకవర్గ సభ్యులు రసపుత్ సీతారాంనాయక్, కొమరం బాలయ్య, ముక్తి రామస్వామి, ఆలోత్ దేవసింగ్, పోరిక ప్రమీల, లక్కీ వెంకన్న, అర్రెం వెంకటేశ్వర్లు, పాలకుర్తి సమ్మయ్య, చెర్ప పగడయ్య, పెద్ది రాజ్ కుమార్ మరియు మార్కెట్ కమిటి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బంజారా గిరిజనుల సాంప్రదాయానికి ప్రతీక తీజ్ పండుగ.

### రైతును రాజు చేయడం కోసమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

### - ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**పల్లె వెలుగు దినపత్రిక** డిండి(గుండ్ల పల్లి). మండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టు వద్ద గంగా హారతి కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.అనంతరం డిండి రిజర్వాయర్ నుండి ఆయకట్టు ద్వారా చందంపేట, నేరేడుగొమ్ము మండలాల చెరువులు, కుంటలు నింపుట కొరకు డిండి మండలంలోని కామేపల్లి స్టేజ్ వద్ద అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి నీటిని విడుదల చేయడం జరిగింది.డిండి మండల కేంద్రంలోని బంజారా నాయకులు ఏర్పాటు చేసిన తీజ్ ఉత్సవాలలో పాల్గొనడం జరిగింది.అనంతరం వివాహ వేడుక మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపడం జరిగింది. ఈ సందరరేగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... ఇటీవల కురిసిన వర్షాలకు డిండి రిజర్వాయర్ నిండడంతో ఈ నీటిని విడుదల చేశారు. ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు.

రైతు కష్టానికి రుణమాఫీతో ఊరట ఇచ్చాం.ఎకరానికి పన్నెండు వేల పెట్టుబడి సాయం.రైతు భరోసా'తో పంట పొలాలు పచ్చగా మెరిశాయి.ప్రతి పేదవాడి కల %--% సొంత ఇల్లు'ఇందిరమ్మ ఇళ్లు'తో నిజమైంది.సన్న బియ్యంతో ప్రతి గడపలో సంతోషం,ఆత్మగౌరవంతో జీవితం.సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసిపంట పొలాలకు నీటి ప్రవాహం తీసుకోవస్తాం. తీజ్ ఉత్సవాలు గిరిజన, బంజారాల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే గారు అన్నారు.

బంజారా గిరిజన యువతులు, మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందంగా తీజ్ పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు. ప్రక ృతిని ఆరాధిస్తు జరుపుకునే తీజ్ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్నడం చాలా ఆనందంగా ఉన్నదని తెలిపారు. పూర్వకాలం నుండి వస్తున్న ఆచారాలను, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని వెల్లడించారు.




ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు,వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, %చీూఖ×% నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

### మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



**పల్లె వెలుగు న్యూస్** కడ్తాల్ మండలంలో ఇటీవల మృతి చెందిన పలు మ ృతుల కుటుంబాలను కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ముందుగా వాసుదేవపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నరేందర్ నాయక్ తండ్రి పాత్లావత్ సక్రియా గురువారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న మరొక్షణమే దశరథ్ నాయక్ వాసుదేవ్ పూర్ చేరుకొని స్థానిక నాయకులతో కలిసి సక్రియ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సక్రియ మ ృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సక్రియ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మాజీ సర్పంచ్ నరేందర్ తో పాటు వారి కుటుంబాన్ని ఓదార్చి, వారి కుటుంబంలో మనోధైర్యాన్ని నింపారు. అనంతరం దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి నేరుగా మాధారం గ్రామానికి చేరుకున్నారు. మాదారంలో గ్రామంలో గురువారం సాయంత్రం ఆమంచ క ృష?య్య అనే రైతు పొలంలో మ ృతి చెందారు. ముందుగా వారి కుటుంబాన్ని పరామర్శించి క ృష? మ ృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గురువారం సాయంత్రం క ృష?య్య తన వ్యవసాయ పొలంలో కరిగెటు దున్నతుండగా ట్రాక్టర్ తిరగబడి మ ృతిచెందినట్లు కుటుంబ సభ్యులు వివరించారు. విషయం తెలుసుకోవడంతో దశరథ్ నాయక్ కంటతడి పెట్టుకున్నారు. అనంతరం క ృష?య్య మ ృతదేహానికి పూలమాలయసి నివాళు లర్పించారు. తదుపరి రాధాక ృష? చారిటబుల్ ట్రస్ట్ ద్వారా క ృష?య్య కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం కుటుంబ సభ్యుల్లో మన ధైర్యాన్ని నింపి క ృష?య్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం మైసిగండి గ్రామపంచాయతికి చెందిన కెతావత్ చందన్ వారి మాత ృమూర్తి కెతావత్ సాలీ సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొన్నారు. సాలి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సులోచన సాయిలు హరిచంద్ నాయక్ మాజీ ఎంపీటీసీలు లచ్చి రామ్ నాయక్ మంజుల చంద్రమౌళి ప్రియా రమేష్ సక్రి మాజీ డైరెక్టర్ లయక్ అలీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ గణేష్ నాయకులు క ృష?య్య బాలక ృష? రాజేందర్ యాదవ్ జలీల్ నరేష్ గణేష్ మహేందర్ చందు శ్రీను మల్లేష్ గోపాల్ శ్రీకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ సేవలకు దక్కిన అరుదైన గౌరవం

### -79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ పోలీస్ అధికారిగా చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 15** తాను ఎంచుకున్న వ ృత్తిలో ప్రజలకు అరుదైన సేవలు చేసిన చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్ ఉత్తమ పోలీస్ అధికారిగా ఎంపికయ్యాడు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. ఈ క్రమంలో ఆయనను అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. చేసే వ ృత్తి కఠినమైనప్పటికీ..పేద ప్రజలకు సేవలందించడంలో ఆయనకు సాటిరారెవ్వరు. చిట్యాల సర్కిల్ పరిధిలో క్రైమ్ రేట్ పెరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ..డ్రగ్స్ రహిత చిట్యాల సర్కిల్ గా తీర్చిదిద్దేందుకు ఆయన చేస్తున్నటువంటి క ృషి ఎనలేనిది. విద్యార్థులు, యువకులలో దేశభక్తి భావాలను పెంపొందిస్తూ..ప్రజలకు అండగా ఉంటూ..దొంగతనాలు జరగకుండా గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తూ..క్షనికావేశంలో గొడవలు పడి..కోర్టుల చుట్టూ తిరుగుతున్న ఇరు పక్షాలను మెప్పించి..లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరిస్తూ..సామాజిక సేవలో ముందుంటూ..ఉన్నతాధికారుల మన్ననలను పొందిన మల్లేష్



యాదవ్ ను అధికారులు ఉత్తమ పోలీస్ అధికారిగా ఎంపిక చేయడం పట్ల ఈ డైనమిక్ పోలీస్ అధికారికి జిల్లాలోని తోటి ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది, ప్రజలు, మండల అధికారులు క ృతజ్ఞతలు తెలిపారు.

## సికింద్రాబాద్ లో పీపుల్స్ లైబ్రరీ ప్రారంభోత్సవం



**హైదరాబాద్, ఆగస్టు 15** సాహితీ ప్రపంచంలో తనకంటూ ఒక విశేషమైన స్థానాన్ని పొందిన తపస్వి సంస్థలు, మనోహరం, మనోహరి వంటి మాస పత్రికలు తెలుగు లోనే కాకుండా హిందీ, ఇంగ్లీష్ లో కూడా మాస పత్రికలను నిర్వహిస్తూ... డ్రీమ్ టైల్స్ అనే మరొక వినూత్న వేదికను ప్రారంభించి స్టాండప్ స్టోరీ టైలర్స్ ని సమాజానికి పరిచయం చేస్తూ, కథలు చెప్పడంలోని మెళకువలను నేర్పిస్తూ ముందుకు సాగుతున్నారు కార్తీక్ నిమ్మగడ్డ తపస్వీ సంస్థల సీఈవో. పత్రికా ప్రపంచంలో తమ స్థానాన్ని పదిలపరచుకోవడమే కాకుండా పబ్లిషర్ గా ఎన్నో వందల పుస్తకాలను అందంగా అచ్చువేసి వర్ధమాన కవులకు తమ కలలను సాకారం చేయడం కూడా తపస్సు సంస్థలు సాధించిన ఘనత. సికింద్రాబాదు లో పీపుల్స్ లైబ్రరీ పేరుతో ఉచిత లైబ్రరీని ఈరోజు ఘనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం ప్రముఖ కవయిత్రి, రచయిత్రి కణిక వ్యవస్థాపక అధ్యక్షురాలు మోటివేషనల్ స్పీకర్ రమాదేవి కులకరి? ప్రారంభించారు. సాధనా కుటీర్ అనబడే ఒక చక్కని ఆవరణలో అందరికీ అన్ని పుస్తకాలు అందుబాటులో వచ్చేలాగా పీపుల్స్ లైబ్రరీ ప్రారంభోత్సవం జరిగింది దీనితో పాటుగా కనెక్ట్ హాజ్ వారి యొక్క సౌజన్యంతో రకరకాల కార్యక్రమాలు సంగీతం నిత్యము ఈవెంట్స్ కూడా జరుగుతాయని అందరికీ అన్ని అందుబాటులో వచ్చేలాగా సాధనా కుటీర్ పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

**వెలుగోడు ఆగస్టు 15 పల్లెవెలుగు** వెలుగోడు పట్టణంలోని స్థానిక టిడిపి పార్టీ ఆఫీస్ వద్ద ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెదేపా నాయకులు ఆధ్వర్యంలో ,79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు , ఈ వేడుకల్లో మాజీ మండల అధ్యక్షులు , సమన్వయకర్త, అన్నారు శేషిరెడ్డి, జెండాను ఆవిష్కరించడం జరిగింది, మండల అధ్యక్షులు కలాం, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ మోమిన్ రసూల్, క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్, మండ్ల శంకర్ రెడ్డి, అమీర్ హంజ, డాక్టర్ జాకీర్ హుస్సే, హుస్సేన్ సాహెబ్, వజీర్, జనసేన షాలు, బియ్యం మూర్తిజ, బి రాము, టైలర్స్ సయ్యద్, మండల ప్రధాన కార్యదర్శి, రమణ, దర్గయ్య, అమీర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.మరియు వెలుగోడు మండలంలో శుక్రవారం 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో శ్రీనివాస్ గౌడ్ పోలీస్ స్టేషన్లో ఎస్సై సురేష్, విద్యుత్ కార్యాలయంలో ఏ ఈ రవీంద్ర నాయక్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారి స్వాతి, మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు లాలం రమేష్ ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, గ్రామపంచాయతీ సర్పంచ్ జైపాల్ గ్రామ కార్యదర్శి నరేంద్ర మండలంలోని వివిధ సచివాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచులు కార్యదర్శులు పాల్గొని జాతీయ త్రివర? పతాకాన్ని ఎగురవేశారు.

## ఆళ్లగడ్డ పట్టణంలోఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 15 పల్లెవెలుగు** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం నాడు ఆళ్లగడ్డ పట్టణంలో ఘనంగా జరిగాయి. పట్టణంలో డిఎస్పి కే ప్రమోద్ తమ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీఐలు మురళీధర్ రెడ్డి యుగంధర్ ఎస్సైలు వరప్రసాద్, జయప్ప,నగీన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు, ఆళ్లగడ్డ తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో తాసిల్దార్, జ్యోతి రత్నకుమారి జాతీయ జెండా ఎగురవేసి జెండా వందనాన్ని చేశారు డిప్యూటీ తాసిల్దార్ రాజీవ్ రెడ్డి వీఆర్వోలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణంలో పట్టణ సీఐ యుగంధర్ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు, ఆళ్లగడ్డరూరల్ సీఐ కార్యాలయంలో మురళీధర్ రెడ్డి, జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనాన్ని స్వీకరించారు, రూరల్ పోలీస్ స్టేషన్లో రూరల్ సీఐ, మురళీధర్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు, ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై వరప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.పట్టణ ఎస్సైలు నగీన జయ్యప్ప పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు, పట్టణంలోని మండల కార్యాలయంలో మండల అధికారి నూర్జహాన్ బేగం జాతీయ జెండాను ఎగరవేశారు , అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పాఠశాలలు జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలలు స్కూలు పాఠశాలలు కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు.

## మహిళలకు వరం - స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం

**సింగుపురంలో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన**
**రాష్ట్ర వ్యవసాయ కింజరాపు అచ్చెన్నాయుడు**
**ముఖ్యమంత్రి మహిళలకు సాధికారత కల్పించారు**
**రాష్ట్రంలో ఆర్టీసీని బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు**



**శ్రీకాకుళం,చీఫ్ బ్యూరో ఆగస్ట్ 15: పల్లెవెలుగు** రాష్ట్రంలోని మహిళలకు మరో సంక్షేమ బహుమతిగా 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకంని గౌరవ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. మండలంలోని సింగుపురం గ్రామంలో జెండా ఆవిష్కరించి, సింగుపురం నుంచి శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులో మహిళలతో కలిసి స్వయంగా ప్రయాణించారు. ప్రయాణం సందర్భంగా మహిళలతో ముచ్చటించిన మంత్రి, జీరో ఫేర్ టికెట్లు స్వయంగా అందజేశారు. అనంతరం ఆర్టీసీ డిపో ఆవరణలో నిర్వహించిన సభలో మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా ఎక్కడికైనా ఐదు రకాల బస్సుల్లో (పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ) మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించామన్నారు."సమాజంలో సగభాగం అయిన మహిళల గౌరవం, ఆర్థిక సాధికారత పెంపు ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని మంత్రి తెలిపారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి మహిళలతోనే సాధ్యమని భావించి, డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళల సాధికారతకు పునాది వేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని అన్నారు.రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని అవకాశాలుగా మలుచుకుంటూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఇచ్చిన హామీలలో 90 శాతం నెరవేర్చామని, మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం తమ మహిళా సంక్షేమపట్ల ఉన్న కట్టుబాటుకు నిదర్శనమన్నారు. ఆర్టీసీ బలోపేతానికి అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. స్త్రీ శక్తి పథకం అమలకు రాష్ట్రవ్యాప్తంగా 8,450 బస్సులను సిద్ధం చేసినట్లు తెలిపారు. సంవత్సరానికి సుమారు రెండు వేల కోట్ల వ్యయం కానుందని వెల్లడించారు. భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్య పెంపు, ఆర్టీసీ ఖాళీ స్థలాలను వినియోగించి ఆదాయ మార్గాలు పెంచే చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకరరావు, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సహాయ కలెక్టర్ డి. ప ృథ్వీరాజ్, ఆర్టీసీ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మానందం రెడ్డి, ఆర్డీవో సాయి ప్రత్యూష, ఆర్టీసీ డి.సిలు ఎల్.ఎస్. నాయుడు, ఎడిసీ పి. మురళీధర్, పి.వి.ఎస్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






## "స్త్రీ శక్తి "పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



**నందికొట్కూరు ఆగష్టు 15( పల్లెవెలుగు** రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల హామీల్లో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని స్థానిక ఆర్టీసీ డిపో నందు" స్త్రీ శక్తి " పథకాన్ని ఎమ్మెల్యే గిత్త జయసూర్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. అనంతరం ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజల ఆకాంక్ష నెరవేర్చే విధంగా సుపరిపాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా సూపర్ సిక్స్ పథకాల హామీలను నెరవేర్చడం ఎంతో గర్వించదగిన విషయం అన్నారు. ఇచ్చిన హామీలకు అనుగుణంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేయడంతో మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. నేడు కుటుంబ అభివృద్ధిలో మహిళల యొక్క ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు. విద్య వైద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో మహిళలు ఎంతో ఉన్నతంగా రాణిస్తున్నారని, వారికి ఉచిత బస్సు ప్రయాణం ఎంతో దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలో మనపెన్నడూ లేని విధంగా ఆర్థిక లోటు ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మాట తప్పకుండా నెరవేర్చిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని ఆయన కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్టీసీ ఆర్డినరీ,ఎక్స్ప్రెస్ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని, అయితే వారి వెంట ఏదైనా గుర్తింపు పొందిన కార్డును తీసుకువెళ్లాలని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి స్పందన - కళాశాల ప్రిన్సిపాల్



**బనగానపల్లె ఆగష్టు 15 పల్లెవెలుగ** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని యూత్ బ్లడ్ గ్రూప్ సహకారంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల బనగానపల్లె యందు తలసేమియా వ్యాధిగ్రస్తుల కొరకు నిర్వహించిన రక్తదాన శిబిరానికి దాతల నుండి స్పందన లభించినట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లలిత తెలిపారు. ప్రిన్సిపాల్ లలిత పిలుపుమేరకు ఈ కార్యక్రమంలో 60 మంది యువత విద్యార్థులు పాల్గొని రక్త దానం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు యూత్ బ్లడ్ గ్రూప్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాబునాథ్ , బడే సాహెబ్ ,వసుంధరమ్మ , ఉమామహేశ్వర్ రెడ్డి , రామకృష? , కౌశల్యాదేవి సూర్యనారాయణ సుధాకర్ రెడ్డి, నీతమ్మ , రవి, వరలక్ష్మి , ఆంజనేయులు మరియు విద్యార్థులు అందరూ పాల్గొన్నారు .

## టీఎన్జీవో భవన్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



**మంచిర్యాల జిల్లా 15 ఆగస్టు పల్లెవెలుగు** 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా టీఎన్జీవో భవన్ లోజిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ప్రాణ త్యాగాలతో స్వాతంత్రం సిద్ధించిందని భారతదేశంలో నివసించే ప్రజలందరు కలిసి చేసుకునే పండుగే స్వాతంత్ర దినోత్సవం అని తెలిపారు ఈ వేడుకలలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్ కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపు రావు కోశాధికారి అనుముల సతీష్ కుమార్ ఉపాధ్యక్షులు తిరుపతి మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ కార్యదర్శి అజయ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు..

## ఉత్తమ అధికారిగా అవార్డు పొందిన గడియారం శ్రీహరి



**మంచిర్యాల జిల్లా 15 ఆగస్టు ( పల్లెవెలుగు)** 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఉత్తమ అధికారిగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు టీజీఈ జెఏసి మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి (నాయబ్ తహసిల్దార్) మంచిర్యాల జిల్లా ఉత్తమ అధికారిగా జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర సలహాదారులు హర్క వేణుగోపాల్ మంచిర్యాల జిల్లా పాలనాధికారి కుమార్ దీపక్ ఉత్తమ అధికారి ప్రశంసా పత్రం ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ అధికారి అవార్డు పొందిన సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడి యారం శ్రీహరికి టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్ కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపు రావు కోశాధికారి అనుముల సతీష్ కుమార్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, తిరుపతి, రాంకుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్ మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్కార్యదర్శి అజయ్ ప్రశాంత్ శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్ సిక్స్ అమలు**
**జిల్లా సమగ్రాభివృద్ధే ప్రధాన ధ్యేయంగా కృషి**
**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**
**యువజన, స్త్రీ శక్తికి ప్రత్యేక ప్రాధాన్యం**

**శ్రీకాకుళంచీఫ్ బ్యూరో, ఆగస్ట్ 15 : పల్లెవెలుగు** పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని.,ఈ దిశగా అనునిత్యం ప్రజానీకానికి ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన 79వ పంద్రాగస్టు వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి, పతాకావిష్కరణ చేసి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా సమగ్రాభివృద్ధిపై తన సందేశం వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "జిల్లాలో అన్ని వర్గాలకూ సమ ప్రాధాన్యం, సమున్నత రీతిలో ప్రాధాన్యం కల్పిస్తూ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ఆర్థికంగా సామాజికంగా అంతా రాణించాలి అన్న సదుద్దేశంతో, జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు వీలుగా అన్ని వర్గాలకూ సముచిత స్థానం ఇస్తూ పాలన సాగిస్తున్నామని అన్నారు. 75 ఏళ్ల శ్రీకాకుళం జిల్లా ప్రస్థానం ఎంతో గొప్పదని కొనియాడారు. సూపర్ సిక్స్ అమలులో భాగంగా ఆ రోజు ఇచ్చిన ఎన్నికల హామీకి కట్టబడి సామాజిక పింఛను (ఎన్టీఆర్ భరోసా)ను మూడు వేలు నుంచి నాలుగు వేలుకు పెంచామని, తదనుగుణంగా జిల్లాలో 3 లక్షల 12 వేల 550 మందికి లబ్ధిచేకూరుస్తున్నామని, ఇందుకు ప్రతి నెలా 132 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని అన్నారు. దీర కాల వ్యాధిగ్రస్తులకు ఆ రోజు ఇచ్చిన పది వేల రూపాయల పింఛనును పదిహేను వేలు చేశామని తెలిపారు. ఇంకా గత ప్రభుత్వం స్పౌజ్ కోటాలో ఇచ్చే పింఛనును నిలిపివేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే 5 వేల 636 మందికి స్పౌజ్ పింఛన్లు అందించింది. దీపం పథకం కింది జిల్లా వ్యాప్తంగా ఆరు లక్షల 92 వేల 825 మంది లబ్ధిదారులుండగా, ఇందుకు 36.41కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాం. స్త్రీ శక్తి అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పంద్రాగస్టు కానుకగా మహిళలంతా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నాం." "ఈ సౌకర్యం గ్రామీణ ప్రాంత మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది. అలానే ఉపాధి హామీ పథకం గ్రామీణ రహదారులకు మోక్షం కల్పిస్తూ .. గత ఆర్థిక సంవత్సరంలో రూ.942.64 కోట్లు మంజూరు చేశాం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.320.82 కోట్లు మంజూరయ్యాయి. అలానే నాబార్డు నిధులు రూ.26.95 కోట్లు మంజూరు చేశాం. జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ దేవాలయాల అభివృద్ధికి రూ.15.55 కోట్లు మంజూరుచేశాం. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు సంబంధించి 2026 కోట్ల పంట రుణాలు మంజూరు చేశాం. వ్యవసాయదారులకు అండగా ఉంటూ పెట్టుబడి సాయం కింద ఈ ఏడాది అన్నదాత సుఖీభవ (తొలి విడతగా) 186 కోట్ల రూపాయలు ( కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి) అందించాం. అలానే రాయితీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు పంపిణీ చేశాం."

"పశు సంరక్షణలో భాగంగా పశువుల బీమా కింద సంకర జాతి ఆవులకు 30వేల రూపాయలు, గొర్రెలు, మేకలకు 6 వేల రూపాయల చొప్పున 351 మందికి బీమా పరిహారం అందించాం. ఉద్యాన వన శాఖకు సంబంధించి రెండు వేల ఐదు వందల హెక్టార్లకు 20.40 కోట్ల రూపాయల రాయితీతో బిందు, తుంపర్ల సేద్యానికి సంబంధించి పరికరాలు అందించాం. మత్స్యకార భరోసా కింద జిల్లాలో 15,548 మంది మత్స్యకారులకు ఇరవై వేల రూపాయల చొప్పున 31 కోట్ల రూపాయలు చెల్లించాం. అలానే చేనేత రంగ సంక్షేమానికి కట్టుబడి సంబంధిత కార్మికలకు నెలకు నాలుగు వేల రూపాయల పింఛనను అందిస్తున్నాం. ఈ సౌకర్యాన్ని 214 మందికి అందిస్తున్నాం. ఇందుకు రెండు కోట్ల 35 లక్షల రూపాయలు వెచ్చింపు. అలానే పవర్ లూమ్ మగ్గం వాడే నేతన్నలకు రెండు వందల యూనిట్లు ఉచితంగా విద్యుత్ ను అందిస్తూ.. సంబంధిత కుటుంబాలకు చేయూత ఇచ్చే విధంగా ప్రభుత్వం తరపున నేతన్నల ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కేవిధంగా కృషి చేస్తున్నాం. గత ఖరీఫ్ కు సంబంధించి 635 రైతు సేవా కేంద్రాల ద్వారా లక్షా 13 వేల 861 మంది రైతుల నుంచి ఐదు లక్షల 29 వేల 964 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం. తద్వారా 1218 కోట్ల రూపాయలను రైతులకు జమ చేశాం. 'అలానే వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను అందుకునేవిధంగా డీఆర్డీఏ నేతృత్వంలో డ్రోన్ నిర్వహణపై శిక్షణ అందించాం. ప్రస్తుత ఆర్థిక



సంవత్సరానికి సంబంధించి 1650 స్వయంశక్తి సంఘాలకు 91.06 కోట్ల రూపాయల మేరకు లబ్ధి చేకూర్చాం. ఉపాధి చట్టం ద్వారా 4.41 లక్షల మంది వేతనదారులకు లబ్ధి చేకూర్చి తద్వారా రాష్ట్రంలోనే శ్రీకాకుళం జిల్లా ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేసి అధికారులకు అభినందనలు. అలానే ఒన్ ప్రొడక్ట్ - ఒన్ డిస్ట్రిక్ట్ లో భాగంగా పలాస జీడిపప్పుకు కేంద్ర నుంచి గుర్తింపు దక్కడం ఆనందంగా ఉంది." అని పేర్కొన్నారు. స్వతంత్ర సమరయోధులను ఘనంగా సన్మానించిన మంత్రివర్యులు, ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## టీఎన్జీవో నాయకుల జన్మదిన వేడుకలు



**మంచిర్యాల జిల్లా 15 ఆగస్టు పల్లెవెలుగు** టిఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్ అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని టీఎన్జీవో భవన్లో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కోశాధికారి అనుముల సతీష్ కుమార్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, తిరుపతి, రాంకుమార్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్ మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ కార్యదర్శి అజయ్ ప్రశాంత్ తదితరులు పాల్గొని ఇరువురికి శుభాకాంక్షలు తెలిపారు

## ఆళ్లగడ్డ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

### రెండు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు ఢీకొని ముగ్గురు మృతి, 15 మందికి గాయాలు




**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగష్టు 15 పల్లెవెలుగు** ఆళ్లగడ్డ జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున రెండు ప్రవేట్ ట్రావెల్స్ బస్సులు ఢీకొని ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం లో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు, 15 మందికి గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే, ఆళ్లగడ్డ డి.ఎస్.పి.కె ప్రమోద్, ఆళ్లగడ్డ గ్రామీణ సీఐ మురళీధర్ రెడ్డి ఎస్ఐలు ఆళ్లగడ్డ గ్రామీణ ఎస్సై వరప్రసాద్, ఉయ్యాలవాడ ఎస్సై రామిరెడ్డి లు, సిబ్బంది హుటాహుటిన ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకున్నారు. గాయపడిన వారిని హుటాహుటిన ఆళ్లగడ్డ, నంద్యాల, కర్నూలు ఆసుపత్రులకు అంబులెన్స్ లో తరించారు. ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్ ని పునరుద్ధరించారు. ఆళ్లగడ్డ రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. గాయపడిన వారికి, అలాగే మరణించినవారి బంధువులకు సమాచారాన్ని అందించారు. మృతి చెందిన వారు కూస రాజు( 25) అనకాపల్లి, బత్తుల వెంకట సాయి (22 ) రాజమండ్రి పట్టణం, అనంత గౌతమ్( 23), హైదరాబాదు చెందిన అనంతలక్ష్మి తీవ్ర గాయాలు కాగా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com